

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-10-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 251, పేజీలు : 12 వెల : 6.50



ముగ్గురు ఆర్థిక వేత్తలకు నోబెల్ పురస్కారం 2లో

న్యాయమూర్తుల నియామకం నిలిపివేత 9లో


## రాజకీయ కురువృద్ధుడు ములాయం ఇకలేరు



దీర్ఘ అస్వస్థతతో ఆసుపత్రిలో మృతి

**రాజకీయ ప్రయోగాలలో ఆరితేరిన దిట్ట.. యుపికి మూడుసార్లు ముఖ్యమంత్రి**

**సమాజ్‌వాది పార్టీ అధినేతగా జాతీయ రాజకీయాల్లోనూ కీలక పాత్ర**

**బడుగువర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషిచేసిన నేత**

**లక్నో, అక్టోబరు 10:** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ చీఫ్ ములాయం సింగ్ యాదవ్ కన్నుమూశారు. ఆయన వయస్సు 82 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గురుగావ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో వెంటనే ఆయనను ఐసియూకు తరలించారు. ఆయన ప్రాణాలను నిలపడానికి డాక్టర్లుశాయశక్తులా ప్రయత్నించారు. అత్యాధునిక వైద్య సేవలను అందించారు అయినప్పటికీ ఫలితం లేకపోయింది. సోమవారం ఉదయం ఆయన కన్నుమూశారు. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ములాయం సింగ్ యాదవ్. దీన్ని గమనించిన డాక్టర్లు హుటాహుటిన ఐసియూ నంబర్ 5కి తరలించారు. ఆంకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ నితిన్ సూద్, డాక్టర్ సుశీల కతారియా పర్యవేక్షణలో చికిత్స అందించారు. ములాయం సింగ్ యాదవ్‌ను ఐసియూలోకి తరలించినట్లు సమాచారం అందిన వెంటనే కుమారుడు, మాజీ ముఖ్యమంత్రి అఃలేష్ యాదవ్, కోడలు డింపుల్ యాదవ్, తమ్ముడు శివపాల్‌సింగ్ యాదవ్ హుటాహుటిన మేదాంత ఆసుపత్రికి చేరుకున్నారు. ములాయం సింగ్ యాదవ్‌కు ఇద్దరుభార్యలు.వారిద్దరూ మరణించారు. ≫2

## రాష్ట్రంలో అనుబంధ పరిశ్రమలకు పెద్దపీట



**మచిలీపట్టణం, దొనకొండ, రామాయపట్నం, భావనపాడుల్లో పారిశ్రామిక నోడల్స్ అభివృద్ధి**

**రామాయపట్నం పోర్టులో 2024 మార్చినాటికి కార్యకలాపాలు,2023 డిసెంబర్‌కు పోర్టు పనులు పూర్తి**

**జువ్వలదిన్నె, నిజాంపట్టణం, మచిలీపట్టణం, ఉప్పాడ పిషింగ్ హార్బర్ల పనులు జూన్ 2023కు పూర్తి**

**డిసెంబర్ మాసాంతానికి రాష్ట్రంలో పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ సదుపాయం, డిజిటల్ లైబ్రరీలు: సిఎం జగన్**

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పోర్టులను ఆసరాగా చేసుకుని అనుబంధ పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేయాలనే లక్ష్యంతో కార్యాచరణను రూపొందించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. విశాఖ పట్టణం- చెన్నయి ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఇప్పటికే ఉన్న పారిశ్రామిక నోడల్స్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. దీంతో పాటుగా మచిలీపట్టణం, దొనకొండ, రామయపట్నం నోడ్‌లనుకుడా ఏర్పాటు చేయాలన్న అధికారుల ప్రతిపాదనలను ఆమోదించారు. అదే దిశలో భావనపాడు నోడ్‌ను అభివృద్ధి చేయాలన్నారు.నోడ్‌ల్ ఏర్పాటు, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, ఇతరంశాలకు సంబంధించిన అధ్యయనానికి ఇద్దరు లేదా ముగ్గురు ఐఎఎస్ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు. మౌలిక సదుపాయాలపై తన మజిలీ కార్యాలయంలో సిఎం జగన్ సోమవారం ఉన్నత స్ధాయి సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐపీబీలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రాజెక్టులు వీలైనంత త్వరగా ప్రారంభమయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని రకాలుగా ఆయా పారిశ్రామిక సంస్థలకు చేయూతను ఇవ్వాలన్నారు.పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించే సంస్థలకు అత్యధిక ప్రాధాన్య తను ఇవ్వాలన్నారు. ఎస్ఐపిబిలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రాజెక్టులకు చేయూతను ఇచ్చేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.ఇందులో సిఎస్, సిఎంవో అధికారులు ఉండేలా చూడాలని సిఎం జగన్ అన్నారు. అనుమతుల్లో జాప్యం లేకుండా నిర్ణీత కాల వ్యవధిలోగా వాటికి క్లియ రెన్స్ ఇచ్చే విధంగా చూడాలన్నారు.పోర్టులు,పిషింగ్ హార్బర్ల ≫2

## మాది బిజినెస్ ఫ్రెండ్లీ సర్కార్

**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని మూడేళ్లుగా నంబర్ వన్‌గా నిలిపాం**

**హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌తో జిల్లాలో కనీవిని ఎరుగని అభివృద్ధికి అవకాశం**



**అనంతపురం, అక్టోబరు 10 ప్రభాతవార్త బ్యూరో :** వ్యాపారస్తులను దోచుకునే వారిలాగా కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా చూసే ప్రభుత్వం నేడు అధికారంలో ఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, శాసన సభ వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. గతంలో జై జవాన్-జై కిసాన్ నినాదాల ద్వారా స్థానికులను, రైతులను సమాజంలో ఉన్నతంగా చూసినట్టుగా నేడు రాష్ట్రప్రభుత్వం వ్యాపారస్తులను అంతే ఉన్నతంగా చూస్తోందన్నారు.

సోమవారం మధ్యాహ్నం స్థానిక జడ్పి సమావేశ మందిరంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా వాణిజ్య సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా శ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ గిరిజ శంకర్, ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, నాటక అకాడమి చైర్‌పర్సన్ హరిత, పాలిసీ కమిషనర్ రవి శంకర్, సేల్స్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ జె.నీరజ, వ్యాపార సంస్థలు, సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులను ఉద్దేశించి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విధానపరంగా తీసుకుంటున్న చర్యల కారణంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్ర పరంగా మూడేళ్లు నెంబవర్ వన్‌గా నిలుస్తూ వస్తోందన్నారు. ఎగుమతుల్లో మూడేళ్ల కాలంలో 7వ స్థానం నుంచి 4వ స్థానానికి ఎగబాకిందన్నారు. వ్యాపార వేత్తలకు నైపుణ్యం కలిగిన సిబ్బందిని అందించేందుకు నియోజకవర్గా నికి ఒక స్కిల్ డెవలప్‌మెంట్ హబ్ ≫2

## అరసవిల్లి పాదయాత్ర విరమించండి

**మంత్రి అమర్‌నాథ్ పిలుపు**

**అల్లిపురం (విశాఖపట్నం), అక్టోబరు 10, ప్రభాతవార్త :** విశాఖలో రాజధాని వద్దన్న అచ్చెన్నాయుడు ఆ వాఖ్యాలను ఇక్కడి వారంతా ఖండిస్తున్నారు. ఏనాడూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కొరని అచ్చెన్నాయుడు చంద్రబాబు బంట్రోతులా బూట్లు నాకుతున్నారు. ఇక్కడ రాజధాని వద్దంటే తమవంతుగా మౌనం వహించండి అచ్చెన్నాయుడుకు సిగ్గుంటే వైఖరి మార్చుకోవాలి అని మంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు. ఈనెల 15వ భారీ స్థాయిలో విశాఖ గర్జన ఆ ప్రదర్శనకు అన్ని చోట్ల నుంచి భారీ మద్దతు వపన్‌కళ్యాణ్‌వి అర్థం లేని విమర్శలు ట్వీట్లు చంద్రబాబు పవన్‌కళ్యాణ్ ఇద్దరూ ఒక్కటే నాడు వికేంద్రీకరణను సమర్థించిన పవన్‌కళ్యాణ్ ఒక్కసారి ఏం మాట్లాడారో గుర్తు చేసుకోవాలని పవన్‌కు మంత్రి సూచించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ వికేంద్రీకరణకు మద్దతుగా జేఏసీ పిలుపు మేరకు ఈనెల 15న భారీ ర్యాలీ నిర్వహించబోతున్నాం విశాఖ గర్జనకు ఎక్కడికక్కడ అందరూ మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోంది. మళ్లీ మనకు గొప్ప అవకాశం వచ్చింది కాబట్టి వదులుకోవద్దు అని ప్రాంత ప్రజలు స్పష్టం చేస్తున్నారన్నారు.

## 5 ఆలయ పాలక మండళ్లకు ఆమోదం

**- మంత్రి సత్యనారాయణ**

**సచివాలయం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఐదు దేవాలయాల పాలక మండళ్లకు ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ ఆమోదం తెలిపినట్లు ఉపముఖ్యమంత్రి, దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ముత్యాలమ్మవారి దేవాలయం(ముత్యాలమ్మపురం, తాడేపల్లిగూడెం), శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం (అమలాపురం కోనసిమ జిల్లా), శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయం (గుణుపూడి, భీమవరం), శ్రీనీల మణి దుర్గా అమ్మవారి దేవాలయం (పాతపట్నం, శ్రీకాకుళం జిల్లా), శ్రీ కోదండరామ స్వామి దేవాలయం (తిమ్మయ్యపట్నం, తిరుపతి జిల్లా) దేవాలయాల పాలక మండళ్లకు రాష్ట్ర ధార్మిక పరిషత్ ఆమోదం తెలిపింద ≫2

## లోన్ యాప్స్ వేధింపుల కట్టడికి టోల్‌ఫ్రీ నంబర్

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** లోన్ యాప్స్ వేఢింపుల నిరోధానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హోంశాఖ అధికారులు సోమవారం టోల్ ఫ్రీ నెంబరు1930ను విడుదల చేసారు.ఈ సందర్భంగా లోన్ యాప్‌ల వేదింపులపై బాధితులెవ్వరు భయం ఇబ్బంది పడనవసరంలేదని హోంశాఖ స్పష్టం చేసింది. వేదింపులు ఎదురైనప్పుడు 1930కి ఫోన్ చేస్తే తక్షణ స్పందన ఉంటుందని స్పష్టం చేసింది.క్షణాల్లో ఎటువంటి పూచికత్తు లేకుండానే రుణాలు ఇస్తామంటూ కొన్ని యాప్‌లు వినియోగదారులకు నమ్మబలుకుతున్నాయి.వినియోగదారుడు వద్దన్నా, కాల్స్ చేసి మరి రుణం తీసుకునే విధంగా ప్రేరేపిస్తున్నాయి.వారి మాయలో పడిగాని,అవసరాల కోసం గాని రుణాలు తీసుకున్న వారిని మానసికంగా వేధిస్తున్నాయి. వారి సమాచారాన్ని అందరికి తెలియజేస్తూ,.ఫోటోలను మార్ఫింగ్ చేసి ప్రదర్శించడం,రాయడానికి వీలులేని భాషలో దూషిస్తున్నాయి.దీంతో అప్పు తీసుకున్న వారు మానసిక క్షోభకు గురికావడంతో పాటు, ఎవ్వరి ముందు తలెత్తుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చదువుకునే యువతులనుంచి, చిన్నారి పిల్లలతోకలిసి కుటుంబాలకు కుటుంబాలు ఈ యాప్ వేదింపులతో ఆత్మహత్యచేసుకున్న ఘటనలు చోటు చేసుకున్నాయి.




వార్త

మంచి పుస్తకాలు చదవడం అంటే గత శతాబ్దాలకు చెందిన గొప్ప వ్యక్తులతో సంభాషించినట్లే.

-రీన్ డెస్కార్టస్

# అమ్మభాషకు అన్యాయం చేయొద్దు

కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుందంటారు. తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకుంటే ఆవేదన కలగకతప్పదు. ఇది ఎవరో చేస్తున్నది కాదు. తెలుగు ప్రజలకు ప్రతినిధులుగా చెప్పుకుంటున్న కొందరు నేతల నిరాదరణకు గురై తెలుగుతల్లి పడుతున్న వేదన ఇది. తెలుగురాష్ట్రాల్లో తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టం అవు తుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకే తికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులీడవచ్చు. అందుకు అను కూలమైన అవసరమైన భాషలు నేర్చుకోవచ్చు. అన్యభాష లను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ మాతృభాషపైన అభిమానం పెంచుకోవడం తప్పు కాదు. మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరోభాషకు అగ్రతాంబూలం ఇవ్వడం ఏ మాత్రం సమంజసంకాదు. మమ్మీడాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగు బోధించే పాఠశాలలు దాదాపు కనుమరుగయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తెలుగు మాట్లాడే వారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో స్పష్టంగా చెప్పేంత పరిజ్ఞానం లేకపోయినా, వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామోషిగా భావించే దురదృష్టపురోజులు దాపురించాయి. అలాని తెలుగుకు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో రెండు అధికారభాషా సంఘాలున్నాయి. అవి నామ మాత్రంగా మిగిలిపోతున్నాయి. కనీసం ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగును అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలైనా కట్టబెట్టలేదు. అలంకార ప్రాయమైనవనే చెప్పొచ్చు. మరొకపక్క పొరుగు రాష్ట్రాల్లో మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తూ ఉన్నత విద్యాబోధనలో కూడా ఆయా భాషల్లో చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దేశంలో తొలిసారిగా వచ్చేవిద్యాసంవత్సరం నుంచి ఎంబిబిఎస్ కోర్సును హిందీమాధ్యమంలో అందించేందుకు దాదాపు రంగం సిద్ధమైంది. గత ఏడాది నుంచి బిటెక్ ఆయా ప్రాంతీయ భాషల్లో ప్రారంభించారు. ఇప్పుడు ఎంబిబిఎస్‌కు సంబంధించి మధ్య ప్రదేశ్ రాష్ట్రరాజధానిలోని భోపాల్‌లోని గాంధీ మెడికల్ కళాశాల, చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన బిలాస్‌పూర్‌లోని అటల్‌బిహారీ వాజ్‌పేయ్ విశ్వవిద్యాలయం దీనిని అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించాయి. ఈనెల పదహారున భోపాల్‌లో జరిగే కార్యక్రమంలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆవిష్కరించ బోతున్నారు. ఇక హిందీ ప్రాంతీయ భాషలకు సంబంధించి హోం మంత్రి నేతృత్వంలో అధికారభాష పార్లమెంటరీ కమిటీ తాజాగా కీలక ప్రతిపాదనలు చేసింది. ఐఐటి లాంటి ఉన్నత సాంకేతిక, సాంకేతికర విద్యాసంస్థల్లో బోధన మాధ్యమంగా ఇంగ్లీష్‌ను క్రమంగా తప్పించాలని సూచించింది. హిందీమాట్లాడే రాష్ట్రాల్లో హిందీలో, మిగిలిన రాష్ట్రాల్లో ఆయా స్థానికభాషల్లో బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మొత్తం మీద అన్నిరాష్ట్రాల్లోనూ ఇంగ్లీషుకంటే స్థానికభాషలకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ సిఫారసుచేసింది. అంతేకాదు న్యాయస్థానాల్లో తీర్పును ఆయా మాతృభాషల్లోకి అనువదించి ఆ సమాచారాన్ని వెబ్‌సైట్‌లద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఆంగ్లంలో వెలువడుతున్న సుప్రీంకోర్టు తీర్పు సంక్లిష్టంగా సామాన్యులకు అర్థంకాని విధంగా ఉంటున్నాయని ఈ విషయం ఎందరో పెద్దలు తమ దృష్టికి తీసుకువచ్చారని, కీలక తీర్పులను కొన్నింటిని ప్రాంతీయ భాషల్లోకి అనువదించి ఇప్పటికే వెబ్‌సైట్‌లో పెడుతున్నట్లు ఆయన వివరించారు. ప్రపంచంలోని అధిక శాతం అభివృద్ధి చెందినదేశాల్లో ఇంగ్లీషుపూర్తిగా కనుమరుగైంది. ఫ్రాన్స్, జపాన్, జర్మనీ, రష్యా, స్పెయిన్ వంటి దేశాలన్నీ తమ భాషల్లోనే వైద్యవిద్య వరకు అభ్యసిస్తున్నారు. సాంకేతికంగా శాస్త్రపరంగా పుస్తకాలన్నీ తమ భాషలోనే అభివృద్ధిచేసుకున్నారు. ఇంగ్లీషు రాకపోవడం వారి అభివృద్ధికి ఎంతమాత్రం ఆటంకం కావడంలేదు. ఇలా ప్రపంచవ్యాప్తంగా స్థానికభాషలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుంటే తెలుగు రాష్ట్రాల్లో తెలుగుపట్ల అంత శ్రద్ధచూపడం లేదనే విమర్శలువెల్లువెత్తుతున్నాయి. ఇందువల్ల ప్రజలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో పోలీసు అకాడమీ చేసిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతగా ఇంగ్లీషులో ప్రావీణ్యంలేని కిందిస్థాయి పోలీసు ఉద్యోగులు తయారు చేస్తున్న అభియోగపత్రాల్లో అనేక పొరపాట్లు దొర్లుతున్నట్లు బయటపడింది. ఆంగ్లభాష అంతగా రాని ఈ అభియోగపత్రాలు తయారుచేయడం వల్లతాము చెప్పదలుచుకున్నది పూర్తిగా, స్పష్టంగా, వివరంగా చెప్పలేకపోతున్నారు. బాధితులు చెప్తున్న విషయాలను తర్జుమా చేయడంలో ముఖ్యాంశాలను ప్రస్తావించలేకపోతున్నారు. న్యాయస్థానం ముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగినదానికి, చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడాఉండడంతో బాధితులు, సాక్షులు తడబడుతున్నారు. ఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ఒక్క పోలీసుశాఖలోనే కాదు ఇలాంటి వైఫల్యాలు అన్నిశాఖల్లో కోకొల్లలు. ఇప్పటికైనా పాలకులు తెలుగుకు అన్యాయం చేయడం ఏమాత్రం సమంజసంకాదు.

ధనవంతులు తమ సంపదను సులభంగా దాచుకోగలరు. కానీ పేదవారు మాత్రం ఎంత ప్రయత్నించినా తమ పేదరికాన్ని దాచుకోలేరు.



కాల్టన్

పొదుపును నాటితే స్వేచ్ఛ అనే బంగారు పంట పండించవచ్చు. పొదుపే పెద్ద సంపాదన.



సెనెకా

## ప్రజావాక్కు



### బీచ్‌లలో భద్రత కల్పించాలి

కోస్తాతీరం వెంబడి సముద్రబీచ్‌లు ప్రాణాంతకాలుగా మారడం కలచివేస్తుంది. పండుగలు, సెలవురోజుల్లో సముద్ర స్నానాలకు యాత్రికులు ముఖ్యంగా విద్యార్థులు, యువకులు, మహిళలు వస్తుంటారు. వీరు రక్షణనిబంధనలు పాటించక సముద్ర అలల ధాటికి మృత్యువాతపడి కుటుంబాలలో విషాదాన్ని నింపుతున్నారు. మద్యంసేవించి సముద్రాల్లోఈతకు వెళ్లకూడదు. తీరం వెంబడి ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటుచేయాలి. తీరం వెంబడి నిర్దిష్ట ప్రదేశం దాటి ఎవరూ లోపలికి వెళ్లకుండా పోలీసుసిబ్బంది రోప్‌కట్టి, జెండాలు పాతిముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలి. మెరైన్ పోలీస్‌స్టేషన్లు పటిష్టం చేయడం, ప్రత్యేక బోట్లతో ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం, తీర ప్రాంతంలో 24గంటలు ప్రత్యేక పోలీసు నిఘా ద్వారా యాత్రికులకు ప్రాణ రక్షణ కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### యాత్రల సమయం

దేశంలో సార్వత్రిక ఎన్నికలుదగ్గర పడుతుండడంతో రాజకీయ పార్టీలు నాయకుల హడావిడి అంతా ఇంతా కాదు. పార్టీలు ప్రజాప్రతినిధులు ముఖ్యంగా వివిధ రకాల యాత్రలపై దృష్టిని పెడుతున్నాయి. అందులో భాగంగానే వందల కిలోమీటర్ల పాదయాత్రలు, బస్సు యాత్రలు, జోడో యాత్రలతో ప్రజలకు చేరువై పార్టీలుతమ మేనిఫెస్టోలను ప్రజలముందు ఉంచుతున్నారు. అలాగే ప్రతిపక్షాల వైఫల్యాలను ప్రజల ముందు ఉంచి ప్రజల మద్దతు కోరుతున్నారు. అలాగే అధికార పార్టీలు తాము చేసిన అభివృద్ధిగురించి ప్రజల వద్దకు వెళుతున్నారు. ఏదిఏమైనా ఇప్పుడు నడుస్తున్నది యాత్రల టైం.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### పోలీసు వ్యవస్థ పటిష్టం కావాలి!

గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు, అసాంఘికకార్యక్రమాలు యధేచ్ఛగా జరిగిపోతున్నాయి. జాతీయ గణాంకాలు కూడా రాష్ట్రం నేరాల్లో మొదటి స్థానంలో ఉంది. ఇందుకు ముఖ్యకారణం పోలీసు సిబ్బంది పెరగకపోవడం. గత నాలుగుసంవత్సరాలుగా సిబ్బంది నియామకాలు నోచుకోలేదు. పదవీ విరమణ, కొవిడ్ మరణాలు తదితర కారణాలతో ఉన్న సిబ్బంది సంఖ్య కూడా తగ్గిపోయింది. మరోవైపు నేరస్తులను పట్టుకోవడానికి సిసికెమెరాలు తగినన్ని ఏర్పాటుచేయలేదు. ఉన్నవి పనిచేయవు. గంజాయి వంటి మత్తు పదార్థాలు పల్లెలకుకూడా చేరుతున్నాయంటే మన పోలీసు వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అడకత్తెరలో పోక చెక్కలు

ప్రభుత్వంలో వివిధ శాఖలలో ఉద్యోగస్తులు తమ ఉద్యోగంతో పనులలో తలమునకలై ఉంటారు. వారి నియమాలననుసరించి వారికర్తవ్యాన్ని నెరవేర్చుతుంటారు. ఇంతవరకు బాగానే ఉంది. కానిరాజకీయ ప్రమేయం, ఒత్తిడులవలన కొన్ని శాఖలలో ఇబ్బందులెదురవుతుంటాయి. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అధికారంలో ఉన్నవారు ప్రస్తుత పనులు వారి కనుకూలంగా చేయకపోతే వారి ఆగ్రహానికి గుర వుతూ, కష్టాల పాలవకతప్పదు. అలాచేస్తే ప్రతిపక్షం వారు మేము అధికారం లోకొస్తే అంతు చూస్తామని వార్నింగులకు గురికాక తప్పదు. అందుకే చాలా మంది ఉద్యోగులు రకరకాల వ్యాధులతో హఠాణ్మరణాలు చెందుతున్నారు. ఒత్తిడిని తట్టుకోలేని కొందరు వి.ఆర్.ఎస్ తీసుకొని బతుకునీడుస్తున్నారు. కోరి కొంతమంది కండూతితో తెగించి చేయాలనే చేస్తుంటారు. అట్టివారితోనే సమస్యలు ఉత్పన్నమవుతుంటాయి. మొత్తం మీద ఉద్యోగులు అడకత్తెరలో పోక చెక్కలే కదా!

-డా. దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### పోలీస్ రిక్రూట్మెంట్‌లో న్యాయం చేయాలి

పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు చేపట్టిన వేలాది ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రిలిమ్స్ అర్హత పరీక్షలో ఓసియేతరులకు కట్ ఆఫ్ మార్కులుతగ్గించిన ప్రభుత్వంఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అభ్యర్థులను విస్మరించి వివక్షచూపడం సరికాదని తక్షణమే ఈడబ్ల్యూఎస్అభ్యర్థులకు కట్‌ఆఫ్ మార్కులుతగ్గించి న్యాయం చేయాలి. ఇటీవల తెలంగాణ పోలీసురిక్రూట్మెంట్ బోర్డు నిర్వహిస్తున్న పోలీసుఉద్యోగాలనియామకాల్లో పోస్టులభర్తీకి నిర్వహించే ప్రిలిమినరీ అర్హత పరీక్షలో రిజర్వేషన్లు గల ఓసియేతరులైన అభ్యర్థులకు కట్‌ఆఫ్‌మార్కులుగా నిర్ణయించినప్రభుత్వం ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్‌గల ఓసిసామాజికవర్గాల పేదలకు ప్రిలిమినరీ అర్హత పరీక్షలో కట్‌ఆఫ్ మార్కులు తగ్గించకుండా నోటిఫికేషన్ జారీ చేయడంలో దాదాపు 30వేల మంది మెయిన్ పరీక్ష రాసే అర్హత కోల్పోయి నష్టపోతారు.

-కామిడి సతీష్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్డు మరమ్మతులు చేపట్టండి

పుండు మీదకారం చల్లిన చందంగా అసలే పాడైపోయిన రోడ్లు భారీ వర్షాలకు మరింతగా పాడైపోయాయి. గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణీకులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుప్రయాణాలు చేయడానికి భయపడుతున్నారు. తక్షణమే ప్రభుత్వంస్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడగలరు.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బాలికల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి

**వరకట్న సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంది. బాలికలు చదువుకోవడానికి అనువైన పూర్తిస్థాయి వాతావరణం ఇంకా ఏర్పడలేదు. ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి విద్య ఏదోలా పూర్తి చేసినా, కళాశాల విద్య ఆడపిల్లలకు గగన కుసుమంలా మారింది. ఆర్థికఅవాంతరాలు దాటి చదువుకోవాలన్నా ఆడపిల్లలను భయాందోళనలకు గురిచేసే అనేక సంఘటనలు నేటి వ్యవస్థలో కొనసాగుతున్నాయి. ఇకనైనా ఈ అనైతిక స్వప్నజగత్తులో జీవించడం మాని, మానసిక వికాసంతో, వ్యక్తిత్వ వికాసంతో అభివృద్ధికిబాటలు వేసుకోవాలి. బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి. బాలికా విద్యకు అన్నిఅడ్డంకులు తొలగిపోవాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచవ్యాప్తంగా నేటికీ 60 మిలియన్ల మందికిపైగా బాలికలు విద్యావకాశాలకు దూరంగా ఉన్నారు. 5-14 సంవత్సరాల మధ్య గల బాలికల్లో అధికశాతం మంది ఇంటి పనులకే పరిమితమైపోతున్నారు. చిన్న వయసులోనే లైంగిక హింసకు, వేధింపులకు బలైపోతున్నారు. తినడానికి సరైన తిండి లేక, ఆర్థిక స్థితిగతులు సరిగా లేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. పాకిస్థాన్‌కు చెందిన మలాల యూజఫ్ జాయ్ అనే బాలిక ఉగ్రవాదుల బెదిరింపులకు సైతం లొంగక పాక్‌లో బాలికల విద్య కోసం విశేషంగా కృషిచేసి బాల్య దశలోనే నోబుల్ బహుమతి పొంది చరిత్రకెక్కిన విషయం గమనార్హం. ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్ల ఏలుబడిలో బాలికలు అనేక అరాచకాలకు బలైపోతున్నారు. అమెరికా నిష్క్రమణతో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్ల దమననీతి పునరావృతమైనది. ఆఫ్ఘనిస్థాన్‌లో మహిళలపట్ల కొనసాగుతున్న హింసను అరికట్టడంలో ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సమాజం ఘోరవైఫల్యం చెందడం ఆందోళనకరం. విద్య, వైద్య ఆరోగ్య సంబంధిత విషయాల్లో అడుగడుగునా బాలికల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టి బాలికలపట్ల సానుకూల దృక్పథం ప్రదర్శించడానికి ప్రతియేటా అక్టోబరు 11వ తేదీన అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుగుతున్నది. తల్లిదండ్రుల, పెద్దల సహకారంతో బాలికలు నిర్మాణాత్మక పంథాలో పయనించడానికి, సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా జీవించడానికి వివిధ రకాల దోపిడీల నుండి కాపాడడానికి, ఇతరులతో సమానంగా మరింత ఉన్నతంగా జీవించడానికి తగిన ఏర్పాట్లు చేయడం, ఈ విషయంలో బాలికలకు అవగాహన కలిగించడం బాలికా దినోత్సవ ప్రధాన లక్ష్యం. ఇప్పటికే వివిధ రకాల పథకాల ద్వారా బాలికల స్థితిగతులను మెరుగుపరచడం జరుగుతున్నది. కొన్నిదేశాలు మినహా దాదాపు ప్రపంచవ్యాప్తంగా బాలికావిద్యకు అనుకూలత లభిస్తున్నది. అయినప్పటికీ ఇంకా స్త్రీ అక్షరాస్యత మెరుగుపడలేదు. సమాజంలో బాలికలకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి, లింగ సమానత్వం సాధించడంలో మరింత కృషి జరగాలి. బాలురతోపాటు బాలికలకు కూడా సమాన విద్యాసదుపాయాలను అందించడంతో కొంత వరకు బాలికల పరిస్థితుల్లో మార్పువచ్చింది. ఇటీవల భారత ప్రభుత్వం ఆడపిల్లల వివాహ వయోపరిమితిని 18-21 సంవత్సరాలకు పెంచడం జరిగింది. దీనివలనవారు వివాహాల చెర నుండి విముక్తి పొంది ఉన్నత విద్యావకాశాలు, ఉద్యోగ అవకాశాలు పొందడానికి వీలు కలుగుతుంది. ఏదిఏమైనప్పటికీ బాలికల తల్లిదండ్రుల్లోను, సమాజంలోను బాలికల అభివృద్ధిపట్ల సరైన అవగాహన కలగాలి. లేకపోతే ఎన్నిచట్టాలు తెచ్చినా, ఎన్ని సంస్కరణలు చేపట్టినా ఫలితం శూన్యం. సమానత్వం జన్మతః ప్రాప్తించిన సహజ సిద్ధమైన ప్రాథమిక హక్కు. ఇది ఎవరూ కాదనలేని సత్యం. అయితే సమాజం ఏర్పాటు చేసుకున్న కట్టుబాట్లు, నియమ నిబంధనలు కుల, మతపరమైన విశ్వాసాలు, అనాదిగా పాటిస్తున్నఆచార వ్యవహారాలు, ఆధిపత్య భావజాలం వంటి అంశాలు లింగ వివక్షతకు బీజం వేశాయి. స్త్రీ పురుషుల్లో నెలకొన్న సహజ సిద్ధమైన మానసిక, శారీరక పరిణామాలను ఆసరాగా తీసుకుని, ఆధిపత్యం చెలాయించాలనే ఆరాటం తలెత్తడం, నాటి కాలంలో నెలకొన్న సామాజిక రుగ్మతలు, కట్టుకథలు స్త్రీని మానసికంగా హింసించి, ఆబలగా చిత్రీకరించి, కేవలం వంటింటికే పరిమితం చేసేందుకు దోహదపడ్డాయి. మూఢవిశ్వాసాలు, నిరక్షరాస్యత ఆడపిల్లల పాలిట శాపంలా తయారైన నేపథ్యంలో భారతదేశంలోని



నేడు అంతర్జాతీయ బాలికల దినోత్సవం

పలువురు సంఘసంస్కర్తలు తమ ఉద్యమాల ద్వారా, ప్రసంగాల ద్వారా, రచనల ద్వారాస్త్రీ స్వేచ్ఛకు ఊపిరిపోయడానికి శత విధాలా ప్రయత్నించి, కొంతమేరకు సఫలీకృతులైనారు. బెంగాల్‌కు చెందిన రాజా రామ్మోహన్ రాయ్ సతీసహగమన దురాచారంపై పోరాడి, వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. బాలికల విద్య కోసం విశేషకృషి చేశాడు. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ స్త్రీల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి విశేష కృషి చేశాడు. బహుభార్యత్వానికి వ్యతిరేకంగా, వితంతువివాహాలకు, బాలికల విద్యకు అనుకూలంగా ఉద్యమించాడు. జ్యోతిరావు పూలే, సావిత్రిభాయ్ పూలే 19వ శతాబ్దంలో బాలికల విద్య కోసం నిర్విరామ కృషి చేయడం జరిగింది. స్వామి వివేకానంద శిష్యురాలు సోదరి నివేదిత వివేకానంద ప్రేరణతో ఐర్లాండ్ నుంచి భారతదేశానికి వచ్చిబాలికల విద్య కోసం ఎంతగానో పాటుపడింది. గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకం ద్వారా సామాజిక పరివర్తనకు ప్రయత్నించాడు. కందుకూరి వీరేశలింగం స్త్రీ విద్య కోసం, చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి, వితంతువులుగా మారిన బాలికల కోసం వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. తెలుగు సాహిత్యంద్వారా చలం ఆడవారి పట్ల సానుకూలవైఖరి ప్రదర్శించాడు. ఆర్యసమాజ స్థాపకుడుస్వామి దయానంద సరస్వతి కూడా స్త్రీవిద్య కోసం విశేషకృషి సల్పాడు. సరోజినీ నాయుడు ఒక స్త్రీవాది. ఆడవారి కోసం అహర్నిశలూ కృషి చేసి, నాటి కాలంలోనే మహిళల ఓటుహక్కు కోసం పోరాడిన వనితగా పేరుగాంచింది. ఇలా ఎంతోమంది మహనీయులు, సంఘసంస్కర్తలు అణగద్రొక్కబడుతున్న ఆడజాతికి పురుషులతో పాటు అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించడా నికి ఇతోధిక సహాయం చేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పట్లో ఎన్టీరామారావు ప్రభుత్వం మహిళలకు తండ్రి ఆస్తిలోసమాన వాటా కల్పించింది. మహిళలకు రిజర్వేషన్ల విషయంలోను, సమాజంలో వారికి తగిన గౌరవం కల్పించడంలోను ఎన్టీరామారావు చూపిన చొరవ అభినందనీయం. పెరిగిన అక్షరాస్యతవలన ఉన్నత చదువుల వలన ఆడవారిని గౌరవించేసంస్కృతి కూడా పెరిగింది. అయినప్పటికీ ఇంకా పలుచోట్ల అర్థంలేని చాంధస భావాలు బాలికలను విద్యావకాశాలకు, అభివృద్ధికి దూరం చేయడం సిగ్గు చేటు. సుమారు 13 సంవత్సరాల నుండి 20సంవత్సరాలలోపు వయసును యవ్వనం లేదా యుక్తవయసు అంటారు. మానసిక పరిపక్వత రానిదశలో బాలికలపై పలురకాల హింస కొనసాగుతు న్నది. విద్యకు దూరం చేస్తూ, బాల్యవివాహాలు చేస్తూ బరువు దించుకుంటున్నామనే అపోహలో మనమున్నాం. ఆధునిక కాలంలో కూడా పాతకాలపు భావజాలం కొనసాగడం అవాంఛనీయం. గతంలో సమాజంలో అక్షరాస్యత లేక, మంచి చెడుల విచక్షణ తెలియక మూర్ఖంగా ప్రవర్తించే పరిస్థితులుండేవి. ఈ కారణంగానే కేవలం మూడు నాలుగేళ్ల వయసులోనే బాలికలకు వయసుడిగిన వారితో మనువు జరిపించి, భర్తపోయిన తర్వాత జీవితాంతం వితంతువుగా బతకమని ఆదేశించేవారు. ఒకవైపు కన్యాశుల్కం, మరోవైపు బాలికలపై లైంగిక హింస, బాల్యవివాహాలు ఒకటేమిటి ఎన్నో దురాచారాలకు బాలికలను బలితీసుకునే నాటికాలం నాటిపరిస్థితులువర్తమానంలో పెద్దగా అగుపించకపోయినా ఇంకా పలురుగ్మతలు ఆడపిల్లల వికాసానికి ప్రతిబంధకాలుగా తయారైనాయి. వరకట్న సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంది. బాలికలు చదువుకోవడానికి అనువైన పూర్తిస్థాయి వాతావరణం ఇంకా ఏర్పడలేదు. ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి విద్య ఏదోలా పూర్తి చేసినా, కళాశాల విద్య ఆడపిల్లలకు గగన కుసుమంలా మారింది. ఆర్థికఅవాంతరాలు దాటి, చదువుకోవాలన్నా ఆడపిల్లలను భయాందోళనలకు గురిచేసేఅనేక సంఘటనలు నేటి వ్యవస్థలో కొనసాగుతున్నాయి. ఇకనైనా ఈ అనైతిక స్వప్నజగత్తులో జీవించడం మాని, మానసిక వికాసంతో, వ్యక్తిత్వ వికాసంతో అభివృద్ధికిబాటలు వేసుకోవాలి. బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి. బాలికా విద్యకు అన్నిఅడ్డంకులు తొలగిపోవాలి. ప్రపంచంతో పలు దేశాలు ఈనాటికీ బాలికలను కట్టుబానిసలుగా, ఆటబొమ్మలుగా చూస్తూ మానవత్వానికి ఘోరీ కడుతున్నారు. ఈ అనాగరిక, అమానుష పైశాచిక పర్వానికి స్వస్తి వాక్యంపలకాలి. ●

# విశ్రాంత బొగ్గు కార్మికుల జీవితాల్లో వెలుగునింపేదెవరు?

ఆళవందార్ వేణు మాధవ్

బాహ్య ప్రపంచానికి సంబంధం లేకుండా బొగ్గుపొరల్లోకి చొచ్చుకొని వెళ్లి ప్రకృతికి విరుద్ధంగా రాత్రనక, పగలనక కష్టపడి అటుసంస్థకు లాభాలు ఆర్జించేందుకు, ఇటు ప్రపంచానికి వెలుగు నింపేందుకు కృషి చేసిన సింగరేణి కార్మికుని బాధలు ఎన్నో ఉన్నాయి. పనిచేసిన కాలంలో యాజమాన్యం ఇచ్చే ప్రోత్సాహకాలు, బహుమతులు, బోనస్, ఉచిత నివాసం, ఉచిత కరెంట్, గ్యాస్ లాంటివి అనుభవించడంలో కార్మికుల పోరాటాలు ఎన్నో ఉన్నాయి. ఆనాడు గొప్ప జీతాలతో అనుభవించిన బొగ్గువిశ్రాంత కార్మికుల జీవితాల్లో చీకట్లు ముసురుకొని ఉన్నాయి. నేటి ధరలకు అనుగుణంగా పెన్షన్ పెరగకపోవడంతో ఎంతోమంది తీవ్ర అగచాట్లకు గురికావడం జరుగుతుంది. 1998లో ప్రవేశపెట్టిన కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం ప్రకారం కార్మికుడు దిగిపోయిన చివరి నెలలోని బేసిక్, కరవుభత్యంలో 25 శాతంను పెన్షన్‌గా నిర్ణయిస్తారు. ఇట్టి పెన్షన్ నిధిని కేంద్రబొగ్గు మంత్రిత్వశాఖ ఆధీనంలో ఉన్న కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ సభ్యులు పర్యవేక్షిస్తూ ఉంటారు. ఈ ట్రస్ట్‌బోర్డులో కార్మిక సంఘ ప్రతినిధులు కూడా ఉంటారు. 24 సంవత్సరాల క్రితం దిగిపోయిన కార్మికులకు వారి వేతనాలను బట్టి నిర్ణయించిన కనీసం పెన్షన్ 350 రూపాయలను ఇంతవరకు పెంచకపోవడం అమానుషం. ఇప్పటికీ మూడు వందలు, ఐదువందల రూపాయల పెన్షన్ తీసుకునేవారు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చెల్లించే వృద్ధాప్య పెన్షన్2,016 రూపాయల కన్నా తక్కువ పెన్షన్ లభించడం ఆశ్చర్యకరం. బొగ్గుపెన్షన్ తీసుకునేవారు ఆసరా పెన్షన్‌కు అర్హులుకారు. చాలా మంది దిగిపోయిన కార్మికులు వారి వారసులు, కుటుంబ సభ్యులు ఆలనా, పాలన సరిగా లేకపోవడం, కొంత మంది సెక్యూరిటీ గార్డులుగా, పండ్లు, కూరగాయల అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. సర్వీస్‌లో ఉన్నప్పుడు దర్జాగా బతికిన వీరిని చూస్తే జాలి కలగకమానదు. పదవీ విరమణ పొందినప్పుడు లభించిన ప్రావిడెంట్ ఫండ్ గ్రాట్యూటీ సొమ్మును పిల్లల చదువులకు, వివాహాలకు హారతికర్పూరంలాగా కరిగిపోయాయి, కరిగిపోతున్నాయి. చేతిలో చిల్లిగవ్వలేకుండా కాలం వెళ్లబుచ్చుతున్నారు. చాలీచాలని పెన్షన్‌తోపాటు అధిక వయోభారం వల్ల జబ్బులకు యాజమాన్యం జారీ చేసిన మెడికల్ కార్డ్ ద్వారా లభించే ఎనిమిది లక్షల రూపాయల బీమా నేటి వైద్య ఖర్చులకు ఏమాత్రం సరిపోవు. సింగరేణి ఏరియా ఆస్పత్రికి వెళ్లితే అక్కడ కూడా విశ్రాంత ఉద్యోగుల త్యాగాలను మరిచి వారివద్ద నుండి వైద్యఖర్చులు వసూలు చేయడం కడు శోషనీయం. కనీసం పెన్షన్ పెంచాలని, నేటి ధరలకు అనుగుణంగా కరవు భత్యంతో కూడిన పెన్షన్ పెంచాలని కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం 1998 ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సమీక్షించి పెన్షన్ నిబంధనలను బొగ్గు సంస్థ యాజమాన్యాలు మరవడం బాధాకరం. చీకటి సూర్యులుగా జీవించిన వీరి జీవితాల్లో వెలుగు నింపేదెవరు? ●

# సర్వేలు ముందస్తు హెచ్చరికలా?

రమాప్రసాద్ ఆదిభట్ల

రెండువేల ఇరవై నాలుగులో జరగబోయే ఎన్నికల్లోఆంధ్రప్రదేశ్‌లో, ఏ రాజకీయ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి? ఏ పార్టీ భవితవ్యం ఎలా ఉంటుంది? అనే అంశంమీద, తొందరపడిన సర్వే కోయిలలు, చాలా ముందుగానే కూతలు కూస్తున్నాయి. ఫలితంగా తరుచుగా ఏదోఒక సర్వే వస్తుండటం వింటున్నాం చూస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడున్న రాజకీయ వాతావరణాన్ని, పరిస్థితులను నిశితంగా పరిశీలన చేస్తే సర్వేలు ఎక్కువగా జరగడానికి కారణాలు ఇట్టే మనకు అవగతమవుతాయి. ఎన్నికలముందు వివిధ సంస్థలు సర్వేలు చేయడం పరిపాటే. పోలింగ్ అయ్యేముందు వరకు క్రమం తప్పని కాలపరిమితి (టైమ్ ఇంటర్వెల్)తో ఓపీనియన్ పోల్స్, మూడ్ ఆఫ్ ది పీపుల్ సర్వేలు చేయడం రివాజే. అలాగే ఎన్నికల హడావుడి మొదలయ్యాక, ప్రీపోల్ సర్వేలు జరగడం పరిపాటే. పోలింగు నాడు ఓటు వేసిన తర్వాత, ఓటర్ నాడి పట్టుకునేందుకు ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడమూ ఎప్పటి నుంచో ఉన్నదే. పోలింగ్ అన్ని చోట్లా పూర్తయిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ మీడియాలో ప్రసారం కావటమూ, నిపుణుల అభిప్రాయాలు, వివిధ కోణాలలో చర్చోపచర్చలు ప్రసారం చేయడం కూడా మనం చూస్తున్నాం. కౌంటింగుకు ముందే ప్రజానాడిని పట్టుకునే ప్రయత్నంలో భాగమే ఈ సర్వేల ముఖ్యోద్దేశం. సర్వేలలో దేశ, రాష్ట్ర ప్రజల ఆలోచనాసరళి స్థూలంగా ప్రతిఫలిస్తుందని నిపుణులు భావిస్తారు. అయితే సర్వేలు నిర్వహించేసంస్థల, వ్యక్తుల సామర్థ్యం, నేపథ్యం, నిజాయితీ, సాధికారత, విశ్వసనీయత అనే అంశాలు సర్వే అంచనాలను ప్రభావితం చేస్తాయనే విషయాన్ని ఇక్కడ మనం గుర్తించాలి. సర్వేచేసే వ్యక్తులు, సంస్థలు, శాస్త్రీయ పద్ధతిలో నిష్పక్షపాతంగా, ఏవిధమైన ప్రలోభాలకూ లోనుకాకుండా, నిష్పాక్షికంగా నిర్దేశిత శాస్త్రీయ పద్ధతిలో సర్వేలు చేయాలి. ఆ రకంగా చేసిన సర్వేల అంచనాలు, ఫలితాలతో కొంచెం అటు ఇటుగా సరిపోయి ప్రజల మన్ననలు అందుకుంటాయి. సర్వే అంచనాలు ఫలితాలతో ఇంచుమించు సరిపోయే సందర్భాలు గతంలో అనేకం ఉన్నాయి. అదే సమయంలో అందుకు భిన్నంగా రాజకీయ పార్టీలకు తొత్తులుగా మారిన సంస్థలు, వ్యక్తులు చేసిన సర్వేలు, ఫలితాలు వచ్చినరోజున ప్రజల ముందు బొక్కబోర్లాపడి, అభాసుపాలైన సందర్భాలు కూడా గతంలో ఉన్నాయి. అలాంటి బోగస్ సర్వేలు ఇటు రాజకీయ పార్టీలకు, అటు అమాయకులు ఎందరో కోట్లాది రూపాయలు బెట్టింగుల రూపంలో కోల్పోయి, చేతులు బాగా కాల్చుకోవడానికి కారణమై, తీవ్రమైన నష్టాన్ని కలిగించాయి. ఫలితంగా సర్వేలు చేసిన సంస్థలు, గతంలో వారికున్న ఇమేజ్ కోల్పోయి, అమాంతం కుప్పకూలిపోయి, ఆ సంస్థలు కనుమరుగు కావడమూ మనకు ఎరుకే. ఆ సంస్థలకు సంబంధించిన పేరుపొందిన వ్యక్తులు, నాయకులు రాజకీయ సన్యాసం తీసుకొని తెరమరుగు కావటం కూడా మనకు తెలిసిన విషయమే. నిజానికి ప్రజల మూడ్ ఎలా ఉందో తెలుసుకోవాలనే ఆసక్తి, రాజకీయాలంటే ఇష్టం ఉన్న అందరికీ ఉంటుంది. పర్యవసానంగా సర్వేలు చేయాలనే తలంపు సర్వే సంస్థలకు కలగడమూ సహజ పరిణామమే. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్టుండి సర్వేల జోరెందుకు పెరిగిందో ఆలోచించాల్సిన అంశం. సర్వేలలో ముఖ్యమంత్రి జగన్‌కు అమాంతం అంతలా వ్యతిరేకత ఎందుకు పెరిగిపోయిందో అనేదీ ఆలోచించవలసిన విషయమే. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని కొంచెం ఆలోచన చేద్దాం. అన్ని దృక్కోణాలలో




కారణాలను కారకులను పరిశీలిద్దాం. రాజకీయ పార్టీల స్పోన్సర్డ్ సర్వేలు, ముందస్తు ఒప్పందపు సర్వేల ద్వారా వైకాపాలో అలజడి సృష్టించేందుకు చేసిన సర్వేలైనా కావొచ్చు. కాకపోతే ప్రజల్లో వైకాపా బాగా మసకబారిపోయిందనే భావన వైకాపా పార్టీలో కలిగించి, ఆ పార్టీలో అసంతృప్తిని రేకెత్తించి, పార్టీని అస్తవ్యస్త పరిస్థితులలోనికి నెట్టాలనే కొందరి రాజకీయ ఆలోచన కావొచ్చు. అదే సమయంలో జగన్ గ్రాఫ్‌బాగా తగ్గిపోయిందనే పాయింటుని, ప్రజలలోనికి బలంగా తీసుకుపోయి, ప్రజల్లో వైకాపాను మసకబారేలా చేయాలనే, రాజకీయపార్టీల అనైతిక రహస్య పొలిటికల్ ఎత్తుగడ కావొచ్చు. మరేదైనా అవవచ్చు. లేకపోతే ప్రజల్లో స్వల్ప కాలంలోనే వచ్చిన వ్యతిరేకతను ప్రతిబింబించే, నిజమైన ప్రజాభిప్రాయమైనా అవొచ్చు ఆ సర్వేలు. అయితే సర్వేలను ప్రజలు వ్యతిరేక భావనతో పరిగణించడానికి, ఈ విధంగా అనుమానించడానికి కారణాలు లేకపోలేదు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో అత్యద్భుతమైన రీతిలో 175అసెంబ్లీ స్థానాలకు 151 స్థానాలు గెలుచుకుని చారిత్రక విజయాన్ని వైకాపా మూటకట్టుకుంది. తర్వాత జరిగిన పంచాయతీ, మునిసిపల్, స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఎనభై శాతానికిపైగా ఓట్ షేర్ వైకాపా పొందింది. అదే దామాషాలో అత్యధిక స్థానాలను వైకాపా తన ఖాతాలో వేసుకుంది. తిరుపతి పార్లమెంట్, బద్వేలు, ఆత్మకూరు అసెంబ్లీలకు జరిగిన ఉప ఎన్నికలలో కూడా అత్యధిక మెజారిటీని వైకాపా సంపాదించుకుంది. అలాగే ఇదే సమయంలో ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా డైరెక్టు బ్యాంకు ట్రాన్స్ఫర్ ద్వారా మెజారిటీ ప్రజలకు అంటే ఎనభై శాతంపైగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్‌గ్రాఫ్ అమాంతం అంతలా పడిపోయే పరిస్థితులు/ మార్పులు కొత్తగా ఏమొచ్చాయి?అని ప్రజలు భావించే అవకాశమూ ఉంది. ప్రజలకు వచ్చే ఈ రకమైన ఆలోచనే, సర్వేలను అదోరకంగా ఏదోలా అనుకునేందుకు ఆస్కారం ఉంది. అయితే ఇదమిత్థంగా ఇదేనని ఈ సర్వేలగురించి ఏమీ చెప్పలేనిస్థితి. సానుకూలంగా గానీ ప్రతికూలంగా గానీ ఏమీ చెప్పలేని పరిస్థితి. కొంచెం లోతుగా ఆలోచన చేస్తే, సర్వేలను ప్రభావితం చేసే అంశాలు చాలా ఉంటాయి. తీసుకున్న సేంపిల్ సైజు, తీసుకున్న సేంపుల్ సంఖ్య, సంబంధించిన ప్రశ్నల తీరు, పరిగణనలోనికి తీసుకున్న వర్గాలు, సర్వే చేసిన సమయం, సర్వే ప్రత్యక్షంగా చేసేరా? ఫోనులో చేసేరా? శాస్త్రీయ పద్ధతిన సర్వే జరిగిందా, లేదా ఇత్యాధి తదనంతర విశ్లేషణా విధానం, ప్రాసెస్ ఎలా జరిగింది. సర్వే విశ్లేషణకు అవలంభించిన శాస్త్రీయ మోడల్ సూత్రాలు, సర్వే ఫలితాలు అంచనాలు వేయడంలో కీలక పాత్రను పోషిస్తాయి. అదేవిధంగా ప్రాథమిక అంశాలైన సేంపుల్ నిర్వహించే ఉద్యోగుల చిత్తశుద్ధి విశ్లేషకుల సామర్థ్యం, వారి అవగాహన, మొత్తం అంశాల సమన్వయం, ఎన్నికలకు మిగిలి ఉన్న సమయం, నిర్వాహకుల సాధికారత, నిజాయితీ, విశ్వసనీయత, వగైరా ఎన్నోఅంశాలు సర్వే అంచనాలు వేయడంలో ప్రభావితం చేస్తాయి. కాబట్టి సర్వే అంచనాలు వాస్తవ పరిస్థితిన ప్రతిబింబిస్తాయి అని కానీ, ప్రతిబింబించవు అని కానీ ఇతమిద్ధంగా ఖచ్చితంగా చెప్పలేం. అలా అని ఆషామాషీగా కూడా తీసుకోలేం. సర్వేలను తీసిపారేయలేం. ఏతావాతా సర్వే అంచనాలను ముందస్తు సూచికలుగా, హెచ్చరికలుగా రాజకీయ పార్టీలు భావించాలి. అవసరమైన తగుజాగ్రత్తలు తీసుకోవాలి. లోపాలను సవరించుకునే విజ్ఞత పార్టీలకుఉండాలి. స్వీయ నియంత్రణలో ఆత్మావలోకనం చేసుకోవాలి. సరైన దిశలో పార్టీని పటిష్టం చేసుకోవాలి. పార్టీశ్రేణులకు సరైన దిశానిర్దేశం చేయగలగాలి. ప్రజల మనసులను గెలుచుకునే దిశగా రాజకీయపార్టీలు తమ దృక్పథాన్ని మార్చుకోవాలి. తదనుగుణంగా ప్రజల అభిమానాన్ని రాజకీయ పార్టీలు మార్చుకునేందుకు ఈ సర్వేలను ప్రాతిపదికగా పార్టీలు భావించాలి. అన్ని రకాలైన ముందస్తు జాగ్రత్తలతో, ప్రణాళికలతో ముందుకు సాగవలసిన అవసరం అగత్యం అన్ని రాజకీయ పార్టీలకు ఎంతైనా అవసరం. ●

# ఐఏఎస్ అధికారితో వీసి రాజశేఖర్ భేటీ



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు10, ప్రభాతవార్త: రాష్ట్ర పాఠశాల విద్యాశాఖా ప్రిన్సిపల్ సెక్రటరి, ఐఏఎస్ అధికారి బుడితి రాజశేఖర్‌తో ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్‌తో భేటీ అయ్యారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంకు రెగ్యులర్ వైస్-ఛాన్సలర్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మర్యాదపూర్వకంగా బుడితి రాజశేఖర్‌ను కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుడితి రాజశేఖర్ 27ఏళ్ళ సుదీర్ఘ సర్వీస్‌లో ప్రణాళికా అనుభవంగల ఈయన గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలనకు కృషిచేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్.హెచ్.జి) ఫౌండింగ్ మెంబర్‌గా విశేష సేవలను అందించారు. ఈ సందర్భంగా బుడితి రాజశేఖర్ వీసి రాజశేఖర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. మీ పాలనలో వర్సిటీ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అట్రాసిటీ కేసులతో భయపెడుతున్నారు

**- జొన్నలగడ్డ ఉపసర్పంచ్ నవీన్‌రెడ్డి**

గుంటూరు రూరల్, అక్టోబరు 10, ప్రభాతవార్తః గ్రామంలో వారు చేస్తున్న అరాచకాలను అడ్డుకొంటున్నామని ఏమి చేయలేక తమపై ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టి భయపెడుతున్నారని గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన వంగా నవీన్‌రెడ్డి అధికారులకు విన్నవించారు.. సోమవారం గ్రామానికి చెందిన పలువురు రైతులతో కలసి జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల్లో జరుగుతున్న గ్రీవెన్స్‌కు వచ్చి ఫిర్యాదు చేశాడు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన అధికారపార్టీ నాయకుడు ఎలాంటి అనుమతులు లేకుండా మంచి నీటి చెరువు కట్టను జేసీబీలతో పగులకొట్టారని చెప్పారు. ఫలితంగా చెరువులోని తాగునీరు మొత్తం బయటకు వెళ్లిపోయిందని పేర్కొన్నారు. అలాగే ఆర్అండ్‌బీ రోడ్డు, సిమెంటు రోడ్డును కూడా ధ్వంసం చేశారని పేర్కొన్నారు. అధికారులు వచ్చి ఆపడానికి ప్రయత్నించినా వారి మాటలు లెక్కచేయలేదని వివరించారు. తప్పుడు కేసులుతో అందరిని భయపెడుతున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అట్రాసిటి కేసులకు సంబంధించి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై విచారించి అక్రమాలకు పాల్పడిన వారిపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే తమ గ్రూపులోని స్త్రీ నిధి డబ్బులు సుమారు రూ.2లక్షలను యానిమేటర్ కాజేశారని జొన్నలగడ్డకు చెందిన అభ్యుదయ మహిళా గ్రూపుకు చెందిన వీఓఏ రాణి జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. తమ చేత నమ్మకంగా బయోమెట్రిక్ వేయించుకొని మరొక గ్రూపుకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని ఆమె అధికారులను వేడుకొంది.



# ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

గుంటూరు క్రైం, అక్టోబరు 10, ప్రభాతవార్తః గుంటూరు నగర శివారు కొండావెంకటప్పయ్య కాలనీలో గోప్యంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను సోమవారం నగరంపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. కాలనీ ఒకటో లైనుకు చెందిన మందా ఆదాం అతని కుమారుడు డేవిడ్‌లు గంజాయి అమ్మకాలు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందినది. సీఐ హైమారావు ఆదేశాల మేరకు ఎస్సైలు బి.రవీంద్రనాయక్, కె.రవితేజలు సిబ్బందితో దాడులు నిర్వహించారు. వారిని అరెస్ట్ చేసి సుమారు 3.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నం అరకు రైల్వేస్టేషన్ వద్ద ఒక గుర్తుతెలియని వ్యక్తి నుంచి తాము గంజాయిని కొనుగోలుచేసినట్లు నిందితులు పోలీసులకు వెల్లడించారు.గంజాయిని చిన్నప్యాకెట్లుగా చేసి యువకులకు, స్థానికులకు విక్రయిస్తున్నట్లు వారు వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిసైతే జీవితాలునాశనం అవుతాయని ఈ సందర్భంగా సీఐ సూచించారు. తమ పిల్లలు ఏమి చేస్తున్నారో అని తల్లిదండ్రులు గమనించాలని ఆయన కోరారు. కేసులో ప్రతిభ కనబరచిన ఎస్సైలతో పాటుగా హెడ్‌కానిస్టేబుల్ ఎన్.శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్స్ వసంత నాయక్, ఎం.నరసింహారావులను ఏఎస్పీ సుప్రజ, పశ్చిమ మండల ఇన్‌ఛార్జి డీఎస్పీ శ్రీనివాసరావులు అభినందించారు.



# బైక్, సెల్‌ఫోన్ దొంగలు అరెస్ట్

**- 12 వాహనాలు 6 ఫోన్లు స్వాధీనం**

గుంటూరు క్రైం, అక్టోబరు 10, ప్రభాతవార్తః దుర్వసనాలకు బానిసలుగా మారి బైక్‌లను, సెల్‌ఫోన్లను చోరీ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సోమవారం కొత్తపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 12 బైక్‌లతో పాటుగా ఆరు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు... ప్రకాశం జిల్లా కంభం నగరంకు చెందిన దూదేకుల అబ్దుల్ ఖలీల్ గత కొంత కాలంగా కర్నూల్, ప్రకాశం, అనంతపురం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు తదితర జిల్లాల్లో గతంలో 26 బైక్‌లను చోరీ చేసి అరెస్ట్ అయినాడు. అనంతరం జైలు నుంచి వచ్చి గుంటూరు జిజిహెచ్ వద్ద ఉంటూ మరళా చోరీలకు అలవాటు పడ్డాడు. ఇతను మాయబజార్ ప్రాంతంలో అరిగిపోయిన తాళాలను సేకరించి బైక్‌లను చోరీ చేసేవాడు. దొంగిలించిన వాటిని మాయబజార్ ప్రాంతంలో అమ్మడానికి ప్రయత్నించగా కొత్తపేట సీఐ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఇతని నుంచి 10 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నర్సరావుపేట శివారు లింగంగుంట్ల గ్రామానికి చెందిన మందడపు వెంకటకృష్ణ లాడ్జిల్లో సెల్‌ఫోన్లుతో పాటుగా బైక్‌లను చోరీ చేస్తూఉంటాడు. ఇతను చోరీ చేసి వెళుతుండగా ఈస్ట్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో హోంగార్డ్‌గా పనిచేస్తున్న నజీర్ కొత్తపేట పోలీసులకు సమాచారం అందించాడు. ఈ నేపథ్యంలో పోలీసులు అతన్ని అరెస్ట్ చేసి రెండు బైక్‌లతో పాటుగా 6 సెల్ ఫోన్లను రూ.31వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసులో ప్రతిభ కనబరచిన సీఐతో పాటుగా ఎస్సైలు మధుపవన్, మీరజ్, ఏఎస్సై ఆంటోని, హెడ్‌కానిస్టేబుల్ షేక్ నజీర్, కానిస్టేబుల్ ఎం.దాసు, బి.ప్రవీన్‌కుమార్. ఎ.మల్లికార్జునరావులను ఎస్పీ అరిఫ్ హఫీజ్, ఏఎస్పీ సుప్రజ, ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్యలు అభినందించారు.



# మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యం

**--నియోజకవర్గ మహిళాతెదేపా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ**

మంగళగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త : మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ "స్త్రీ శక్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మంగళగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ పేర్కొన్నారు.నియోజకవర్గ టిడిపి కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్ కేంద్రంగా నిపుణుల పర్యవేక్షణలో టైలరింగ్ కోర్సును ఉచితంగా అందిస్తున్నారు.ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ "స్త్రీ శక్తి" కార్యక్రమంలో భాగంగా కుట్టు మిషన్‌లో శిక్షణ పొందిన మూడో బ్యాచ్‌కు సర్టిఫికేట్లు



అందజేత మరియు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.45రోజుల టైలరింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న మూడవ బ్యాచ్ మహిళలకు సర్టిఫికెట్లు,స్వయం ఉపాధి కోసం నారా లోకేష్ సహకారంతో ఉచితంగా టైలరింగ్ మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడేందుకు నారా లోకేష్ "స్త్రీ శక్తి" కార్యక్రమం ప్రారంభించారని చెప్పారు.మహిళల జీవనోపాధిని పెంపొందించేందుకు బ్యూటిషన్ మరియు కుట్టుమిషన్ కోర్సులను ప్రత్యేక నిపుణులతో నేర్పించడమే కాక,వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడేలా ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక ఎదుగుదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.ఇప్పటికే 4వ బ్యాచ్ కొనసాగుతుండగా,త్వరలో 5,6బ్యాచ్‌లకు కూడా మహిళలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో తమ్మిశెట్ట జానకీదేవి,ఆకుల జయసత్య,మంచికలపూడి వైష్ణవి,కేశనేని శ్రీ అనిత,ఊట్ల దుర్గా మల్లేశ్వరీ,అన్నెం కుసుమ,యలమంచిలి పద్మజ,దామర్ల పద్మజ,కానూరి నాగలక్ష్మీ,అప్పల శాంతి,సునీత,కామినేని మౌనిక,గడ్డం శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త




## యార్డుకు 27వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,అక్టోబర్ 10,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 27,627 బస్తాల మిర్చి సోమవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 24,820 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 8,064 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 24,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.15,500నుంచి 23,000 వరకు, 341 నంబర్ రకం రూ.17,000 నుంచి 27,000 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.23,000వరకు, బాడిగి రూ.16,000 నుంచి 26,500వరకు,తాలురకం రూ.4,000 నుంచి రూ.13,000 వరకు ధరపలికింది.

# గుంటూరు రైల్వే స్టేషన్‌లో చక్రాలపై రెస్టారెంట్

గుంటూరు అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త : గుంటూరు స్టేషన్‌నుండి ప్రయాణించే ప్రయాణీకులకు,సాధారణ ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి గుంటూరు డివిజన్ రైల్వే అధికారులు చక్రాలపై రెస్టారెంట్ ఏర్పాటుచేసి వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టారు.ఈ కాన్సెప్ట్ ద్వారా,రైలు ప్రయాణీకులకు మరియు సాధారణ ప్రజలకు ప్రత్యేకమైన మరియు ఆహ్లాదకరమైన భోజన అనుభవం ఉంటుందని రైల్వే అధికారులు పేర్కొన్నారు. దక్షిణమధ్యరైల్వేలో మొట్టమొదటిసారిగా రైల్‌కోచ్ రెస్టారెంట్ ను గుంటూరు డివిజన్ రైల్వే మేనేజర్ ఆర్ మోహనరాజు సోమవారం గుంటూరు స్టేషన్లో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత వయస్సుగల ఆన్ సర్వీసబుల్ కోచ్‌ని ఉపయోగించడం ద్వారా రైలు ప్రయాణీకులకు ప్రీమియం అనుభవాన్ని అందించడానికి గుంటూరు డివిజన్ ఈ వినూత్న ఆలోచనను రూపొందించిందన్నారు.కోచ్ రెస్టారెంట్ అవసరాలకు రీడిజైన్ చేసి లైసెన్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ రెస్టారెంట్ 24/7 రైలు ప్రయాణీకులకు పరిశుభ్ర మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించడమే కాకుండా రైల్వేలకు ఆదాయాన్ని కూడా ఆర్జిస్తుందని తెలిపారు.ఇంటీరియర్‌లతో కూడిన పరిశుభ్రత వాతావరణం రైలు ప్రయాణీకులకు చిరస్మరణీయమైన అనుభూతిని ఇస్తుందని చెప్పారు.ఈ ప్రారంబోత్సవ కార్యక్రమంలో సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ వి.ఆంజనేయులు,బి.హెచ్ ప్రసాదరావు,సిబ్బంది,ప్రయాణీకులు పాల్గొన్నారు.








సోమవారం 'స్పందన' కార్యక్రమంలో అర్జీలను స్వీకరిస్తున్న గుంటూరుజిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖరరావు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# విద్యా వాలంటీర్లతో ఎంపి శ్రీకృష్ణ దేవరాయలు సమీక్ష

చిలకలూరిపేట, అక్టోబరు10,ప్రభాతవార్త: స్వచ్ఛంద సేవా సంస్ద అసిస్ట్ ఆధ్వర్యంలో ఎపిటి ఆన్‌లైన్ సంస్దల సహకారంతో పల్నాడు జిల్లాలోని బొల్లాపల్లి, మాచవరం, వెల్దుర్తి మండలాలలో ప్రభుత్వ పాఠశాలల యందు 62 మంది




విద్యావాలంటీర్లను నియమించడం జరిగింది. కాగా వీరందరి సమీక్షా సమావేశాన్ని యంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యా వాలంటీర్లు మారుమూల ప్రాంతాలలోని విద్యార్దులకు అక్షరాభ్యాసం చేసే వచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అసిస్ట్ చేస్తున్న సేవలను యంపి కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్ద అసోసియేట్ డైరక్టర్ జాష్టి కృష్ణ హరీష్, డిప్యూటి డైరక్టర్ టి రవిబాబు, కో ఆర్డినేటర్లు ఎ శ్రీనివాసరావు, డేవిడ్, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

# 'దళిత సమాజానికి దేవరపల్లి సేవలు నిరుపమానం'

గుంటూరు విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్త : దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దివంగతులు దేవరపల్లి మస్తాన్‌రావు 14వ వర్ధంతి కార్యక్రమం కాకుమానువారితోట లోని యానాది స్కూల్ వద్ద ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవ సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తలుగా బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జి.ఆర్.భగత్‌సింగ్,రాష్ట్ర బిసి నాయకులు ఆకురాతి మురళీకృష్ణ,నాయి బ్రాహ్మణ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు బిసి మహాజన సభ రాష్ట్ర కన్వీనర్ ఉగ్గం సాంబశివరావు,బిసి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవరపల్లి మస్తాన్‌రావు దళిత మహాసభ అధ్యక్షురాలుగా బిసి ఫోరం అధ్యక్షులుగా బహుజనుల కోసం నిరంతరం కృషిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌తో లెటర్ కరస్పాండెంట్ చేసిన బహుజనుల నాయకులు మస్తాన్‌రావు అని పేర్కొన్నారు. బహుజన ఉద్యమంపై అవగాహన కలిగిన అలాంటి వ్యక్తిని బహుజనులందరూ ఆయన మార్గంలో రాజ్యాధికారం కోసం కృషిచేసినప్పుడే దేవరపల్లి మస్తాన్‌రావుకి నిజమైన ఘనత నివ్వాలని జూపూడి శ్రీనివాసరావు తెలిపారు.కార్యక్రమానికి తొలుత సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మూలాయం సింగ్ యాదవ్ మరణం పట్ల సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.



# 'స్పందన' ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం తగదు: జిఎంసి కమిషనర్ కీర్తి

గుంటూరు నగర పాలక సంస్థ, అక్టోబర్ 10, ప్రభాతవార్త : స్థానిక సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్‌సమావేశ మందిరంలో నిర్వహించే స్పందనలో వచ్చిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని,స్పందన అర్జీలు రీ ఓపెన్ అయితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని విభాగాధిపతులకు నగర కమీషనర్ కీర్తి చేకూరి స్పష్టంచేశారు.ఈ సందర్భంగా కమీషనర్ తొలుత గతవారం స్పందన ఫిర్యాదులు,స్పందన పోర్టల్,ఈఆర్‌పి,వాట్స్ యాప్,కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులతో సంబంధిత కార్యదర్శులతో సమీక్షించి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.సచివాలయాల్లో ప్రతిరోజు మధ్యాహ్నం 3నుండి 5గంటల వరకు స్పందన జరగాలని,స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సచివాలయాల్లో అర్జీలు అందించాలని,అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.స్పందనలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం వహించవద్దని నిర్దేశిత గడువులోగా ఫిర్యాదులు,అర్జీలు పరిష్కరించాల్సిన బాధ్యత విభాగాధిపతిదేనని తెలిపారు.స్పందనలో 50ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 17, ఇంజనీరింగ్ విభాగం 14, ప్రజారోగ్య విభాగం 7, రెవెన్యూ విభాగం 8, ఉపాసెల్ 4 ఫిర్యాదులు అందాయని పిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను అదేశించారు.కార్యక్రమంలో అదనపు కమీషనర్ బి.శ్రీనివాసరావు,సిటీ ప్లానర్ మూర్తి,సీఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మీ, బయాలజిస్ట్ మధుసూదన్,ఏసిపిలు, ఆర్ఓలు, ఈఈలు,ఎస్ఎస్‌లు పాల్గొన్నారు.



# విభజన చట్టంలోని హామీలన్నింటినీ అమలుచేయాలి

**--ఏపి నాన్ పొలిటికల్ జేఏసి నేతల డిమాండ్**

మంగళగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం విభజన చట్టంలోని హామీలన్నింటిని అమలు చేయాలని ఏపి నాన్ పొలిటికల్ జేఏసి నేతలు డిమాండ్ చేశారు.నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏపి నాన్ పొలిటికల్ జేఏసి అధ్యక్షులు శ్రీహరి నాయుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీల నేతలు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కేటాయించాలన్నారు.విశాఖకు రైల్వేజోన్ కేటాయించడతోపాటు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు షెడ్యూలు 9,10,13లలో పొందుపరిచిన అన్ని సంస్థలను తక్షణమే నెలకొల్పాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న లక్షల ఖాళీల్లో నిరుద్యోగులను భర్తీ చేయాలని కోరారు.ఇక ఉత్తరాంధ్ర రాయలసీమ వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విభజన అనంతరం తెలంగాణా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన వాటాలను,నిధులను కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని వెంటనే విడుదల చేయాలని నాన్ పొలిటికల్ జేఏసి నేతలు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాన్ పొలిటికల్ జేఏసి నేతలు జివి సాయికృష్ణ,వీసం వెంకటేశ్వరరావు,బాణాల నాగేశ్వరరావు తిరుమలశెట్టి సురేంద్ర,ఎస్‌కె సుభాని,ఆరేపల్లి మణికంఠ,బిజెపి నాయకులు జగ్గారపు శ్రీనివాసరావు,సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య,పిల్లలమర్రి నాగేశ్వరరావు,సిపిఎం నాయకులు జెవి రాఘవులు,పిల్లలమర్రి బాలకృష్ణ,టిడిపి నాయకులు కారంపూడి అంకమ్మరావు,తోట పార్థసారధి జనసేన నాయకులు బేతపూడి విజయశేఖర్,ఖైరుల్లా,కాంగ్రెస్ నాయకులు దర్శనపు శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.




# మానసిక వ్యాధిగ్రస్తులకు కుటుంబ ఆదరణ అవసరం : జస్టిస్ రత్నకుమార్

గుంటూరు మెడికల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త : మానసిక వ్యాధులతో బాధపడే వారికి కుటుంబ సభ్యుల ఆదరణ ఎంతో అవసరమని జస్టిస్ రత్నకుమార్ పేర్కొన్నారు.సోమవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక కొత్తపేటలోని మానస హాస్పటల్లో మానసిక వ్యాధులు,న్యాయ సహాయంపై రోగులకు అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ కే.రత్నకుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. తీవ్ర మానసిక వ్యాధితో బాధపడేవారికి చికిత్స అందించేందుకు చట్టపరంగా ఎన్నో అవకాశాలున్నాయన్నారు.ఆర్థికంగా వెనుకబడిన వారికి బుద్ధిమాంద్యం,ఇతర మానసిక సమస్యలతో బాధపడేవారికి న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా న్యాయ సలహాలు,చట్టపరమైన హక్కులు పొందేందుకు తమ వంతు సహాయ సహకారాలందిస్తుందని స్పష్టం చేశారు. నిరుపేదలు,మానసిక రోగులు తాము అందించే ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సీనియర్ సైక్రియాట్రిషియన్ డాక్టర్ ఐవిఎల్ నరసింహారావు మాట్లాడుతూ మానసిక సమస్యలను తొలిదశలో గుర్తించి సత్వర చికిత్స అందిస్తే రోగి త్వరగా కోలుకొని గతంలో మాదిరిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చున్నారు.డాక్టర్ ఇవటూరి శరత్‌చంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు మానసిక సమస్యలు గ్రహించలేక మూఢనమ్మకాలతో భూత వైద్యులను ఆశ్రయిస్తూ సమస్య తీవ్రమయ్యే వరకు కాలం వెళ్ళదీస్తూ మానసిక సమస్యలను అశ్రద్ద చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యాధి తీవ్రతను బట్టి కొంతమందికి కౌన్సిలింగ్,దీర్ఘకాలం పాటు మందులు వాడాల్సిన అవసరముంటుందన్నారు.చిల్డ్రన్స్ సైక్రియాట్రిస్ట్ డాక్టర్ శ్రీరమ్య మాట్లాడుతూ నేడు పాఠశాలల్లో పిల్లలకు ఆడుకునే అవకాశాలు లేకపోవడం, చదువులో విపరీతమైన పోటీతత్వం పెరగడంతో పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు.చిన్నారుల్లో మానసిక స్థైర్యం నింపేలా తల్లిదండ్రులు వారి పట్ల ప్రత్యేక శ్రద్ద చూపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సిహెచ్ క్రిష్ణయ్య,పెద్దఎత్తున రోగులు పాల్గొన్నారు.



# 'బాలల వికాసానికి కృషి చేయాలి'

**నిజాంపట్నం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** విద్యా సాంస్కృతిక ఆరోగ్యరంగాలలో బాలల వికాసానికి కృషి చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఛైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం సబ్




**విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఛైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య**

డిస్ట్రిక్ట్ బ్రాంచ్ కార్యదర్శి కాళేపల్లి గౌరీశంకర్ నిరుపేద విద్యార్థినికి అందించిన సైకిల్‌ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఆయన తెలియజేశారు. బాలలలో నిరంతరం మేధస్సుని పెంపొందించుకునేందుకు కృషి చేస్తున్న గౌరీశంకర్‌ను ఆయన అభినందించారు. మన జిల్లాలోనే కాకుండా చుట్టు ప్రక్కల జిల్లాలలో విద్యార్థులలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్ శిక్షణను నిరంతరం ఉచితంగా అందిస్తున్న గౌరీశంకర్ సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి కిషోర్, ఎ ప్రభాకరరావు, కరీముల్లా, పెద్దిబోయిన హేమ, బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది వాణి, వంశీ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# 'అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి'

**చెరుకుపల్లి, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి వాలంటీర్‌పై ఉందని ఎంపిపి మత్తి దివాకరరత్నప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో



**వాలంటీర్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎంపిపి మత్తి దివాకరరత్నప్రసాద్**

ఇటీవల నిర్వహించిన గ్రామవాలంటీర్ల ఇంటర్వ్యూలో బలుసులపాలెం గ్రామ వాలంటీర్‌గా ఎంపికైన గంజరబోయిన స్నేహలతకు ఎంపిక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధితోపనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలనా న్నరు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి శ్రీనివాసరావు, ఎంపిటిసి పిట్టు నాగేంద్రమ్మ, పంచాయితీ కార్యదర్శి షేక్ షాహిన్‌సుల్తానాబేగం,

# స్పందన కార్యక్రమానికి 7 ఆర్జీలు

**రేపల్లె,అక్టోబర్10,ప్రభాతవార్త:** ప్రజాసమస్యలు సత్వరమే పరిష్కరించెందుకు ప్రభుత్వం స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఆర్డీవో జగన్నాధం పార్ధసారది తెలిపారు.స్థానిక ఆర్‌డివో



కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకార్యక్రమంలో 7 అర్జీలు నమోదు అయ్యాయన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలను నిస్పక్షపాతంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదికారులు,అర్జీదారులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించిన ప్రభుత్వం వైసిపి

**రేపల్లె,అక్టోబర్10,,ప్రభాతవార్త:** విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమేనని రాజ్యసభ సభ్యులు మెపిదేవి వెంకటరమణ అన్నారు. స్థానిక 11,22వార్డుల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మోపిదేవి వెంకటరమరణ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల్లో రూ.8 కోట్లతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా భవన నిర్మాణం జరుగుతుందన్నారు.ప్రతిపక్షాలు ప్రభుత్వం పాఠశాల్లో విద్యార్థుల



సంఖ్య తగ్గిందని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వంనాడు నేడు పథకం కింద అభివృద్ధి చేసి ప్రతి పాఠశాలను కార్పోరేట్ పాఠశాలగా తీర్చిదిద్దిందన్నారు.ప్రజలంతా తమ పిల్లలను ఎంతో అనందంగా పాఠశాలలకు పంపుతుంటే కల్లుండి చూడలేని టిడిపి నాయకులకు అది కనపడటం లేదన్నారు.ఆర్ధిక ఇబ్బందులు కారణంగా ఏ విద్యార్ధి చదువుకోవడానికి అటంకం ఉండకూడదని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఏఇంటికి వెల్లినా ప్రజలంతా ఎంతో అనందంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో మరళా వైసిపి విజయ తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి కన్వీనర్‌రాధాకృష్ణమూర్తి,యువజన నాయకులు మోపిదేవి రాజీవ్,మున్సిపల్ వైస్‌చైర్మన్‌కట్టా మంగా సుబ్బారావు,వైస్ చైర్మన్‌లు టికెవి గుప్తా,ప్రశాంత్‌కుమార్,వీరబ్రహ్మేంద్రస్వామి నాయకులు,కిషోర్,చదవల వాడ శ్రీనివాసరావు,కోటేశ్వరరావు,జాన్,తదితరులుపాల్గొన్నారు.

# ఎస్‌ఐ శివయ్య ముందుచూపు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

**కర్లపాలెం,ఆగస్టు10,ప్రభాతవార్త:** కర్లపాలెం సెంటర్లో ఏర్పాడు చేసినస్పీడ్ బ్రెకర్ ఒక తల్లి కుమార్తె ప్రాణాలు కాపాడింది.వివరాల్లోకి వెలితే కర్లపాలెంలోని ఒక పంక్షన్‌కు చీరాల నుంచి వచ్చిన తల్లి కూతరు నడుచుకుంటూ పేరలి రోడ్డు వైపు వెలుతుండగా పెరలి రహదారిలోనుంచి లోడ్‌తో వస్తున ్న టాటా ఏసి వాహనం హైవే ఎక్కుతూ బ్రెక్ ఫెయిల్ అయి అమాంతంగా హైవే ఎక్కుతున్న టాటా



ఎసి వాహనం అలాగే వెనుకకు వచ్చేసింది,ఈ క్రమంలో తల్లి చేయి పట్టుకుని నడుస్తున్న 8ఏళ్ళ పాప తల్లి అప్పుడే స్పీడు బ్రెకర్ దాటారు.అంత బరువుతో ఉన్న అటో అమాంతంగా వెనుకకు వచ్చి ఇక్కసారిగా అ స్పీడు బ్రెర్‌కు తగిలింది.దీంతో తల్లి కూర్లు ప్రాణాలతో బయట పడ్డారు.ఒక వేల స్పీడుబ్రెకర్ లేకపోయినట్లయితే ఈ ఇద్దరి ప్రాణాలకు ప్రమాదం జరిగి ఉండేది,ఈ సందర్భంగా స్థానికులు స్పీడు బ్రెకర్ వలన ఇరువురు ప్రాణాలు బతికాయని వాపోయారు.ప్రమాదాలు జరుగకుండా హైవే మీద నుంచి వేచ్చే వాహనాల వేగాన్ని నియంత్రించడానికి కర్లపాలెం ఎస్‌ఐ శివయ్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రెకర్‌లు రెండు ప్రాణాలను కాపాడింది.ఈ సందర్భంగా కర్లపాలెం పోలీసులకు స్పీడు బ్రెకర్ ఏర్పాటు చేసినందుస్థానికులు ధన్యావాదాలు తెలియజేశారు.

బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# స్పందన ఆర్జీల పట్ల సానుకూలంగా పరిష్కరించాలి

## స్పందన'కు 119 ఫిర్యాదులు

**బాపట్ల,అక్టోబర్10,ప్రభాతవార్త:** స్పందన ఆర్జీలను సానుకూలంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ స్పందన ఆర్జీలను పరిష్కరింటంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



**స్పందన కార్యక్రమంలో పిర్యాదుదారుల ఆర్జీలనుస్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**

తప్పవన్నారు.స్పద్దన అర్జీలకు అధిక ప్రాధాన్యత నిచ్చి గడువులోగా పరిష్కరించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు.గడప గడప కార్యక్రమంలో చెపట్టిన పనులకు సంబందించిన బిల్లులను సిఎంఎఫ్‌లో నమోదు చేయాలని అధికారులను అదేశించారు.జిల్లా అధికారులు తప్పని సరిగా సచివాలయాలను సందర్శించాలన్నారు.స్పందన కార్యక్రమానికి హాజరు కాని 15 మంది అదికారులకు షోకాజ్ నోటిసులుజారీ చేశారు.స ్పందనకార్యక్రమంలో వివిధ రకాల సమస్యల పై వివిధ రకాల అర్జీలువచ్చాయన్నారు.అనంతరం అంతర్జాతీయ బాలికల ధినోత్సవం సందర్భంగా క్యాలెండర్‌లను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు,సిపివో భరత్‌కుమార్,వ్యవసాయశాఖ జెడి అబ్దుల్ సత్తార్,పశుసంవర్ధకశాఖ జేడి హానుమంతరావు,మత్స్యశాఖ జెడి సురేష్,డీఈవోరామారావు,ద్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్,డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్,ఎల్‌డిఎం ప్రేమ్‌కుమార్,ఫౌరసరఫరాలశాఖ అదికారి డిఎస్‌వో విలియమ్స్,పంచాయితి రాజ్ ఎస్‌ఈ శ్రీనివాస్,మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి బి.శైలజ,తదితరులు పాల్గొన్నారు.

# స్పందన పిర్యాదులను నిర్ధిష్ట గడువులోగా పరిష్కరించాలి

## -'స్పందన'కు 61 పిర్యాదులు

**బాపట్లరూరల్,ఆగస్టు10,ప్రభాతవార్త:** స్పందన పిర్యాదులను నిర్ధిష్ట గడువులోగా పరిష్కరించాలని లేని ఎడల శాఖా పరమైన చర్యలు తప్పవని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించటం



**స్పందన కార్యక్రమంలో బాదితుల సమస్యలను వింటున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

జరుగుతుందన్నారు. ప్రజలు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి స్వేచ్ఛగా తమ సమస్యలు విన్న వించుకోవచ్చునన్నారు. స్పందనలో వచ్చిన పిర్యాదులను సంబందిత స్టేషన్ అదికారులకు పంపి చట్ట పరిదిలో విచారణ జరిపించి బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.స్పందన కార్యాక్రమంలో కుటుంబ కలహాలు,ఆర్దిక లావాదేవీలు,భూవివాధాలు,ఇతర సమస్యలతో కూడిన మొత్తం 61 మంది పిర్యాదు దారులు తమ సమస ్యలను ఆర్జీల రూపంలో అందించారన్నారు. వీటన్నిటిని సంబందిత పోలీసుస్టేషన్ అధికారులకు పంపించామన్నారు.ఈ కార్యక్రమంలో స్పందన ఇన్‌చార్జ్ ఇన్స్‌పెక్టర్ మురళీకృష్ణ,తదితరులుపాల్గొన్నారు.

# ములాయంసింగ్ కు నివాళులు అర్పించిన బిసి జాయింట్ యాక్షన్ కమిటి సభ్యులు

**బాపట్ల,అక్టోబర్10,ప్రభాతవార్త:** అతిపేద స్థాయినుంచి భారత దేశ ప్రధానికి పోటీ పడే స్థాయికి ఎదిగిన వ్యక్తి ములాయంసింగ్ యాదవ్ అని బిసిజాయింట్ యాక్షన్‌కమిటి అద్యక్షులు గొర్ల శ్రీనివాసరావు అన్నారు.స్థానిక బిసి జాయింట్ యాక్షన్ కమిటి కార్యాలయంలో సోమవారం ములాయంసింగ్ మృతిపట్ల



ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఉత్తర ప్రదేశ్‌మాజి ముఖ్యమంత్రి కేంద్ర రక్షణశాఖ మాజిమంత్రి,సామాజివాదిపార్టీ వ్యవస్థాపకుడు ములాయంసింగ్ యాదవ్ అని అన్నారు.రక్షణమంత్రిగా ఉన్నసమయంలో అనేక సంస్కరణలు చెపట్టారన్నారు.11 సార్లు శాసనసభ్యునిగా 7 సార్లుఎంపిగా,మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు.ఆయన మరణం బిసి లకు తీరని లోటన్నారు.ములాయం సింగ్ అశయాలను నెరవేర్చటమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈకార్యక్రమంలో బిసి నాయకులు చేజర్ల సతీష్,సోహిత్‌యాదవ్,లంబుసాంబు,చలంశెట్టి వెంకయ్య,వెంకటేశ్వరరావు, ఫణికుమార్,బాబూరావు,బాస్కరరావు,దర్శి బాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# 'విద్యాసంస్థల నిర్వహణా సామర్ధ్యాలను ప్రక్షాళన చేయాలి'

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** నిపుణులతో కూడిన మానవ వనరుల కేంద్రంగా భారత్‌ని తీర్చిదిద్దాలంటే పాఠశాలల నుండి ఉన్నత విద్యాసంస్థల వరకు నిర్వహణా సామర్ధ్యాలను ప్రక్షాళన చేయాలని,నైపుణ్య శిక్షణను చదువులతో మేళవించి తీరాలని అవగాహన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మేధావులు, విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.సంస్థ కార్యాలయంలో అరకొర అభ్యాస సామర్ధ్యాలు--మూస విధానాల విద్యాసంస్థలు అంశంపై చర్చ జరిగింది.కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్,విద్యావేత్త ఎస్.రవిబాబు మాట్లాడుతూ మెరుగైన జీవనోపాధి వేటలో భారతీయ యువతను వెనక్కి లాగుతుంది మన విద్యావ్యవస్థలోని లోపాలేనని



ప్రపంచ ఆర్థిక వేదకి తాజా నివేదిక స ్పష్టపరిచిందన్నారు.విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆర్.వి. సింగరయ్య మాట్లాడుతూ వ్యక్తిగత సృజన శక్తులకు పరీక్ష పెట్టే నవీన ఉపాధి అవకాశాలెన్నో నేడు నవతరం తలుపుతడుతున్నాయని వాటిని అందిపుచ్చుకునే నైపుణ్యాలకు నోచుకోని సగటు భారతీయ విద్యార్థికి జీవితంలో ఎదిగేందుకు ప్రస్తుతం తనకు ఎన్నెన్ని మార్గాలు అందుబాటులో ఉన్నాయో కూడా తెలియటం లేదన్నారు.చర్చలో వాణిజ్యవేత్త ఆర్.వెంకటరత్నం,జయకుమార్,తదితరులు ప్రసంగించారు.

# 'స్పందన'కు 8అర్జీలు

**పొన్నూరు, అక్టోబరు 10,ప్రభాతవార్త:** తమ వార్డు వాలంటీర్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ వైఎస్సార్ బీమా రావడం లేదని, ఇప్పించాలని కోరితే ఈ సంవత్సరం రెన్యూవల్ కావడం లేదని



**స్పందనలో తహశీల్దార్ శ్రీకాంత్‌కు అర్జీ అందజేస్తున్న మహిళ**

పొంతనలేని సమాధానాలు చెప్తున్నారంటూ పట్టణంలోని 22వ వార్డుకు చెందిన మొలతోటి అంజలీదేవి స్పందనలో అర్జీ అందజేశారు. తన భర్త ఈ నెల 4వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్నారు. ఆయనకు సంబంధించిన వైఎస్సార్ బీమా ఇప్పించాలని సచివాలయానికి వెళితే వెల్ఫేర్ అసిస్టెంట్ సరిగ్గా సమాధానం చెప్పకుండ నీ ఇష్టం వచ్చిన వారికి, నీకు దిక్కున్నచోట చెప్పుకోవాలని లెక్కలేకుండా మాట్లాడుతున్నారని, దయచేసి వైఎస్సార్ బీమా ఇప్పించాలని అంజలీదేవి తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్‌కు అర్జీని అందజేశారు. స్పందనకు ఎనిమిది అర్జీలు అందాయన్నారు. ఇందులో బీమా సమస్య గురించి-1, మునిసిపల్ రోడ్డు గురించి-1, కరెంట్‌పోల్ తొలగించాలంటూ-1అర్జీ, రెవెన్యూ అడంగల్ నమోదుకు-5అర్జీలు అందినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంటరీ బీసీ సాధికార సమితి కన్వీనర్‌గా రమేష్

**పొన్నూరు, అక్టోబరు 10,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంటరీ బీసీ సాధికార సమితి కన్వీనర్‌గా పట్టణానికి చెందిన మాకాని రమేష్‌ను టిడిపి నియమించింది.ఈ సందర్భంగా మాకాని రమేష్ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రమేష్‌కు సూచించారు. రమేష్ మాట్లాడుతూ తనమీద గౌరవంతో, నమ్మకంతో



బీసీ సాధన సమితి కన్వీనర్‌గా నియమించినందుకు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు, ఇతర నాయకులు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# 'రోడ్డుపై విద్యుత్‌స్తంభాన్ని తొలగించాలి'

**పొన్నూరు, అక్టోబరు 10,ప్రభాతవార్త:**
పట్టణంలోని 29వ వార్డు, ఓం కాలనీ వాసులు రోడ్డుపై అడ్డుగా వేసిన విద్యుత్ పోల్స్‌ను తొలగించాలని అధికారులకు విన్నవించుకొంటున్నారు. రోడ్డు అడ్డుగా విద్యుత్ పోల్స్ ఉండడం వల్ల



**రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ పోల్‌ను తొలగించాలంటూ ఓం కాలనీ వాసులు ఆందోళన**

వాహనాల రాకపోకలకు, మనుష్యులు నడిచేందుకు కూడా ఇబ్బందిగా మారిందన్నారు. వర్షాకాలంలో విద్యుత్ స్థంభాల వద్ద వర్షపునీరు నిలిచి ఉండడంతో అటుగా వెళ్ళాలన్నా ఇబ్బందిగా మారిందని మహిళలు చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ పోల్స్‌ను తొలగించి సమస్య పరిష్కరించాలని ఓం కాలనీ వాసులు కోరుతున్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో వసతుల పరిశీలనకు బృందాలు

## - ఎంఇఒ రుద్రపాటి శోభాచంద్

**పొన్నూరు, అక్టోబరు 10,ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధించి అన్ని వసతులు కల్పిస్తున్నారా..?లేదా..? రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా..? పరిశీలించేందుకు పాఠశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ తెలిపారు. అందులో భాగంగా పట్టణ, మండల పరిధిలోని



ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేసేందుకు ఒక ప్రధానోపాధ్యాయుడు, ఒక స్కూల్ అసిస్టెంట్, ఒక సీఆర్పీలను నియమించినట్లు చెప్పారు. బృందాలకు కేటాయించిన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, హాజరు పట్టీలో వున్న విద్యార్థులు, ఛైల్డ్ ఇన్ఫోడేటాలోనూ ఒకే విధంగా ఉందా...లేదా..? పరిశీలించడం, యల్‌కెజి,యుకెజిలకు ప్రభుత్వ అనుమతి, తదితర అంశాలను పరిశీలించి వివరాలను విద్యాశాఖ ఇచ్చి ప్రొఫార్మాలో నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించేందుకు బృందాలు పర్యటించాయి. పట్టణంలోని సాయినగర్ ఎన్ఎన్‌టి పబ్లిక్ స్కూల్‌ను మండల విద్యాశాఖాధికారి శోభాచంద్ సందర్శించి, తనిఖీ బృందాలకు పలు సూచనలు చేశారు. స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు తనిఖీ బృందాలు అడిగిన రికార్డులను చూపించి సహకారాన్ని అందించారు.

# ఆదర్శ,ఉత్తమ ఉపాధ్యాయుడు 'చివుకుల'

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** సైన్స్ ఉపాధ్యాయుడిగా గత పది సంవత్సరాలుగా అంకితభావంతో తమ పాఠశాలలో పనిచేస్తున్న చివుకుల సాంబశివరావును రాజ్య మహేంద్రి చారిటబుల్ ట్రస్ట్ అంతర్జాతీయ గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తించి "గురుబ్రహ్మ" అవార్డుతో రాష్ట్ర మహిళా చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ద్వారా సత్కరించిన సందర్భంగా సోమవారం పాఠశాలలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా సత్కారం అందుకున్న చివుకుల సాంబశివరావు మాట్లాడుతూ అత్యంత క్రమశిక్షణ,నిజాయితీతో విద్యాబోధన అందించడంతోపాటు తమ దగ్గర పనిచేసే



ఉపాధ్యాయులను గౌరవించే క్రమంలో కరోనా రెండు సంవత్సరాలు పూర్తి జీతం ఇచ్చి తమ కుటుంబ సభ్యులుగా భావించిన డైరెక్టర్ వెంకటేశ్వరరావుకు జీవితకాలం రుణపడి ఉంటామని తెలియజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పత్రి వేణుగోపాల్ ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'నాడు - నేడు' పనులను పరిశీలించిన సూర్యనారాయణ

**పెదకూరపాడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** మనబడి నాడు - నేడు పనులు నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని ప్రాజెక్ట్ మానిటరింగ్ ఆఫీసర్ సూర్యనారాయణ అన్నారు.



పనులను పరిశీలిస్తున్న ప్రాజెక్ట్ మానిటరింగ్ ఆఫీసర్ సూర్యనారాయణ

సోమవారం మనబడి నాడు - నేడు పనులు జరుగుతున్న గారపాడు, 75 తాళ్ళూరు జెడ్పీ పాఠశాలలను సమగ్ర శిక్ష ఈఈ సుధాకర్, ఏఈ శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించారు. మంజూరైన నిధులు, జమ అయిన నిధులు, ఖర్చు చేసిన నిధులు పరిశీలించారు. నిర్మాణ సామాగ్రి కొనుగోలు, వినియోగం, నాణ్యత పరీక్షించారు. నిర్మాణ విషయంలో నాణ్యమైన మెటీరియల్ వాడకంతో పాటు మెళకువలు పాటించడం ముఖ్యమన్నారు. పనులు చేసిన వారికి మెటీరియల్ కొనుగోలు చేసిన వెంటనే బిల్లులు, ఓచర్లు అప్లోడ్ చేయాలన్నారు. త్వరితంగా నిర్మాణాలను క్రమ పద్ధతిలో చేయిస్తున్న కమిటీని, హెచ్ఎంలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసి కమిటీ ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, కొండమీద వెంకటేశ్వరరావు, హెచ్ఎం శాంత భూలక్ష్మి, చంద్రశేఖరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జి.గోపి, సాయిశంకర్‌నాథ్, సిఆర్‌పి వానాగుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ జలమయం!

**పెదకూరపాడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వర్షం ప్రభావానికి జగనన్న కాలనీ మొత్తం జలమయం అయ్యిందని మండల ప్రజలు వాపోతున్నారు. లబ్ధిదారులు మండలంలో నిర్మాణం చేపట్టిన గృహాలకు





వర్షపు నీటితో నిండిన ప్లాట్లు,కాలనీలో రోడ్ల దుస్థితి

ఇటుక, కంకర, ఇసుక, సిమెంట్, ఇనుము తదితర సామాగ్రి కాలనీలకు చేర్చేందుకు ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. కాలనీలోని వీధులన్నీ బురదమయంగా తయారై మోకాళ్ళ లోతు నీళ్ళలో నడిచే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. మరో వైపు అధికారులు టార్గెట్లు పూర్తి చేసుకునేందుకు త్వరగా నిర్మాణాలు చేపట్టండి లేకుంటే ప్లాట్లు అవసరం లేదని గుర్తించి అవసరమైన వారికి ఇస్తామంటూ క్రిందిస్థాయి అధికారులు బెదిరిస్తున్నారనే ఆరోపణలు ఎక్కువగా వెల్లువెత్తుతున్నాయి. ముందు వెళ్ళేందుకు దారి చూపండి మౌలిక వసతులు కల్పించండి అంటూ కాలనీ లబ్ధిదారులు కోరుతున్నారు.

**లెవలింగ్ కోసం ప్రతిపాదన పంపాం : హౌసింగ్ ఏఈ పాష**

మండలంలోని వివిధ గ్రామాల్లో వివిధ స్టేజీలలో గృహ నిర్మాణాలు జగనన్న కాలనీలో నిర్మితమవుతున్నాయని లైట్లు, రోడ్లు, లెవలింగ్ కోసం ప్రతిపాదనలు పంపామని, అనుమతులు రాగానే మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హౌసింగ్ ఏఈ పాష అన్నారు.

## 'బలమైన ఆహారం తల్లికి పుట్టబోయే బిడ్డకు శ్రేయస్కరం'

**పెదకూరపాడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** సామాజిక ఆరోగ్య కేంద్రంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సోమవారం పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి డాక్టర్



రవివర్మ, మాజీ ఎంపిటిసి షేక్.ముంతాజ్‌లు మాట్లాడుతూ మాగులూరి ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాల్లో గర్భిణీలకు ప్రతి నెల 9వతేదీన వివిధ పరీక్షల నిమిత్తం వచ్చు గర్భిణీలకు పౌష్టికాహారం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఆహారం తీసుకోవడం ద్వారా తల్లికి, పుట్టబోయే బిడ్డకు శ్రేయస్కరమన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం గుడ్డు, అరటిపండు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునియా, ఫౌండేషన్ సభ్యులు కృష్ణారావు, కొండవీటి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## స్తంభాల ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టండి

### - ఎలక్ట్రికల్ ఏఈకి ఎంపిపి బెల్లంకొండ మీరయ్య వినతి

**పెదకూరపాడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో రీప్లేస్‌మెంట్ చేయవలసిన కరెంట్ పోల్స్ ఒరిగిపోయిన, ఇరిగిపోయిన స్తంభాల మార్పిడి, నూతన స్తంభాల ఏర్పాటుకు గతంలో ప్రతిపాదన పంపామని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన స్తంభాలను వెంటనే



ఏర్పాటు చేయాలని ఎలక్ట్రికల్ ఏఈ రామకృష్ణకు ఎంపిపి బెల్లంకొండ మీరయ్య సోమవారం తెలిపారు. ఎంపిటిసి శ్రీ నిర్మల గోవిందరావు ఎంపిపి మీరయ్యను కలిసి ఆనందపేటలో సుమారు 18 స్తంభాల అవసరం ఉందని గతంలో పలుమార్లు తెలియపరిచినప్పటికీ విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోలేదన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర నుంచి వచ్చే వైరు పలుమార్లు కాలిపోయిందని, గడపగడపకు కార్యక్రమం ద్వారా కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే ఏఈకి తెలియజేయడం జరిగిందన్నారు. అయితే నేటికీ స్పందన లేదని, వర్షాకాలం దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఎంపిపి మీరయ్యను కోరారు. తక్షణమే స్పందించిన ఎంపిపి కరెంట్ ఏఈతో ఫోన్‌లో మాట్లాడారు.కార్యక్రమంలో కంచర్ల చిన్న తాళ్ళూరు చింతయ్య తదితరులు ఉన్నారు.

## రూ.15.91 కోట్ల ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

**దుర్గి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

దుర్గి మండలంలో ఉపాధిహామి పథకం క్రింద చేపట్టిన రూ.15,91,33,393ల పనులపై సామాజిక తనిఖీ చేపడుతున్నట్లు సామాజిక తనిఖీ యస్ఆర్‌పి లక్ష్మణ్‌రావు తెలిపారు. వీ మెమెటిరియల్ క్రింద రూ.4,48,98,612, కూలీలకు చెల్లించిన రూ.11,42,34,781లకు 2020, ఏప్రిల్ నుంచి 2022 మార్చి వరకు జరిగిన 750 పనులపై ఈ తనిఖీలు చేపడుతున్నామన్నారు. యన్ఆర్ఈజియస్ క్రింద కూలీలకు చెల్లించిన రూ.11,39,49,617, మెటిరియల్ క్రింద చెల్లించిన రూ.22,49,301లతో జరిగిన 524 పనులకు, పంచాయితీరాజ్ క్రింద జరిగిన 146 పనులకు కూలీలకు చెల్లించిన రూ.2,29,566లు, మెటిరియల్ క్రింద చెల్లించిన రూ.4,26,49,311లకు, సెర్ప్ క్రింద జరిగిన 1 పనికి కూలీలకు చెల్లించిన రూ.29,594లకు, గృహనిర్మాణ పథకం క్రింద చేపట్టిన 22 పనులకు కూలీలకు చెల్లించిన రూ.26,004లపై ఏడుగురు డిఆర్‌పిలు పనులు జరిగిన గ్రామాలను సందర్శించి తనిఖీలు చేపనున్న యస్ఆర్‌పి లక్ష్మణ్‌రావు తెలపారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## లోన్ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

**నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

లోన్ యాప్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలకు సంబంధించి అందించిన ఫిర్యాదులను ఎస్పీ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో కుటుంబకలహాలు, వయో వృద్ధులకు సంబంధించి, ఆస్తులకు సంబంధించి, ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిన సంఘటనలకు సంబంధించి మొత్తం 63 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ తెలిపారు. లాటరీలలో బహుమతులు గెలుచుకున్నారని ఆశ చూపి ఫేస్‌బుక్, వాట్సాఫ్, సామాజిక మాధ్యమాల ద్వారా మెసేజ్‌లు పంపేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. లోన్ యాప్‌ల ద్వారా ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే 1930 అనే టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అదే విధంగా సమస్యలు ఏవైనా ఉంటే 100కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, అదనపు ఎస్పీ జి.బిందుమాధవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## 'స్పందన' అర్జీదారులకు అన్నదానం

**నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** రెడ్‌క్రాస్ సొసైటీ సోమవారం స్పందనకు విచ్చేసిన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. పట్టణంలోని లిఖిత సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్స్



ఛైర్మన్ డాక్టర్ రామిరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, బత్తుల మురళి తెలియజేశారు. ప్రతి వారం పల్నాడు జిల్లా నలుమూలల నుండి స్పందనకు వచ్చే అర్జీదారులకు భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ రామిరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 250 మందికి పైగా భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామిరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, ఎస్.కె.జిలానీమాలిక్, బ్రహ్మానందం, పాండు రంగారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## 'మహ్మద్ ప్రవక్త బోధనలు అందరికీ ఆదర్శం'

**నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** మహ్మద్ ప్రవక్త బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ముస్లిం సోదరులు తెలిపారు. ప్రపంచ శాంతిని కోరుతూ పట్టణ ప్రధాన వీధుల్లో మిలాద్ ఉన్ నబి సందర్భంగా పట్టణంలో ప్రదర్శన, అన్నదానం, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రపంచ శాంతి



ర్యాలీని నాయబ్‌బజార్ వద్ద నుండి మల్లమ్మసెంటర్, గాంధీచౌక్, గడియారస్తంభం సెంటర్, మున్సిపల్ కార్యాలయం, కూరగాయల మార్కెట్, మిట్టబజార్, పనసతోట, నాగూర్‌వలి టాకీస్ సెంటర్, నిమ్మతోట, కోట సెంటర్‌లలో ర్యాలీ జరిగింది. సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 25 వరకు మహ్మద్ ప్రవక్త పుట్టిన నెల అని, నెల రోజుల పాటు అన్ని దేశాలలో ముస్లిం సోదరులు ఈ వేడుకలు జరుపుకుంటారని తెలిపిన వారిలో ఎస్.కె.జిలానీమాలిక్, షేక్.మస్తాన్‌వలి, జానీమౌలాలి, అమీర్ తదితరులు తెలియజేశారు.

## గవర్నర్‌ను కలిసిన 'రెడ్‌క్రాస్' ప్రతినిధులు

**నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

రాష్ట్ర గవర్నర్ డాక్టర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను రెడ్‌క్రాస్ ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వివరాలను పల్నాడు జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన అన్ని జిల్లాల నుండి రెడ్‌క్రాస్ ప్రతినిధులు గవర్నర్ విశ్వభూషణ్‌ను కలవడం జరిగిందన్నారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఈ



గవర్నర్‌తో రెడ్‌క్రాస్ ప్రతినిధులు

కార్యక్రమం జరిగిందన్నారు. పల్నాడు జిల్లా నుండి రెడ్‌క్రాస్ ఛైర్మన్‌గా తాను హాజరు కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. గవర్నర్‌కు పల్నాడు జిల్లాలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి వివిధ సేవా కార్యక్రమాలను వివరించడం జరిగిందన్నారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలను గవర్నర్ వివరంగా తెలుసుకొని అభినందించారని డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల అమలు

### -ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**బొల్లాపల్లి,అక్టోబర్10,ప్రభాతవార్త:** ఎటువంటి వివక్ష లేకుండా అర్హతే ప్రామాణికంగా వైకాపా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



అన్నారు. మండలంలోని వెల్లటూరు గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి నవరత్నాల ద్వారా అందించిన లబ్ధి వివరాలను ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు ఎంపిపి రాములు, జెడ్పిటిసి కృష్ణనాయక్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గురవయ్య, వైస్ ఎంపిపి కోటిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రాజయ్య, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అరాచకపాలన అంతానికి తెదేపా కార్యకర్తలు సన్నద్ధం కావాలి

### జిల్లా తెదేపా అధ్యక్షుడు జీవి పిలుపు

**వినుకొండ,అక్టోబర్10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైకాపా తుగ్లక్,అరాచక పాలనను తరిమికొట్టే విధంగా ప్రతి తెదేపా కార్యకర్త సన్నద్ధం కావాలని ఈ నెల 19న నర్సరావుపేటలో జరగనున్న మహానాడుకు కార ్యకర్తలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ప ల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక నర్సరావుపేట రోడ్డులోని గంగినేని ఫంక్షన్ హాలులో టీడీపీ నియోజకవర్గ విస్తృత సా ్ధయి సమావేశం జరిగింది.



మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు జీ.వీ

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యాలయం నుంచి అన్నే రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వీ ఆంజనేయులు, అన్నే రామకృష్ణలు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీడీపీ పోరాడుతుందన్నారు. వైకాపా అరాచక పాలనలో రాష్ట్రం పూర్తిగా తిరోగమనంలో పయనిస్తుందన్నారు. దోపిడి, ధౌర్జన్యం, అధికార దుర్వినియోగం పెంచుమీరిపోయాయని అన్నారు. టీడీపీ కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఓటర్ల జాబితాల్లో వైకాపా కుట్రలకు పాల్పడుతుందని తెదేపా శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అభివృద్ధిని, ప్రజా సమస్యలను గాలికొదిలేసిన ఫ్యాన్ పార్టీని గద్దె దించాలని అందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికునిగా మారి గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సురేష్‌బాబు, డిఎల్‌డిఏ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు, పెమ్మసాని నాగేశ్వరరావు, ముంద్రు సుబ్బారావు, దాసరి కోటేశ్వరరావు, రాపర్ల జగ్గారావు, గడిపూడి విశ్వనాథం, గోరంట్ల హనుమంతరావు, మీసాల మురళీకృష్ణయాదవ్, సౌదాగర్‌జానీబాషా, గుంటూరు సాంబశివరావు, రోడ్డా వీరాంజనేయరెడ్డి, గంగినేని ఆంజనేయులు, గోవిందునాయక్, ముత్తినేని ఏడుకొండలు, యాదగిరి రామయ్య, బత్తుల గోవిందరాజులు, పెసల వెంకటనారాయణ, బైలడుగు రామయ్య, గద్దె మస్తాన్‌రావు, రావుల మల్లేశ్వరరావు, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎనలేని కృషి

### : మాజీ ఎమ్మెల్యే 'మక్కెన'

**వినుకొండ,అక్టోబర్10,ప్రభాతవార్త:** అట్టడుగు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై ఎనలేని కృషి చేసిన మహనీయులు రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయులని మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు అన్నారు. మండలంలోని గోనుగుంట్లవారిపాలెం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన బీ.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మక్కెన అంబేద్కర్



విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. మహనీయుని విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ ఎంతో కీలకంగా వ్యవహరించి దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తిగా సమ సమాజ స్థాపనకు పాటుపడాలని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్ధులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అల్పాహార పంపిణీ కార్యక్రమంలో మక్కెన పాల్గొన్నారు. అదే విధంగా గ్రామస్తులతో కలసి మక్కెన చిన్నరామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ పాలడుగు లక్ష్మయ్య పలువురు నేతలు మక్కెనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ సర్పంచ్ పాలడుగు చిన్నలక్ష్మయ్య, మాజీ సర్పంచ్ నల్లూరి వెంకయ్య, పాలడుగు జయరావు, పాలడుగు చిన్న కోటేశ్వరరావు, కొట్టే జయరావు మక్కెన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్ళి విద్యార్థి గల్లంతు

**విజయపురిసౌత్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** మాచర్ల మండలంలోని మండాది గ్రామానికి చెందిన గౌరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి (17) ఈతకు వెళ్ళి గల్లంతయ్యాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరులో ఇంటర్మీడియట్ చదువుతున్న వేణుగోపాల్‌రెడ్డి దసరా సెలవుల నిమిత్తం కళాశాల నుండి ఇంటికి వచ్చాడు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం స్నేహితులతో కలిసి మాచర్లలోని బొంబాయ్ కాలువలోకి దిగి ఈత కొట్టే ప్రయత్నం చేశాడు. నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో కొట్టుకుపోయాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు కాలువలో వెతికినప్పటికీ వేణుగోపాల్‌రెడ్డి ఆచూకీ తెలియరాలేదని కుటుంబసభ్యులు తెలిపారు.


## మద్యం దుకాణంలో చోరీ

**నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ మద్యం దుకాణంలో చోరీ జరిగింది. సోమవారం చోరీ జరిగిన విషయాన్ని గుర్తించారు. వన్‌టౌన్ పోలీసులకు ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఎస్.ఐ.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడకు చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. అదే విధంగా మద్యం దుకాణంలో పని చేసే సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ.11 లక్షల 77 వేలు నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. ప్రభుత్వ మద్యం దుకాణాలలో మద్యం మాయం కావడం, నగదు మాయం కావడం వరుసగా జరుగుతుండటం పరిపాటిగా మారింది. ఆయా సంఘటనలలో మద్యం దుకాణాలలో పని చేసే సిబ్బందికి సైతం ప్రమేయం ఉన్నట్లు గతంలో గుర్తించారు. ఈ కోణంలోనే పోలీసులు విచారణ చేస్తున్నారు.



# 'మహానాడు'ను విజయవంతం చేయాలి

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఏర్పాడిన తర్వాత మొదటిసారిగా నరసరావుపేటలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మినీ మహానాడును విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో



కార్యక్రమంలో డాక్టర్ అరవిందబాబు, పార్టీ నాయకులు

నిర్వహించిన సమావేశంలో ఆయన నాయకులు పంగులూరి ఆంజనేయచౌదరి, కొల్లి బ్రహ్మయ్య, కడియాల రమేష్, వేల్పుల సింహాద్రి, జి జనార్ధన్‌బాబులతో కలిసి కార్యకర్తలతో మాట్లాడారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జన్మించి వందేళ్ల పూర్తి చేసుకున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న మినీ మహానాడు అందరికి ప్రతిష్టాత్మకమని తెలిపారు. వైకాపా పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో గడిచిన మూడేళ్ల కాలంలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శించారు. తమ ఇష్టానుసారం ఇంధన, నిత్యావసరాలు, ఆర్టీసీ, చెత్త, ఇంటి పన్నులు పెంచి, పెంచి మోయలేనంతంగా చేసారని డాక్టర్ అరవిందబాబు వివరించారు.

# రెవెన్యూ అధికారులతో తహశీల్దార్ సమావేశం

**నకరికల్లు, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని రెవిన్యూ అధికారులతో సోమవారం తహశీల్దార్ సురేష్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ విఆర్‌ఓలు అందరూ



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ సురేష్

నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకం ద్వారా నివేశన ఇంటి స్థలం పొందివుండి, అట్టి వారి యొక్క ఈకేవైసి చేయు ప్రక్రియని పూర్తి చేయాలన్నారు. ఈ పంట నమోదు,ద నీటి తీరువా వసూలును వేగవంతం చేసి పురోగతి చూపాలన్నారు. అలాగే స్పందన దరఖాస్తు ఫారాలను త్వరితగతిన పూర్తి చేసి కార్యాలయానికి సదరు నివేదికలను అందించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలని ర్యాలీ

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** సిపిఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, సైదా తదితరులు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్ళి విరాళాలు సేకరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలను తెలియజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ నెల 14వతేదీ నుండి 18వతేదీ వరకు మహాసభలు జరుగుతాయన్నారు. అధికారంలోకి రాక ముందు ఒక మాట, వచ్చిన తర్వాత మరొక మాటను పాలకులు చెప్తున్నారని వారు అన్నారు. గ్యాస్, పెట్రోల్ ధరలు ప్రజలకు మరీమరీ భారంగా మారాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# జగనన్న కాలనీలో ఇళ్ళను పరిశీలించిన ఎమ్మెల్యే

**నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామ సమీపంలో జగనన్న కాలనీని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి లబ్దిదారులతో మాట్లాడారు. లబ్దిదారులు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో వేగంగా



జగనన్న కాలనీలో అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

గృహాలను నిర్మించుకుంటున్నారని తెలిపారు. నిర్మాణంలో ఉన్నటువంటి గృహాలకు ఇసుక, ఇనుము అందుబాటులో సరిపడా ఉన్నాయా లేదా అని తెలుసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా కాలనీకి వెళ్ళే రోడ్డు మార్గాన్ని ఇటీవల నూతనంగా నిర్మించామన్నారు. కాలనీలో స్లాబ్ వరకు వచ్చిన గృహాలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఇంటి నిర్మాణాలు ప్రారంభించనటువంటి వారు త్వరగా నిర్మాణాలు చేపట్టాలని, అందుకు తగిన విధంగా గృహ నిర్మాణశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు అర్ధమయ్యే విధంగా ప్రభుత్వం ఇస్తున్న ఆప్షన్ -3 ని వివరించాలని సూచించామని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, ఇంజనీర్ కొమ్మసాని కమలాకరరెడ్డి, యన్నం రాధాకృష్ణారెడ్డి, కనకా పుల్లారెడ్డి, డి.ఈ. హరినాధ్ ఉన్నారు.

# పేద కుటుంబానికి ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆర్థికసాయం

**నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** పేద కుటుంబానికి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ కబరస్తాన్‌లో పని చేసే షేక్.నాగుల్‌మీరా కుమార్తె వివాహం సందర్భంగా ఆర్థిక చేయూతను ఇవ్వడం జరిగిందన్నారు. నాగూర్‌మీరా కుమార్తె వివాహానికి ఆర్థిక చేయూతను ఇవ్వడం



సంతోషంగా ఉందన్నారు. కరోనా సమయంలోనూ కబరస్తాన్‌లో ఆయన సేవలందించారని తెలిపారు. అదే విధంగా కబరస్తాన్ కమిటీ ఆధ్వర్యంలో పేద కుటుంబాల్లో వివాహాలతో పాటు, మృతిచెందిన వారి కుటుంబాలకు కబరస్తాన్ కమిటీ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్.ఖాదర్‌బాషా, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన ఆహారం అవసరం

## ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు విద్య , అక్టోబర్ 10, ప్రభాతవార్త :** వినియోగదారులకు హోటల్ రెస్టారెంట్ల నిర్వాహకులు నాణ్యతతో కూడిన ఆహారానిన అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ,వైసీపీ రాష్ట్ర నాయకులు ఎల్ అప్పిరెడ్డి అన్నారు.సోమవారం లాలాపేట పోలీస్‌స్టేషన్ సమీపంలో నూతనంగా ఆధునిక రీతిలో ప్రారంభమైన బాబు హోటల్ ప్రారంభ కార్యక్రమంలో అప్పిరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు.గుంటూరు సిటిలో మరింతగా హోటళ్ళ రంగం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని,వినియోగదారుల అభిరుచి మేరకు అవి పనిచేయాల్సి ఉందని ఆయన తెలిపారు.గత 50సంవత్సరాల నుండి ఈ హోటల్‌కు మంచిపేరు ఉందని అలాగే వినియోగదారులు ఆదరణ కూడా ఉందని అప్పిరెడ్డి స్పష్టంచేశారు.కార్యక్రమంలో శాసనసభ్యులు మద్ధాళి గిరిధర్,మాజీ శాసనసభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి శ్రీరామ రక్ష

## - ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

**గుంటూరు, అక్టోబరు 10, ప్రభాతవార్తః** వైఎస్సార్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామ రక్ష అని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కొనియాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టించి నిజాయితీగా పనిచేసిన వారిని ఎల్లప్పుడు గుర్తుపెట్టుకొంటామని, వారి సేవలకు తగిన గుర్తింపు ఇస్తామని ఆయన పేర్కొన్నారు.



నగరంలోని పిచుకులగుంటలో నివాసం ఉంటున్న పార్టీసీనియర్ కార్యకర్త రెడ్డి కోటేశ్వరరావు ఇంటికి సోమవారం అప్పిరెడ్డి స్వయంగా వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతనికి నూతన వస్త్రాలను బహూకరించారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్ ఈచంపాటివెంకటకృష్ణ(ఆచారి), మాజీ కార్పొరేటర్ ఆలా సాంబశివరావు, మాదాసు కిరణ్, మద్దుల రాజాయాదవ్, ఆలా కిరణ్, ఒగ్గు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 'కళ్లం' అధ్యాపకునికి డాక్టరేట్

**గుంటూరు రూరల్, అక్టోబరు 10, ప్రభాతవార్తః** గుంటూరు నగర శివారు చౌడవరం కళ్లం ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న ఆచార్య ఎం.శ్రీరాములు నాయక్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసినట్లు కళాశాల డైరెక్టర్ ఎం.ఉమాశంకరరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతను 'ఎనాలిసిస్ ఆఫ్ ముల్టీలెవెల్ ఇన్వెర్టర్స్ ఫర్ డైరెక్ట్ టార్క్యూ కంట్రోల్ ఆఫ్ త్రీఫేస్ ఇండక్షన్ మోటార్' అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఆర్‌వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులు జి.సాంబశివరావు పరిశోధకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు నాయక్‌ను డైరెక్టర్‌తో పాటుగా ప్రిన్సిపల్ బీఎస్‌బీ రెడ్డి, ఈఈఈవిభాగాధిపతి ఎల్.షణ్ముఖరావు తదితరులు అభినందించారు.



# వివిఐటిలో 'బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్' యూనిట్ సందడి

**పెదకాకాని,అక్టోబర్10.ప్రభాతవార్త:** కేరింత ఫేమ్ విశ్వంత్ దుద్దుంపూడి మాళవిక,సంతోషన్ హీరో,హీరోయిన్‌లుగా సంతోష్ కంభంపాటి దర్శకత్వములో రూపొందుతున్న చిత్రం 'బాయ్



ఫ్రెండ్ ఫర్‌హైర్' ఈనెల 14 న విడుదల కానున్న నేపథ్యంలో చిత్రప్రచార కార్యక్రమంలో భాగంగా చిత్ర బృందం వివిఐటి కళాశాలను సందర్శించింది.హీరో విశ్వంత్ మాట్లాడుతూ హాస్య ప్రధానంగా రూపొందించిన ఈ చిత్ర యువతను విశేషంగా ఆకట్టుకుంటుందని ప్రేక్షకులు ఈ చిత్రన్ని విజయవంతం చేయాలాని కోరారు,ఈ కార్యక్రమంలో చిత్ర బృంధం,విద్యార్ధులు,వివిఐటి ప్రిన్సిపాల్.వై.మల్లిఖార్జునరెడ్డి పాల్గొన్నారు

# కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటా: ధూళిపాళ్ల నరేంద్ర

**పెదకాకాని, అక్టోబర్10, ప్రభాతవార్త:** కార్యకర్తల కుటుంబానికి తెలుగుదేశంపార్టీ,నేను ఎల్లప్పుడు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు.పెదకాకానిలో టి.డి.పి కార్యకర్త 14 వార్డు నెంబర్ మోర్ల సురేష్ తండ్రి మోర్ల వెంకటస్వామి (57) అనారోగ్యంతో మృతి చెందారు, వెంకటస్వామి మృతదేహన్ని నరేంద్రకుమార్ సందర్శించి నివాళుర్పించారు.వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యుత్ విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో కేసులు నమోదు

**నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**
విద్యుత్ విజిలెన్స్ అధికారులు సోమవారం మండల పరిధిలో విద్యుత్ మీటర్ల తనిఖీ నిర్వహించారు. సోమవారం మొత్తం 34 గ్రామాలలో 43 బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు.



4780 విద్యుత్ సర్వీసులను పరిశీలించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మొత్తం 74 కేసులు నమోదు చేశామన్నారు. రూ.3 లక్షల 77 వేలు అపరాధ రుసుం విధించామన్నారు. ఈ దాడుల్లో తనతో పాటు విజిలెన్స్ అధికారి విజయకృష్ణ, రవికుమార్, డి.ఇ. వై.ఏడుకొండలు, కె.నాగసురేంద్రకుమార్, పెదబాబు, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# టెన్నీస్ బాల్ క్రికెట్ పోటీల్లో విజేతలకు ఎస్పీ అభినందన

**నరసరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ పోటీలలో జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి విజేతలను సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. గత నెలలో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నీస్‌బాల్ క్రికెట్ పోటీలలో పతకాలు సాధించిన మున్సిపల్ బాయ్స్ హై స్కూల్, కేర్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులను ఎస్పీ అభినందించారు. దక్షిణ భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే టెన్నీస్ బాల్ క్రికెట్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొంటారని కోచ్ బాలాజీనాయక్ తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్స్‌ను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిందుమాధవ్, కోచ్ బాలాజీ, టెన్నీస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ పి.కె.రావు పాల్గొన్నారు.



# వినాయక ట్రస్ట్ ఆధ్వర్యంలో మర్రి రాజశేఖర్‌కు ఘనసత్కారం

**చిలకలూరిపేట, అక్టోబరు10,ప్రభాతవార్త:** పట్టణంలోని నన్నపనేని కన్వెన్షన్ సెంటర్‌లో వినాయక ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యుడు, కృష్ణ, యన్‌టిఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పాల్గొనగా ఆయనకు ట్రస్ట్ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాజశేఖర్ స్వామి వారి విగ్రహనికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాణిపాకం దేవస్థాన ఆలయ అర్చకులు, వినాయక ట్రస్ట్ సభ్యులు రాజశేఖర్‌ను ఘనంగా సత్కరించారు.



# రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులకు వైకాపా నేత విడదల గోపి పరామర్శ

**చిలకలూరిపేట టౌన్, అక్టోబరు10,ప్రభాతవార్త:** నాదెండ్ల, సాతులూరు గ్రామాల మధ్య ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన పలువురు గాయపడ్డారు. కాగా వీరందరూ పట్టణంలోని ఆర్‌కె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని సోమవారం వైసిపి నాయకుడు విడదల గోపి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వారందరికి వైద్య ఖర్చులు విఆర్ ఫౌండేషన్ తరుపున చెల్లిస్తామని ఆసుపత్రి యండి డాక్టర్ రామకృష్ణకు తెలిపారు. అందరూ ధైర్యంగా ఉండాలని గాయపడిన వారికి చెప్పారు. గోపితో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, సొసైటి అధ్యక్షుడు తోట బ్రహ్మస్వాములు తదితరులు పాల్గొన్నారు.



# మురికిపూడి హైస్కూల్ యన్‌సిసి విద్యార్థులకు కిట్లు పంపిణీ

**చిలకలూరిపేట, అక్టోబరు10,ప్రభాతవార్త:** మండలంలోని మురికిపూడి గ్రామంలో ఉన్న కందిమళ్ల శారదాంబ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యన్‌సిసి విద్యార్థులకు హైస్కూల్ పూర్వ విద్యార్థి, యన్‌ఆర్‌ఐ వియస్ శాస్త్రి సహకారంతో రూ 50వేలు విలువచేసే యన్‌సిసి కిట్లను



సోమవారం పూర్వ విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కందిమళ్ల నారాయణమూర్తి 100మంది యన్‌సిసి విద్యార్థులకు అందచేశారు. ఇటీవల పాఠశాల పూర్వ విద్యార్థి, సినిమా డైరక్టర్ భీమినేని శ్రీనివాసరావు సహకారంతో రూ 1,50,000 విలువచేసే 16 సిసి కెమేరాలను పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు పూర్వ విద్యార్థి సంఘ నాయకుడు భీమినేని స్వాములు, సుంకర కొండలరావు, పూర్ణచంద్రరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జియస్ కరిముల్లా, ఉపాధ్యాయులు యంయల్ ప్రసాద్‌లు తెలిపారు. పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

# సైన్స్‌క్విజ్ పోటీల్లో గణపవరం హైస్కూల్ విద్యార్థులకు బహుమతులు

**నాదెండ్ల, అక్టోబరు10,ప్రభాతవార్త:** గణపవరం కెల్లంపల్లి భ ద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన స్పేస్ సైన్స్ క్విజ్ పోటీలలో జిల్లా స్థాయిలో



బహుమతులు గెలుచుకున్నారు. ఈ బహుమతులను ఆదివారం గుంటూరు చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీహరి కోట అంతరిక్ష కేంద్రం డిజియం ఎ బాలమురళి చేతులమీదుగా అందుకున్నారు. కాగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బహుతులు అందుకున్న సాత్విక, సోనాలి, యశ్వంత్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

# విద్యుత్ బిల్లులు చెల్లింపునకు అదనపు కౌంటర్ ఏర్పాటు చేయాలి

**చిలకలూరిపేట, అక్టోబరు10,ప్రభాతవార్త:**
పట్టణంలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో వినియోగదారులు బిల్లులు చెల్లించడానికి గతంలో రెండు కౌంటర్లు ఉండేవని, వాటిలో ఒకదానిని ఇటీవల తొలగించడం జరిగిందని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, పట్టణ కార్యదర్శి పేలూరి రామారావులు తెలిపారు. ఈ



కారణంగా విద్యుత్ బిల్లులు చెల్లించే వినియోగదారులు పనులు మానుకొని గంటలకొద్ది వేచిఉండాలిసిన పరిస్థితి ఎర్పండిందన్నారు. తొలగించిన రెండవ కౌంటర్‌ను ఎర్పాటు చేయాలని విద్యుత్ వాఖ డిఈఈ అశోక్ కుమార్‌ను కోరారు. కాగా డిఈఈ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో సులభంగా విద్యుత్ బిల్లులను చెల్లించుకునే ఎర్పాటు ఉన్నదని, వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్‌లో ఎపిసిపిడిసియల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని బిల్లులు చెల్లించవచ్చునని అన్నారు. దీనిపై విద్యుత్ శాఖ కూడా వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా కార్యాలయంలో రెండవ కౌంటర్ ఎర్పాటుకు చర్చలు తీసుకుంటానని సిపిఐ నాయకులకు డిఈఈ తెలిపారు.

# కవి బుర్రికుమార్ రాజుకు ఘన సత్కారం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి,కవి రచించిన మానని గాయం కవితకు శ్రీశ్రీ కళావేదిక శ్రీకాకుళం జిల్లా శాఖ గురజాడ విద్యాసంస్థలు,డాక్టర్ బోయి భీమన్న సాహిత్య నిధి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశ్రీ కళావేదిక 111వ జాతీయ శతాధిక కవి శ్రీకాకుళం టౌన్‌లోని గురజాడ విద్యాసంస్థల్లో జరిగిన సిక్కోలు సాహితీ పండగ జాతీయ శతాధిక కవి సమ్మేళనం లో వీరు రచించిన కవిత ఎంపికైంది.ఈ సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక జాతీయ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,.జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి శ్రీశ్రీ కళావేదిక శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ఈ వేమన ముఖ్య అతిధిగా హాజరైన దృశ్య కళల ఛైర్‌పర్సన్ కుడుపూడి సత్యశైలజ ఆధ్వర్యంలో మెమోంటో,దుశ్శాలువా,పూలమాలికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గుంటూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య,ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.సుభాని,బొమ్ము ఉమా మహేశ్వరరెడ్డి,నానా,తాటికోల పద్మావతి,డాక్టర్ చిలకా అనిత,డాక్టర్ మైలవరపు లలితకుమారి తదితర సాహితీ మిత్రులు అభినందనలు తెలిపారు.



# మలుపుతిప్పిన కుస్తీపోటీ!



**లక్నో, అక్టోబరు 10:** ఉత్తరప్రదేశ్ రాజకీయాలను తన కంటిచూపుతో శాసించిన సమాజ్‌వాదినేత ములాయంసింగ్ ఉన్నత విద్యతోపాటుక్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనేవారు. ఆగ్రా వర్సిటీనుంచి పాలిటిక్స్‌లో ఎంఎ చేసిన యాదవ్ ప్రముఖ సోషలిస్టునాయకుడు రామ్‌మనోహర్‌లోహియా సిద్ధాంతాలకు ప్రభావితులయ్యారు. ఆయన పర్యవేక్షణలోని ఉద్యమంలో భాగం అయి జైలుకు కూడా వెళ్లారు. అప్పటినుంచి ములాయం సింగ్ తక్కువ కాలంలోనే తిరుగులేని నేతగా ఎదిగారు. స్వతహాగా మంచి మల్లయోదుడు అయిన ములాయంసింగ్ ఒక కుస్తీపోటీ ఆయన జీవితాన్ని మలుపుతిప్పింది. జశ్వంత్‌నగర్‌లోజరిగిన రెజ్లింగ్‌మ్యాచ్‌లో సత్తా చాటిన ములాయం యునైటెడ్ సోషలిస్టుపార్టీనేత నాథూసింగ్‌ను ఆకర్షించారు. ములాయంను రాజకీయాలకు ఆయనే పరిచయంచేసారు. 1967 అసెంబ్లీ ఎన్నికల్లో నాథూసింగ్‌ములాయంకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. అప్పటినుంచి పదిసార్లు ఎమ్మెల్యేగాను, ఏడుసార్లు ఎంపిగా కూడా ఎన్నికయ్యారు. 1989లో మొదటిసారియుపి సిఎం అయిన ఆయన మూడు సార్లు యుపి సిఎంగాపనిచేసారు. ఒకపర్యాయం కేంద్ర రక్షణమంత్రిగా కూడా పనిచేసారు. పార్టీప్రతిష్టపెంచేందుకే ఆయన నిరంతరం తహతహలాడేవారు. తన రాజకీయ చతురతతో ప్రత్యర్థులకు చెక్‌పెట్టడం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య. అయితే కుటుంబంలో వచ్చిన వివాదాలు ఆయన్ను తీవ్రంగా కృంగదీశాయి. ఒకరకంగా ఆయన స్థాపించిన పార్టీయే ఆయన్ను రాజకీయాలకు దూరంచేసింది. 2012లో కొడుకు అఃలేష్ యుపి సిఎం పగ్గాలుచేపట్టాక ములాయం కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. అఃలేస్ ములాయం వర్గాలుగా చీలిక వచ్చింది. అఖిలేష్‌వర్గానికి ములాయం బంధువు ఎస్పీ జాతీయ ప్రధానకార్యదర్శి రామ్‌గోపాల్‌యాదవ్‌వర్గం మద్దతు ఉంది. ములాయం వర్గానికి ఆయన సోదరుడు శివ్‌పాల్ యాదవ్ మిత్రుడు అమర్‌సింగ్‌లు అండగా నిలిచారు. తర్వాతపార్టీలో ఎన్నో మార్పులుచేర్పులు, తగాదాలు వచ్చాయి. క్రమంగా పార్టీ అఃలేష్ సమాజ్‌వాదీ పార్టీకి కొత్త జాతీయ అధ్యక్షుడయ్యారు. పార్టీతోపాటు యుపిలోనూ ములాయం పట్టుకోల్పోయారు.



స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీతో...

## మోడీతో ఎంతో స్నేహం

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నాయకురాలిగా ఇందిరాగాంధీ తెరపైకి వచ్చిన సందర్భంలో తనను వ్యతిరేకించేవారిని అణచి వేయాలని చూశారన్న విమర్శలున్నాయి. ఆమె దేశ ప్రధానిగా తన స్థానాన్ని సుస్థిర పరచుకునే క్రమంలో 1975లో దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి(ఎమర్జెన్సీ) విధించారు. ఆ సమయంలో ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధం విధించారు. దాంతో, ఆ సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా ఉన్న ప్రస్తుత ప్రధాని మోడీ అజ్ఞాతంలోకి వెళ్లారు. విద్యార్థి నాయకుడిగా, ఆ తర్వాత జనసంఘ్(నేటి బిజెపికి పునాది) యువనేతగా ఉన్న వెంకయ్యనాయుడు జైలుకు వెళ్లారు. మరోవైపు లోక్‌నాయక్ జయప్రకాశ్‌నారాయణ పిలుపుమేరకు ప్రజాస్వామిక ఉద్యమంలో భాగస్వాములైన ఆనాటి యువ నేతలు ములాయంసింగ్‌యాదవ్, జైపాల్‌రెడ్డిలాంటివారు కూడా జైలు జీవితం గడిపారరు. ఎమర్జెన్సీ కాలాన్ని ఆనాటి ప్రతిపక్ష పార్టీలన్నీ( అప్పటి అధికార కాంగ్రెస్, దానికి మద్దతుదారుగా వ్యవహరించిన సిపిఐ మినహా) చీకటిరోజులుగా అభివర్ణిస్తాయి. ఆ సమయంలో ములాయం 19 నెలలపాటు జైలు జీవితం గడిపారు. ఆ చీకటి రోజుల జ్ఞాపకాలే ప్రధాని మోడీని, ములాయంకు సన్నిహితం చేశాయని చెప్పవచ్చు.. ప్రస్తుత రాజకీయ చిత్రపటంలో తమ రెండు పార్టీలు యుపిలో వైరి పక్షాలుగా ఉన్నప్పటికీ ములాయం మరణం పట్ల ప్రధాని మోడీ ఎంతో ఆత్మీయంగా స్పందించినీతీరుకు ఆనాటి జ్ఞాపకాలే కారణమై ఉంటాయి.



## సంపదలోనూ దిట్ట

**లక్నో, అక్టోబరు 10:** ఉత్తరప్రదేశ్ రాజకీయాలకేకాకుండా దేశవ్యాప్త రాజకీయాల్లోకూడా తనదైన ముద్రవేసుకున్న ములాయం సింగ్ యాదవ్ తన కుటుంబానికి రాజకీయ వారసత్వాన్నేకాకుండా మంచి గుర్తింపును, అంతులేని సంపదను కూడా అందించారు. ములాయంసింగ్‌యాదవ్‌కు కోట్లాదిరూపాయల ఆస్తులున్నాయి అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్(ఎడిఆర్)నివేదికప్రకారం 2019 నాటికిములాయంసింగ్ యాదవ్ ఆస్తుల విలువ 20 కోట్లరూపాయలకంటే ఎక్కువ.అయితే ఆయనకు ఆస్తులేకాదు రెండుకోట్ల అప్పుకూడా ఉంది. మొత్తంగా ఆస్తుల విలువ 20,56,04, 593 రూపాయలుకాగా ఆయనకు రెండుకోట్లకుపైగా రుణం ఉంది. ఆ అప్పును తన కొడుకు అఖిలేష్ యాద వ్దగ్గరనుంచే తీసుకున్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో చూపించారు. 2017:18లో ఆయన దాఖలుచేసిన అఫిడవిట్‌ప్రకారం ఆయన ఆదాయం 32,02,615 రూపాయలు. ఆయన భార్య సాధనా యాదవ్ వార్షికాదాయం రూ.25,.61 లక్షలు. ములాయం సింగ్‌యాదవ్ దగ్గర స్థిర,చర ఆస్తులు 16.75 కోట్లకుపైగా ఉన్నాయి. ఇక బ్యాంకులు ఎన్‌బిఎఫ్‌సిల్లో రూ.40,13,928 రూపాయల డిపాజిట్లు ఉన్నాయి. ఆయన పేరుమీత రూ.9,52,298 విలువైన ఎల్‌ఐసి, ఇతర బీమాపాలసీలున్నాయి.

## 1996లోనే ప్రధాని అవకాశం

**న్యూఢిల్లీ:** సుదీర్ఘ రాజకీయ చరిత్రతో నేతాజీగా పేరుగాంచిన ములాయం సింగ్ యాదవ్‌కు ఓసారి ప్రధానమంత్రి అయ్యే అవకాశం కూడా వచ్చింది. కానీ, కొందరు నేతలు అభ్యంతరం చెప్పడంతో వచ్చిన అవకాశం చేజారింది. అందుకు సంబంధించిన ఘటన 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగింది. ఆ ఎన్నికల్లో అధికారం చేపట్టడానికి ఎవరికీ తగినంత మెజార్టీ రాలేదు. బిజెపికి 161, కాంగ్రెస్‌కు 141 సీట్లు వచ్చాయి. అతిపెద్ద పార్టీ నేతగా ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి సీనియర్ నేత అటల్‌బిహారీ వాజ్‌పేయికి రాష్ట్రపతి నుంచి ఆహ్వానం వచ్చింది. వాజ్‌పేయి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, ఆయన ప్రభుత్వం లోక్‌సభలో బలనిరూపణ చేసుకోలేని స్థితిలో 13 రోజులకే కుప్పకూలింది. 1989లోనూ దాదాపు అలాంటి పరిస్థితే తలెత్తింది. ఆ సమయంలో విపి సింగ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. విపి సింగ్ ప్రభుత్వం 11 నెలలకే కూలిపోయింది. ఆ ఘటనతో విపి సింగ్ పట్ల దేశవ్యాప్తంగా ఒబిసిల్లో సానుభూతి పవనాలు వీచాయి. ఆ నేపథ్యంలో 1996లోనూ కాంగ్రేసేతర పక్షాల చూపంతా విపి సింగ్‌పై పడింది. దాంతో, అందరి చూపూ ములాయంసింగ్ యాదవ్‌వైపు మళ్లింది. ఆ సమయంలో ప్రధాని పదవి కోసం లాలూప్రసాద్‌యాతవ్ కూడా ఆశపడ్డారు. అయితే, అప్పటికే లాలూపై బీహార్‌లో దాణా కుంభకోణం వెలుగు చూడటంతో ఆయణ్ని ప్రధాని రేస్ నుంచి తప్పించారు. దాంతో, ములాయంకు దాదాపు లైన్ క్లియరైంది. తగిన నేతను ఎంపిక చేసే బాధ్యతను సిపిఐ(ఎం) సీనియర్ నేత హరికిషన్‌సింగ్ సూర్జిత్‌కు అప్పగించారు. ములాయంవిషయంలో పార్టీలను సూర్జిత్ ఒప్పించగలిగారు. కాగా, ఈ ప్రతిపాదనను లాలూతోపాటు శరద్‌యాదవ్ వ్యతిరేకించారు. దాంతో, ములాయంకు ప్రధాని అయ్యే అవకాశం చేజారింది.







కలాంతో..



మన్మోహన్‌తో..



జయలలితతో..



సోనియాగాంధీతో..

## పేద రైతు కుటుంబంలో పుట్టి..

సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్, దాదాపు40 రోజులకుపైగా గురుగావ్‌లోని మేదాంత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆరు దశాబ్దాలకుపైగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో మూడు పర్యాయాలు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఏడుసార్లు ఎంపీగా, పది సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి కేంద్రమంత్రిగానూ సేవలందించి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. రాజకీయ మల్లయోధుడిగా పేరొందిన ములాయం సింగ్ యాదవ్ నవంబర్ 22, 1939లో యుపిలోని ఇటావా జిల్లా సైఫయి గ్రామంలో ఓ పేద రైతు కుటుంబంలో పుట్టారు. ఆగ్రా వర్సిటీ పరిధిలోని బీఆర్ కళాశాల నుంచి పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్ డిగ్రీ అందుకున్నారు. అనంతరం కర్హల్‌లో లెక్చరర్‌గానూ పనిచేశారు. రెజ్లింగ్ పట్ల ఎంతో మక్కువ ప్రదర్శించే ములాయం, అనంతరం రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి రాజకీయమల్లయోధిడిగా ఎదిగారు. ములాయం మొదట మాలతిదేవిని వివాహమాడారు. వారికి 1973లో అఖిలేష్ జన్మించారు. 2003లో మాలతీ దేవి కన్నుమూయగా అనంతరం సాధనా యాదవ్‌ను పెళ్లి చేసుకున్నారు. ఇటీవల సాధన యాదవ్ కూడా కన్నుమూశారు. మొదటి భార్య కుమారుడు అఃలేష్ యాదవ్ కాగా, రెండో భార్య సాధనా యాదవ్‌కు ప్రతీక్ యాదవ్ ఉన్నారు. ప్రతీక్ యాదవ్ సతీమణి అపర్ణా యాదవ్ ఇటీవల ఉత్తరప్రదేశ్ ఎన్నికలకు ముందు బిజెపిలో చేరారు.



# యుపి నేతాజీ ఇకలేరు

**లక్నో, అక్టోబరు 10:** సమాజ్ వాదీ పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రేమతో నేతాజీగా పిలుచుకునే ములాయం 1960లలో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. అనంతరం దేశంలో తిరుగులేని ప్రజా నాయకుడిగా ఎదిగారు. 1967 లో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో కాలుపెట్టారు. ఆ తర్వాత రాజకీయాల్లో తన జైత్రయాత్రను కొనసాగించారు. 1996 లో తొలిసారిలోక్‌సభకు ఎన్నికైన ఆయన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో 1996 నుంచి 1998 మధ్య దేశ రక్షణశాఖ మంత్రిగా సేవలందించారు. అనంతరం మూడు పర్యాయాలు సిఎంగా పనిచేశారు. 1989 నుంచి 1991 వరకు తొలిసారి సిఎంగా కొనసాగగా, 1993 నుంచి 1995 వరకు, చివరగా 2003 నుంచి 2007 వరకు యుపి సిఎంగా సేవలందించారు. దేశంలో ప్రభుత్వాల ఏర్పాటులో గానీ, అధికార కూటమికి వ్యతిరేకంగా విపక్షాలను ఏకం చేయడంలో గానీ ములాయం నిర్మాణాత్మక పాత్ర పోషించారు.



**19 నెలలు నిర్బంధంలో..**

సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాంమనోహర్ లోహియా సిద్ధాంతాలకు ఆకర్షితుడైన ములాయం చిన్న వయసులోనే రాజకీయాల వైపు ఆసక్తి కనబరిచారు. సర్వశ్రీ మధు లిమాయే, రామ్ సేవక్ యాదవ్, కర్పూరి ఠాకూర్, జనేశ్వర్ మిశ్రా, రాజ్ నారాయణ్ వంటి వ్యక్తులతో పరిచయం తర్వాత 15 యేళ్ల వయసులోనే రాజకీయాల్లో చేరారు. మాజీ ప్రధానులు చౌదరి చరణ్ సింగ్, విపి సింగ్, చంద్రశేఖర్ పనితీరుతో ప్రేరణ పొందారు. కార్మికులు, రైతులు, వెనకబడిన వర్గాలు, మైనార్టీలు, విద్యార్థుల సంక్షేమం, హక్కుల రక్షణ కోరుతూ ములాయం అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. విద్యార్థి దశలో 1962 నుంచి 1963 వరకు ఇటావా డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన సమయంలో అరెస్టయి జైలుకు వెళ్లిన ములాయం, 19నెలల పాటు నిర్బంధంలో ఉన్నార. 1977లో తొలిసారి మంత్రి అయ్యారు. సహకార, పశుసంవర్ధకశాఖ బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత 1980లో లోక్‌దళ్ పార్టీ అధ్యక్షుడిగా అయ్యారు. ఈ పార్టీ తర్వాత జనతాదళ్‌లో భాగమైంది. 1982లో ఉత్తరప్రదేశ్ శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా ఎన్నికైన ఆయన, 1985 వరకూ ఆ పదవిలో కొనసాగారు. లోక్‌దళ్ పార్టీలో చీలిక ఏర్పడిన తర్వాత క్రాంతికారి మోర్చా పార్టీనిస్థాపించారు. ఆ తర్వాత 199లో కేంద్రంలోని విపి సింగ్ ప్రభుత్వం పడిపోవడంతో చంద్రశేఖర్ సారథ్యంలోని జనతాదళ్ పార్టీలో ములాయం చేరారు. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మద్దతుతో యుపి ముఖ్యమంత్రిగా కొనసాగారు. తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో 1991లో కాంగ్రెస్ తన మద్దతును ఉపసంహరించుకుంది. దీంతో యుపి అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ములాయం సింగ్ పార్టీపై బిజెపి గెలిచింది. తర్వాత 1992లో ములాయం సింగ్ సమాజ్ వాదీ పార్టీని స్థాపించారు. 1993లో జరిగిన ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీతో పొత్తుపెట్టుకొని గెలిచారు. దీంతో కాంగ్రెస్, జనతాదళ్ మద్దతుతో రెండోసారి ముఖ్యమంత్రిగా ములాయం ఆశీనులయ్యారు. మిత్ర పక్షాలతో విభేదాలు రావడం వల్ల 1995లో ఆయన ముఖ్యమంత్రి పీఠం నుంచి దిగిపోయారు. ఇక 2002లో బిజెపితో కలిసి మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే 2003లో బిజెపి తన మద్దతు ఉపసంహరించుకోవడంతో ఆ ప్రభుత్వం పడిపోయింది. దీంతో రాజకీయ వ్యూహ పరిణతి ఉన్న ములాయం రెబల్ ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు.



స్వర్గీయ ప్రధాని పివి నరసింహారావుతో..

## ఒడిదుడుకుల వైవాహిక జీవితం



**లక్నో, అక్టోబరు 10:** యుపి మాజీ సిఎం ములాయంసింగ్ యాదవ్ వ్యక్తిగత జీవితంలో కూడా అనేక ఒడిదొడుకులు చవిచూసారు. యాదవ్ రెండుసార్లు వివాహంచేసుకున్నారు. మొదటి భార్య మాల్తీదేవి బతికుండగానే సాధన గుప్తాతో సహజీవనంచేసారు. మాల్తీదేవి కొంతకాలం అనారోగ్యంతో బాధపడి 2003లో మరణించారు. సమాజ్‌వాదిపార్టీ చీఫ్ యుపి మాజీ సిఎం అఃలేష్‌యాదవ్ వీరికి ఏకైక కుమారుడు. ములాయం 2007లో తన ఆదాయానికి సంబంధించి సుప్రీంకోర్టులో అఫిడవిట్‌దాఖలుచేసారు. అందులోనే ఆయన తన రెండోభార్య సాధానగుప్తా తొలిసారి వెలుగులోకి వచ్చింది. అఫిడవిట్‌లోప్రతీక్‌యాదవ్ వారి కుమారుడని ములాయంసింగ్ అన్నారు. ప్రతీక్ యాదవ్ సాధనా గుప్తాకు తన మొదటిభర్తకు పుట్టిన బిడ్డ. ప్రతీక్‌పుట్టిన రెండేళ్లకే సాధన చంద్రప్రకాష్ విడిపోయారు. విడాకుల తర్వాత గుప్తాకు ములాయంతో పరిచయం ఏర్పడింది. ములాయం తల్లి మూర్తిదేవి అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో సాధనగుప్తా అమెను చూసుకునేవారు. మూర్తిదేవికి ఒక నర్సు తప్పుడు ఇంజెక్షన్ ఇవ్వబోతే సాధనా అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ములాయంసింగ్ సాధన అంటే ఇష్టపడ్డారు. 2003లో తన భార్య మాల్తీదేవి మరణించిన తర్వాతనే ములాయంసింగ్ తనభార్య సాధనకు భార్యహోదా కల్పించారు. తర్వాత కాలంలో సాధనగుప్తా తన కుమారుడుప్రతీక్‌కూడా రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ప్రతీక్‌భార్య అపర్ణాయాదవ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసారు.

# షార్‌లో అంతరిక్ష వారోత్సవాలు ముగింపు



దూసుకుపోతున్న రాకెట్

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 10 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో సోమవారం చిన్నారుల కేరింతలు ప్రతిధ్వనించాయి. షార్‌లో ఆర్‌హెచ్ 560 సౌండింగ్ రాకెట్ ప్రయోగాన్ని బడి పిల్లలు దగ్గరుండి వీక్షించారు. సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ వద్ద ఉదయం 11.40 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించారు. ఉపగ్రహాలను మోసుకెళ్లే రాకెట్ ప్రయోగంలాగానే ఒకవైపు మైకులో కౌంట్‌డౌన్‌ను సెకన్లకు తగ్గిస్తుండగా, జీరో రావడంతో వందలాది మంది పిల్లలు కేరింతలు, హర్షధ్వానాలతో రాకెట్ ప్రయోగాన్ని స్వాగతించారు. ఈ మినీ రాకెట్ అంతరిక్షంలోని సుమారు 10 కిలోమీటర్ల దూరానికి కేవలం 6 సెకన్లలో దూసుకెళ్లింది. ఇలా ఎగిరి అలా కనుమరుగైనప్పటికీ ఆ ఆనందం వర్ణనాతీతం. కేవలం 500 మీటర్ల దూరం నుంచి ఈ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించారు. తిరువళ్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన వందలాది మంది విద్యార్థులకు ఈ సారి షార్‌ను సందర్శించే అవకాశం కల్పించారు.

వారందరికీ గత వారంరోజులుగా వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వ హించి విజేతలకు షార్ అధికారుల ద్వారా బహుమతులు అందజేశారు. షార్‌లోని స్పేస్ మ్యూజియంను సిద్ధం చేసి సందర్శనకు అనుమతిచ్చారు. శ్రీహరికోట ప్రధాన ద్వారం వద్ద పెద్దవైన రాకెట్ నమూనాల వద్ద నిలబడి విద్యార్థులు, వారితో పాటు వచ్చిన టీచర్లు, తల్లిదండ్రులు ఫొటోలు, సెల్ఫీలు తీసుకున్నారు. షార్ మొత్తం కోలాహలంతో నిండిపోయింది.



బుల్లి రాకెట్‌ను ఆసక్తిగా తిలకిస్తున్న చిన్నారులు

# దసరా పండుగ సందర్భంగా ఆర్టీసికి రూ.10 కోట్ల ఆదాయం

## కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

## ఆర్టీసిని ఆదరించిన ప్రయాణికులందరికి ప్రత్యేక ధన్యవాదాలు

## ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు



**సచివాలయం. అక్టోబర్ 10. ప్రభాతవార్త.** దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రూట్లలో సాధారణ ఛార్జీలతోనే బస్సులను ఏర్పాటు చేయడం వలన ఆర్టీసీకి రూ.5.40 కోట్ల నుండి రూ.10.20 కోట్ల ఆదాయం రావడం జరిగిందని ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఆర్టీసీని ఆదరించిన ప్రయాణికులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సర ం దసరా పండుగను పురస్కరించుకొని సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 10వ తేది వరకు 4504 బస్సులను సాధారణ ఛార్జీలతోనే అన్ని రూట్లలో ఏర్పాటు చేయడం వలన ప్రయాణికులు వారి సొంత వాహనాలు మరియు ప్రవేటు బస్సులను వదిలి ఆర్టీసీ బస్సులలో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవడం ఈ సంవత్సరం ప్రత్యేకత అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, బెంగుళూరు మరియు చెన్నై వంటి అంతరాష్ట్ర ప్రయాణికులు ఎక్కువగా ఏపీఎస్‌ఆర్టీసీనే ఎంచుకున్నారన్నారు. అక్టోబర్ 9వ తేది పౌర్ణమి సందర్భంగా కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పుంగనూరు, నెల్లూరు మరియు నరసరావుపేట నుండి 11 బస్సులను తిరువన్నామలై మరియు అరుణాచలంకు దిగ్విజయంగా నడపడం జరిగిందన్నారు. అలాగే రాబోవు పవిత్ర కార్తీక మాసంలో పంచారామాలు, శబరిమల పుణ్య క్షేత్ర దర్శనాలకు మరియు కారీ ్తక పౌర్ణమి నాడు అరుణాచల గిరి ప్రదక్షిణ దర్శనాలకు ఆర్టీసీ నడిపే ప్రతే ్యక బస్సులను కూడా ఆదరించవలసినదిగా ప్రయాణికులను కోరారు. గత ఆర్థిక సంవత్సరంలో 1321 ఆర్టీసీ పల్లెవెలుగు మరియు సిటీ బస్సులను రూ.15 కోట్ల ఖర్చుతో నవీకరణ చేయడం జరగిందన్నారు. అదే విధంగా 1064 సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను కూడా మార్చి 2023 లోపు నవీకరణ చేయడానికి సనా ్నహాలు చేస్తున్నామన్నారు. అయితే సాలూరు డిపోకు చెందిన అల్ట్రా డీలక్స్ బస్సు రూఫ్ టాప్ లీకేజీ అవటంతో బస్సును వెంటనే ఆపివేసి తగిన మరమ్మత్తులు చేసిన తరువాత మాత్రమే సర్వీసు తిరిగి ప్రారంభించాలని ఆదేశించడం జరిగిందన్నారు. లీకేజీకి కారణమైన సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలకు కూడా ఆదేశాలు ఇవ ్వడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్‌లో పునరావృత్తం కాకుండ చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# కొండపై కొనసాగుతున్న రద్దీ! - సర్వదర్శనానికి 18 గంటలు

**తిరుమల,అక్టోబర్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు ముగియడం...పెరటాసిమాసం రద్దీ కొనసాగుతుండటంతో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలలో ఇంకా లక్షమంది వరకు భక్తులు నిరీక్షిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు మోస్తరుగా తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది.వరుసగా వారాంతం రెండవశని,ఆదివారాలు రావడంతో ఆదివారం రాత్రి వరకు తిరుమలకొండ భక్తులతో పోటెత్తింది. సోమవారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు క్యూలైన్లు ఆలయం వెలుపల ఉన్నాయి. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు టిబిసి వరకు చేరాయి. వెలుపల లైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. సోమవారం ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 20గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 8గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. సోమవారం సాయం త్రానికి తిరుమలలో నారా యణ గిరి ఉద్యానవనాలు క్యూలైన్లలో భక్తులు ఉన్నారు. శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంత రాయంగా సేవలంది స్తున్నారు. సోమవారం 58వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయిం చారు. పెరటాసి మాసం లో స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తా యనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# రాష్ట్రంలో ఆక్వా రంగానికి సిఎం అండగా నిలవడం అభినందనీయం

## *హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్*




**అల్లిపురం (విశాఖపట్నం) అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఆక్వా రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అండగా ఇలవడంతో ఆ రైతులు హార్షం వ్యక్తం చేస్తున్నారని ఉత్తరాంధ్ర జిల్లా హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ విలేకరులతో చెప్పారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ తర్వాత ముగ్గురు మంత్రులు సీనియర్ అధికారులతో సాధికారత కమిటీని ఏర్పాటుచేయడం వారం రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించడాన్ని వారు స్వాగతిస్తున్నారు. నిజానికి ఆక్వా ఉత్పత్తుల విక్రయ ప్రక్రియలో సిండికేట్లు చెప్పిందే రేటు రొయ్యల సాగును చంటి బిడ్డలా సాకిన రైతుల కష్టానికి వీరి చర్యలతో తగిన ప్రతిఫలం దక్కడం లేదు. సిండికేట్లు ఎంత చెబితే అంతరేటుకు రైతు అమ్ముకోవాల్సి వస్తోంది. వాస్తవానికి అంతర్జాతీయ మార్కెట్ రొయ్యల ధరను నిర్ణయిస్తోంది. ఏపీలో ఆ రేట్లు అమలుకావడంలేదు, మరోవైపు మేతల ధరలూ ఆకాశాన్నంటుతున్నాయి. సిండికేట్లు ఇలా దోపిడీ చేస్తుండడంతో రైతులు, రైతు సంఘాల నేతలు శనివారం సీఎం దృష్టికి ఈ విషయాన్ని తీసుకురాగా ఆయన వెంటనే తక్షణ చర్యలు తీసుకోవడంపై ఆక్వా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి రుణపడి ఉంటాం అని అన్నారు. ఆక్వా రంగాన్ని సీఎం జగన్ అన్నివిధాలా ఆదుకుంటున్నారు.

కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో సైతం ఉత్పత్తుల రవాణాకు అవకాశం కల్పించారు. ఆక్వా సాగులో మేతల రేట్లు పెరిగి విక్రయ రేట్లు తగ్గాయి. మేతల ధరల పెంపుపై సీఎం కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయం ఆయనకు రుణపడి ఉంటాం అని ఉత్తరాంధ్ర జిల్లాల హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ విలేకరులుతో చెప్పారు. ఆక్వాకు సర్కార్ అధిక ప్రాధాన్యం ఆక్వా రంగం ఆటుపోట్ల మధ్య సాగుతోంది. ముఖ్యంగా రొయ్యల సాగులో గిట్టుబాటు ధర రావడంలేదు. రేట్ల నిర్ణయంలో ప్రభుత్వం చొరవ తీసుకుంటోంది. ప్రభుత్వం ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తోంది, రేట్లు మేతలు ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించాలి అని దాసరి శ్రీనివాస్ తెలిపారు.

# జమీందారు వ్యవస్థతో ముడిపడిన మహారాజా వంటి మాటలు ఇప్పుడెందుకు ?

## *ప్రభుత్వ బోధనాసుపత్రులన్నింటికీ అన్ని చోట్లా పేరు జిజిహెచ్ : ఎంపి విజయసాయి రెడ్డి*



**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త** మూడున్నరేళ్లుగా ప్రతిపక్ష స్థానానికి పరిమితమైన టీడీపీకి ఎప్పుడూ ఓదో ఒక గొడవ కావాలి, విజయనగరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేరును ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా మార్చడంపై వివాదం సృష్టించడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని మాజీ సీఎం చంద్రబాబు పార్టీ ప్రయత్నిస్తోందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. మహారాజా జిల్లా ఆసుపత్రి అనే పాతపేరును ఆధునిక కాలానికి అనుగుణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గా మార్చడంలో తప్పేముంది ఆయన ప్రశ్నించారు. కొత్త పేరు ప్రజాస్వామ్య బద్ధంగా ఉందని, ఆంధ్ర ప్రదేశ్ అంతటా ప్రభుత్వ వైద్య కళాశాలలతో అనుబంధంగా ఉండే ప్రభుత్వ బోధనాసుప్రతులన్నింటికి జీజీహెచ్ అనే పేర్లు ఇప్పుడు కనిపిస్తాయన్నారు. గుంటూరు, విజయవాడ, రాజమండ్రిలో ఉన్న ఇలాంటి ప్రభుత్వ భోధనాసుపత్రులను కూడా ఇలాగే పిలుస్తున్నారన్నారు. పేర్లు రాస్తున్నారని ఆయన చెప్పారు. ఉత్తరాంధ్రలో విజయనగరం, బొబ్బిలి జమీందారీలు ఉండేవి, విజయనగరం జమీందారులకు లభించిన మహారాజా అనే బిరుదుతో అనే సంస్థలు ఉన్న మాట నిజమే, తెలుగు ప్రాంతాల్లో పూర్వపు నిజాంలు, ఒక్కరే మాజీ సంస్థానాధీశులని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో బ్రిటిష్ కాలంలో రైతులు, ప్రభుత్వానికి మధ్య వారిధిగా ఉన్న జమీందారీ వ్యవస్థను స్వతంత్ర భారతదేశంలో తొలి ప్రధాని పండిత నెహ్రూ పాలనలో రద్దు చేశారని ఆయన తెలిపారు. జమీందార్లు చాలా మంది రైతులు సహా ప్రజలను పీడించిన మాట ఎంత వాస్తవమో, వారిలో కొందరు ప్రజలకు మేలు చేసిన మాట నిజమేనన్నారు. కాలం చెలి ంచిన రాజా, మహారాజా అనే మాటలపై 21వ శతాబ్దం మొదటి పాతికేళ్లలో కూడా అంత మక్కువ అవసరం లేదన్నారు. ఇప్పుడు స్వదేశీ సంస్థానాలు, జమీందారీలు లేవని ఆయన చెప్పారు. వాస్తవానికి, బ్రిటిష్ (ఈస్టిండియా కంపెనీ సహా ఆంగ్లేయులు) చేసిన సేవలకు గుర్తింపుగా ఈ జమీందార్లకు రాజా, మహారాజా అనే ఘనమైన బిరుదులను ఇచ్చారన్నారు. 75 కిందట దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, 1950 జనవరి చివరి వారంలో ఇండియా-బ్రిటిష్ రాజ్యాంగబద్ధ రాచరిక వ్యవస్థతో ఎలాంటి సంబంధంలేని భారత సర్వసతా ్తక రాజ్యం (రిపబ్లిక్ ఆఫ్ ఇండియా) అయిందన్నారు. తర్వాత భారత పార్లమెంట్ చట్టాల ద్వారా రద్దయిపోయాయిని, ప్రజలను పీడించి, చెడ్డపేరు మూటగట్టుకున్న జమీందారీ వ్యవస్థతో ముడిపడిన మహారాజా వంటి పేర్లపై పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వ్యవస్థలో మోజు ఉండకూడదన్నారు. మాజీ సంస్థానాధీశులు, మాజీ జమీందార్లు చరిత్రలో భాగమే కాని వారి పాలనలో సాగిన వ్యవస్థలు శాశ్వతం కాదున్నారు. కాలగర్భంలో కలిసిన పాలన వ్యవస్థలతో ముడిపడిన మహారాజా వంటి పేర్లను ఎంత త్వరగా వదిలించుకుంటే అంత మంచిదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజులు, మహారాజులు లేని ప్రజాతంత్ర వ్యవస్థలో బతుకుతూ కూడా మాజీ జమీందార్లపై మక్కువతో వారికి సంబంధించిన పేర్లను కొనసాగించడం వాంఛనీయం కాదన్నారు. రాజా, మహారాజా వంటి భూస్వామ్య వ్యవస్థకు చెందిన చారిత్రక అవశేషాలు ప్రజలకు చేసే మేలు ఉండదని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్రం మీదుగా తిరిగే కుర్లా ఎక్స్‌ప్రెస్‌కు ఎల్‌హెచ్‌బి బోగీలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 10 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా ఎల్‌టిటి ముంబై-కోయంబత్తూరు-ఎల్‌టిటి ముంబైల మధ్య తిరిగే కుర్లా ఎక్స్‌ప్రెస్ రైలుకు జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీల కోచింగ్ ఫార్మేషన్ రేక్‌తో నవంబర్ 25 నుంచి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఎల్‌టిటి ముంబై నుంచి కోయంబత్తూరు వెళ్లే నెంబర్ 11013 కుర్లా ఎక్స్‌ప్రెస్ రైలుకు నవంబర్ 25 నుంచి, కోయంబత్తూరు నుంచి నల్‌టిటి ముంబై వెళ్లే నెంబర్ 11014 కుర్లా ఎక్స్‌ప్రెస్ రైలుకు నవంబర్ 27 నుంచి ఎల్‌హెచ్‌బి బోగీలతో నడుపుతున్నామన్నారు. అలాగేనాటి నుంచి కుర్లా ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించి బోగీల ఫార్మేషన్‌ను సైతం సవరించామన్నారు.

ఎసి ఫస్ట్ క్లాస్‌బోగీ-1, సెకండ్ ఎసి బోగీలు-4, ఎసి3 టైర్ బోగీలు-10, స్లీపర్ క్లాస్ బోగీలు-2, జనరల్ బోగీలు-2, జనరల్, గార్డ్ బ్రేక్ వ్యాన్-1, పాంట్రీకార్-1, జనరేటర్ బోగీ-1 వెరసిమొత్తం 22 ఎల్‌హెచ్‌బి బోగీలతో నడుపుతున్నట్లు తెలిపారు.

# ఉత్తరాంధ్ర దోపిడీ కోసమే అభివృద్ధి వికేంద్రీకరణ రాగం ఆలపిస్తున్నారు

## 3 రాజధానులపై అసెంబ్లీని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లే ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా?

**టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**



**మంగళగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** వికేంద్రీకరణ ముసుగులో మూడు రాజధానుల జపం చేస్తూ సీఎం విసిరే పదవుల కోసం ఆశపడుతున్న వైసీపీనేతలు ఉత్తరాంధ్రవాసుల్ని రెచ్చగొడుతూ, అమరావతి రైతులపై అవాకులు,చవాకులు మాట్లాడుతున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం ఆయన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు,నక్కా ఆనంద్ బాబులతో కలసి విలేఖరులతో మాట్లాడారు. అధికారంలోకి వచ ్చినప్పటి నుంచి ప్రజల్లో తనపై వ్యతిరేకత వచ్చినప్పుడల్లా,దాన్ని పక్కదారి పట్టించడానికి ముఖ్యమంత్రి ఏదో ఒక అంశాన్ని తెరపైకి తేవడం ఆయనకు అలవాటుగా మారిందని ఆరోపించారు.ప్రభుత్వం సాగిస్తునన దోపిడి, ప్రజాకంటక పాలన నుంచి ప్రజలు,మీడియా దృష్టి మళ్లించడానికే ముఖ్యమంత్రి,మంత్రులు మూడు రాజధానుల రాగం ఆలాపిస్తూ,వికేంద్రీకరణ జపం చేస్తున్నారని విమర్శించారు.అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో జగన్‌రెడ్డి ప్రాంతాలు,ప్రజల మధ్య విద్వేషాలు సృష్టి ్టసు ్తన్నారని అరోపించారు. విభజనాంతరం ఏర్పడిన రాష్ట్రానికి రాజధాని లేని సమయంలో నిండు శాసనసభలో రాజధాని ఏర్పాటురై చర్చించాక,అన్ని పార్టీలు,5కోట్ల ప్రజల ఆమోదంతో అమరావతిగా రాజధానిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.అమరావతి రాజధానిగా ఉంటే అభివృద్ధి జరగదని,అన్ని ప్రాంతాలచ సొమ్ముని అమరావతిలో పెడుతున్నారని అసత్యప్రచారం జరుగుతోందని చెప్పారు.ముఖ్యమంత్రి మాటమీద నిలబడేవాడయితే తక్షణమే అసెంబ్లీ రద్దుచేసి ఎన్నికలకు వెళ్ళాలని సవాల్ విసిరారు.నిజంగా మాటమీద నిలబడేవాడయితే తక్షణమే అసెంబ్లీని రద్దుచేసి,మూడు రాజధానుల రిఫరెండంపై ఎన్నికలకు వెళ్ళాలన్నారు.2019లో అమరావతే రాజధాని అని టిడిపి ఎన్నికలకు వెళ్ళింది.2024లో కూడా అలానే వెళ్తుందని స్పష్టంచేశారు.

# అల్లూరి జిల్లాలో 1.70 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం

## *జిల్లా డిపియం బి.మోహనరావు*

**రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాల్లో 456 పంచాయతీలు ఉంవగా వాటిలో 271 పంచాయతీల్లో 1.70 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ సాగు జరుగుతుందన్నారు. రాజవొమ్మంగిలో జరిగిన 11 మండలాల శిక్షణకు వచ్చిన ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా 1.70 లక్షల ఎకరాల్లో 1.50 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని, మిగతా 20వేల ఎకరాల్లో కూరగాయలు, పసుపు, అల్లం, చిక్కుళ్ళు, వేరుశనగ వంటి పంటల సాగు జరుగుతుందన్నారు.

రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు, సాగులో చేపట్టవలసిన జాగ్రత్తలను చెప్పడానికి 100 మంది మండల రిసోర్స్ పర్సన్లు, 400 మంది గ్రామసాస్థయిలో సిఆర్పీలు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతీ సిఆర్పీ తన పరిధిలో రైతులకు పొలం పరిశీలనలో చూసిన అంశాలను 89 అంశాలుగా నమోదు చేయాలని అన్నారు. వీరిపై మండలస్ధాయి యం.సిఆర్పీలతో నెలకు రెండు సార్లు శిక్షణ ఉంటుందన్నారు. వారు శిక్షణలో అంశాలను సిఆర్పీలను వివరిస్తారన్నారు. గ్రామస్ధాయిలో నాలుగు సంవత్సరాల పాటు ప్రకృతి వ్యవసాయం చేస్తూ పొలంతో చేసిన సాగు అంశాలను శాటిలైట్ లింక్ పొలం వివరాలు, ట్రాకింగ్ పరిశీలన పిదప లీడ్‌పార్మర్‌గా ఆరైతును గుర్తించిన తదుపరి వీఓలు తీర్మానంతో సిఆర్పీగా నియమిస్తామన్నారం. ఈకార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ బి.కుమార్, డివిజన్ ఇన్‌చార్జి బి.శ్రీను పాల్గొన్నారు..



# ముదిరాజ్‌లకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

## ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను


**జగ్గయ్యపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ సంఘానికి అధిక ప్రాధాన్యత నిస్తూ ఆర్థికంగా కూడా అండదండలందిస్తుందని ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయ భాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఉదయభానును ముదిరాజ్ యువ జన సంఘం ప్రతినిధులు కలుసుకుని సన్మానిం చారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించటం జరిగిందని, ముదిరాజుల అభివృద్ధి సంక్షేమం విషయంలో ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ యువజన సంఘ అధ్యక్షులు గూడూరు నాని, ఎన్‌టిఆర్ జిల్లా సంఘ అధ్యక్షులు పిల్లి రామారావు,

వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లి ఖార్జునరావు, పశ్చిమ గోదావరి జిల్లాల అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, జగ్గయ్యపేట ముదిరాజ్ యువసేన అధ్యక్షులు చావల వెంకటేశ్వర్లు తదితర సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# విభజన చట్టంలోని హామీలన్నింటిని అమలుచేయాలి

## ఎపి నాన్ పొలిటికల్ జెఎసి నేతల డిమాండ్

**మంగళగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం విభజన చట్టంలోని హామీలన్నింటిని అమలు చేయాలని ఏపి నాన్ పొలిటికల్ జేఏసి నేతలు డిమాండ్ చేశారు.నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏపి నాన్ పొలిటికల్ జేఏసి అధ్యక్షులు శ్రీహరి నాయుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.రాజకీయ పార్టీల నేతలు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ఇచ ్చిన హామీ మేరకు ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కేటాయించాలన్నారు.విశాఖకు రైల్వేజోన్ కేటాయించడతోపాటు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు షెడ్యూలు 9,10,13లలో పొందుపరిచిన అన్ని సంస్థలను తక్షణమే నెలకొల్పాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న లక్షల ఖాళీల్లో నిరుద్యోగులను భర్తీ చేయాలని కోరారు.ఇక ఉత్తరాం ధ్ర రాయలసీమ వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విభజన అనంతరం



తెలంగాణా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సి న వాటాలను,నిధులను కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని వెంటనే విడుదల చేయాలని నాన్ పొలిటికల్ జేఏసి నేతలు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాన్ పొలిటికల్ జేఏసి నేతలు జివి సాయికృష్ణ,వీసం వెంకటేశ్వరరావు,బాణాల నాగేశ్వరరావు తిరుమలశెట్టి సురేంద్ర,ఎస్‌కె సుభాని,ఆరేపల్లి మణికంఠ,బిజేపి నాయకులు జగ్గారపు శ్రీనివాసరావు,సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య,పిల్లలమర్రి నాగేశ్వరరావు,సిపిఎం నాయకులు జెవి రాఘవులు,పిల్లలమర్రి బాలకృష్ణ,టిడిపి నాయకులు కారంపూడి అంకమ్మరావు,తోట పార్థసారధి జనసేన నాయకులు బేతపూడి విజయశేఖర్,ఖైరుల్లా,కాంగ్రెస్ నాయకులు దర్శనపు శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణహాని ఉందని చెప్పినా పోలీసులు పట్టించుకోలేదు

**వైఎస్సార్సీ నేత రామకృష్ణారెడ్డి సోదరి**

**హిందూపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** సుమారు మూడు నెలల కిందటే తనకు ప్రాణహాని వుందని గ్రహించిన వైసిపి మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి (రాము) పోలీసులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోలేదని ఆ నిర్లక్ష్యం ఖరీదు హత్యకు దారి తీసిందని వైసిపి కార్యకర్తలు, ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది. ఫిర్యాదు అనంతరం 15 రోజుల తరువాత హిందూపురం ప్రెస్‌క్లబ్‌లో రాము విలేకరుల సమావేశంలో మాట్లాడిన వీడియో దృశ్యాలు ప్రస్తుతం సోషియల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తనను చంపుతానని కొందరు కొడలి పట్టుకుని తిరిగారని వారితో తనకు ప్రాణహాని వుందని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరడం జరిగింది. కేసు నమోదు చేయకుండా అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్ సిఐ జిటి నాయుడు తీవ్ర వివక్ష చూపారని రాము విలేకరులకు చెప్పిన వీడియో అందరిని కలిచివేస్తున్నాయి. అంతేకాకుండా ఎంఎల్‌సి, ఆయన పిఎపై కూడా ఆరోపణలు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించారని పోలీసుశాఖపై తీవ్ర దుమారం వచ్చిన తరువాత పోలీసు ఉన్నతాధికారులు హత్య ఘటనను తీవ్రంగా పరిగణిస్తూ సిఐ నాయుడు, ఎస్‌ఐ కరీంను నిన్నటి రోజు విఆర్‌కు పంపారు. మరోవైపు ఈ కేసులో కీలక నిందితులు వరుణ్, నాగుడు కోసం పోలీసు బృందాలు ముమ్మరంగా వేట కొనసాగిస్తున్నాయి. వరుణ్‌పై గతంలో కర్నాటక, హిందూపురం పోలీసుస్టేషన్‌లో డెకాయిట్ కేసులు వున్నట్లు తెలిసింది. కిరాయి హంతకులకు సుపారి ఇచ్చి దారుణ హత్య చేయించిన వారు ఎవరో అన్న కోణంలో దర్యాప్తు సాగుతోందని పోలీసు వర్గాలు తెలిపాయి. కీలక నిందితులు చిక్కితేనే డెత్ మిస్టరీ వీడుతుందని పేర్కొన్నారు. ఇదిలా వుండగా రాము అంత్యక్రియలు భారీ జనసందోహం మధ్య జరిగాయి. కెనడాలో నివసిస్తున్న మృతుని అక్క అంత్యక్రియలకు వచ్చిన సందర ్భంగా మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమ కుటుంబానికి న్యాయం చేయాలని, తాము ఎప్పటికి వైఎస్‌ఆర్‌సిపిని వీడబోమన్నారు. కాగా మృతుని కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆ పార్టీ రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం ఉదయం చౌళూరు గ్రామానికి వస్తున్నట్లు పార్టీ వర్గాలు వెళ్లడించాయి. పెద్దసంఖ్యలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు.



# గుంటూరు రైల్వే స్టేషన్లో వినూత్నంగా చక్రాలపై రెస్టారెంట్

**గుంటూరు అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** గుంటూరు స్టేషన్‌నుండి ప్రయాణించే ప్రయాణీకులకు,సాధారణ ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి గుంటూరు డివిజన్ రైల్వే అధికారులు చక్రాలపై రెస్టారెంట్ ఏర్పాటుచేసి వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టారు.ఈ కాన్సెప్ట్ ద్వారా,రైలు ప్రయాణీకులకు మరియు సాధారణ ప్రజలకు ప్రత్యేకమైన మరియు ఆహ్లాదకరమైన భోజన అనుభవం ఉంటుందని రైల్వే అధికారులు పేర్కొన్నారు.దక్షిణమధ్యరైల్వేలో మొట్టమొదటిసారిగా రైల్‌కోచ్ రెస్టారెంట్ ను గుంటూరు డివిజన్ రైల్వే మేనేజర్ ఆర్ మోహనరాజు సోమవారం గుంటూరు స్టేషన్లో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత వయస్సుగల ఆన్ సర్వీసబుల్ కోచ్‌ని ఉపయోగించడం ద్వారా రైలు ప్రయాణీకులకు ప్రీమియం అనుభవాన్ని అందించడానికి గుంటూరు డివిజన్ ఈ వినూత్న ఆలోచనను రూపొందించిందన్నారు.కోచ్ రెస్టారెంట్ అవసరాలకు రీడిజైన్ చేసి లైసెన్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ రెస్టారెంట్ 24/7 రైలు ప్రయాణీకులకు పరిశుభ్ర మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించడమే కాకుండా రైల్వేలకు ఆదాయాన్ని కూడా ఆర్జిస్తుందని తెలిపారు.ఇంటీరియర్‌లతో కూడిన పరిశుభ్రత వాతావరణం రైలు ప్రయాణీకులకు చిరస్మరణీయమైన అనుభూతిని ఇస్తుందని చెప్పారు.ఈ ప్రారంబోత్సవ కార్యక్రమంలో సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ వి.ఆంజనేయులు,బి.హెచ్ ప్రసాదరావు,సిబ్బంది,ప్రయాణీకులు పాల్గొన్నారు.



# 15నాటి విశాఖ గర్జన సక్సెస్ కావాల్సిందే



**ప్రభాతవార్త, విశాఖపట్నం :** వికేంద్రీకరణకు మద్ధతుగా విశాఖ పరిపాలనా రాజధాని సాధనకై ఈనెల 15న చేపట్టిన విశాఖ గర్జన గ్రాండ్ సక్సెస్ చేసేందుకు పార్టీ తరపున అన్నివర్గాల వారు సంపూర్ణ సహాయ సహకారాలందించాలని, ఆవేదన, ఆవేశం వ్యక్తం చేయాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో మరో మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విశాఖ పరిపాలనా రాజధాని సాధనకై వైకాపా శ్రేణులంతా ఆవేదన, ఆవేశం వ్యక్తం చేయాల్సిన సమయం ఆసన్నమైందని, మూడు రాజధానులకు వైఎస్సార్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న ఉత్తరాంధ్రను ఆదుకునేందుకు వీలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖను పరిపాలనా రాజధానిగా ఎంపిక చేశారని, దీన్ని కొందరు స్వార్ధపరులు అడ్డుకుని పబ్బం గడుపుకోవడానికి చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉత్తరాంధ్రపై ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ విషం చిమ్ముతోందని ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన ఉత్తరాంధ్ర నేతలు కూడా చంద్రబాబుకు వత్తాసు పలుకుతూ ఉత్తరాంధ్ర ద్రోహులుగా మిగిలిపోయారన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే అమరావతి రాజధాని అంటూ టీడీపీ రాజకీయం చేస్తోందన్నారు. రాష్ట్రంలో 1983 అనంతరం ఎక్కువ కాలం అధికారంలో ఉంది తెలుగుదేశం పార్టీయే అని ఉత్తరాంధ్రకు ఏ ఒరగబెట్టారో ప్రకటించాలని మంత్రి బొత్స సవాల్ విసిరారు. ఉత్తరాంధ్ర వాసులుగా ఈ ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తున్నామన్నారు. అమరావతి రైతులు ప్రాంతీయ వభేదాలను సృష్టిస్తున్నారని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, వారి దోపిడీకి అడ్డుపడ్డామని అక్కస్సు అమరావతి వాసులకు ఉందని, ఇకపై ముసుగులో గుద్దులాటలు వద్దని స్పష్టం చేశారు. అమరావతి రైతుల పాదయాత్రను టిడిపి నిర్వహిస్తుందని, దీన్ని వైసీపీ పార్టీగా మనందరం ముక్తకంఠంతో వ్యతిరేకించే సమయం ఆసన్నమైందన్నారు. ఇది రెండు పార్టీల మధ్య విధానపరమైన పోరన్నారు. రానున్న ఈ నాలుగు రోజుల్లో ప్రతి వార్డులో విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించి విశాఖలో జరిగే మహా గర్జనను విజయవంతం చేయాల్సిన బాధ్యత వైసీపీ శ్రేణులపైనే ఉందన్నారు. టీడీపీ నేతలు సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు విశాక అభివృద్ధిని ఎందుకు వద్దంటున్నారో చెపా ్పలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రప్రాంత వాసులుగా, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను వ్యక్తం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈనెల 15న ఎల్ఐసి జంక్షన్ నుంచి బీచ్ రోడ్‌లో ఉన్న వైయస్ఆర్ విగ్రహం వరకూ భారీ గర్జన నిర్వహించాలని అందుకు అందరూ కృషి చేయాలని మంత్రి బొత్స పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రలో జరిగిన అభివృద్ధి అంతా వైయస్ఆర్ హయాంలో జరిగిందేనని బొత్స పేర్కొన్నారు. 14ఏళ్ళ ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఉత్తరాంధ్రకు ఏం చేశారో ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర వ్యతిరేకులు..**

**మంత్రులు గుడివాడ, కొట్టు సత్యనారాయణ..**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు ఉత్తరాంధ్ర వ్యతిరేకులని పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం సాయంత్రం విశాఖ గవర్నర్ బంగ్లాలో వేరువేరుగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశాల్లో మాట్లాడారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగుతున్న అచ్చెంనాయుడు ఉత్తరాంధ్ర అభివృద్ధి వద్దనట్టుగా మాట్లాడుతున్నారని మంత్రి అమర్నాథ్ ఆరోపించారు. చంద్రబాబు మాటలు నమ్మి ఈప్రాంత వాసులకు ద్రోహం చేస్తున్నారన్నారు. టీడీపీకి ఈప్రాంత వాసుల ఓట్లు, సీట్లు కావాలి తప్ప ఉత్తరా ంధ్ర అభివృద్ధి అవసరం లేదన్నారు. అమరావతి రాజధాని అని అచ్చెంనాయుడు చేస్తున్న మాటలను ఈ ప్రాంత వాసులు ఖండిస్తున్నారన్నారు.

## మూడో క్వార్టర్‌లో రూ.8,578 కోట్ల అప్పు సేకరణ

### 2022-23లో గత నెల వరకూ 20 కోట్లు సేకరణ

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు నుండి డిసెంబరు నెల వరకూ మూడో క్వార్టరుకు సంబంధించి బహిరంగ మార్కెట్‌లో 8,578 కోట్ల రూపాయల మేర అప్పులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. బాండ్లను వేలం వేయడం ద్వారా ఈ మొత్తాన్ని సమకూర్చుకోనుంది. ఈ మేరకు వీటికి సంబంధించిన వివరాలను రిజర్వ్ బ్యాంక్‌కు సమర్పించింది.

## మోడీ కేవలం గుజారాత్‌కే ప్రధాని

### మంత్రి కెటిఆర్ సెటైర్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటి, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు ట్విట్టర్ వేదికగా ప్రధానమంత్రి నరేద్రమోదీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ట్విట్టర్ వేదికగా బిజెపిపై మండిపడ్డారు. గుజరాత్‌కు కేటాయించిన నిధులపై వచ్చిన ఒక కథనాన్ని ట్విట్టర్‌లో పోస్టు చేశారు. తనదైన శైలిలో సెటైర్ వేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ గుజరాత్‌కు, గుజరాత్ కోసం గుజరాత్ ప్రధానిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇది ప్రజాస్వామ్యమా లేక మోడి స్వామ్యమా అంటూ కెటిఆర్ ప్రశ్నించారు. గుజరాత్ కోసం చేసిన ప్రకటనలు తాయిలాలు కావా అంటూ ట్విట్టర్‌లో నిలదీశారు.

## కామన్ పిజి ఎంట్రన్స్ కౌన్సెలింగ్ 15 వరకు పొడిగింపు

### 18 వరకు ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)- 2022 కౌన్సెలింగ్ ప్రక్రియ 15 వరకు కొనసాగనుంది. సీపీజీఈటీలో అర్హత సాధించిన అభ్యర్థులు సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 10 వరకు సర్టిఫికెట్ల ఆన్‌లైన్ వెరిఫికేషన్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సీపీజీఈటీ-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి సెప్టెంబర్ 27న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదట ప్రకటించినట్టుగా నేటితో రిజిస్ట్రేషన్ పూర్తికానున్న నేపథ్యంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి 15 వరకు పొడిగించారు. అక్టోబర్ 18న వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అభ్యర్థులు తమ వివరాలను పరిశీలించుకొని తప్పులను సరిచేసుకొని ఎడిట్ చేసుకోవడానికి అక్టోబర్ 18న అవకాశం కల్పించారు. అక్టోబర్ 19 నుంచి 21 వరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్ల ఎడిటింగ్ కోసం అక్టోబర్ 22న అవకామిచ్చారు. అక్టోబర్ 26న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన అభ్యర్థులు అక్టోబర్ 31 వరకు ఆయా కాలేజీల్లో రిపోర్ట్ చేయడానికి అవకాశం కల్పించారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, పాలమూరు, తెలంగాణ, శాతవాహన, జేఎన్‌టీయూ, తెలంగాణ మహిళా యూనివర్సిటీ కలిపి మొత్తం 8 యూనివర్సిటీల్లో పీజీ, ఇంటిగ్రేటెడ్, పీజీ డిప్లమా కోర్సులు కలిపి 50 పీజీ సబ్జెక్టుల్లో ప్రవేశాల కోసం సీపీజీ ఈటీ-2022ను నిర్వహించారు. రాష్ట్రంలో 8 యూనివర్సిటీల్లో కలిపి 45,003 పీజీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## కాంగ్రెస్‌తో లబ్ధిపొంది వెన్నుపోటు పొడిచిన పార్టీ మజ్లిస్: నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌తో లబ్ది పొంది వెన్నుపోటు పొడిచిన పార్టీ మజ్లీస్ అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ బిజెపి ఎదుగుతుందని మజ్లీస్ నాయకుడు ఎంపి అసదుద్దిన్ ఓవైసి కాంగ్రెస్‌ను హెచ్చరించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో అప్రమత్తంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రయత్నం ఒకరిని అడ్డుకోవాలని కాదని, దేశంలో ప్రజాస్వామ్యం, మత సామరస్యాన్ని రక్షించి ప్రజల్లో సోదరభావం పెంచడానికే అన్నారు. మతతత్వ పార్టీఅయిన ఎంఐఎం తన ఎదుగుదలకు అర్రులు చాస్తూ మరో మతతత్వా పార్టీ బిజెపి ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. ఉత్తర భారతదేశంలోని బిహార్, మహారాష్ట్ర రాష్ట్రాలలో కాంగ్రెస్‌ను బలహీన పరచడానికి ఎన్నికల్లో పోటీచేసి బిజెపికి బి టీంగా పని చేసిన చరిత్ర మజ్లీస్‌ది అన్నారు. దేశంలో జాతీయ స్థాయి బిజెపినిఎదుర్కొనే సత్తా ఉన్నపార్టీ కాంగ్రెస్ ఒక్కటే అని తెలిసి కూడా మజ్లీస్, టిఆర్ఎస్‌తో ఎందుకు చేతులు కలిపినట్లు, ఏమి సాధించినట్లు అంటూ ప్రశ్నించారు. కెసిఆర్ బిఆర్ఎస్ ప్రకటించిన మరుక్షణమే మద్దతు ప్రకటించిన అసద్,జాతీయ స్థాయిలో బిజెపిని ఎదుర్కొనే సత్తా టిఆర్ఎస్‌కు ఉందని నమ్ముతున్నాడా? అన్నారు. చిత్తశుద్ది ఉంటే మజ్లీస్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలి అన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బ తీయడానికి కాంగ్రెస్ నాయకులపై ఈడి, సిబిఐ దాడులు చేస్తున్న బిజెపి ప్రభుత్వం, టిఆర్ఎస్, మజ్లీస్ నాయకులపై కన్నెత్తి చూడకపోవడం లోపాయికారి ఒప్పందానికి నిదర్శనం కాదా అన్నారు.

## భూబాధితులకు న్యాయం కోసం పోరాటం

### టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 10, ప్రభాతవార్త:** గిర్మాపూర్ రైతులకు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం స్పష్టం చేశారు. త్రి బుల్ ఆర్ (ఆర్ఆర్ఆర్)లో భూములు కోల్పోతున్న రైతుతో కలిసి గిర్మాపూర్ నుండి సంగారెడ్డి వరకు సోమవారం ఆర్ఆర్ఆర్ పాదయాత్రగా వచ్చి సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యాక్రమంలో కలెక్టర్ శరత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం పెంచుకోవడానికి అలైన్మెంట్ మార్చి రైతులకు నష్టం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో మా జిల్లా, మా ఓట్లు అనే సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు భూములు కోల్పోతున్న రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు.

# పోషకాహార భద్రతే ప్రధాన లక్ష్యం

- మిల్లెట్స్ అంతర్జాతీయ సంవత్సరంగా 2023
- ఇక్రిశాట్ పాలక మండలి తీర్మానం

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ఆహారం, పోషకాహార భద్రతే ప్రధాన లక్ష్యంగా ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ద సెమీ ఎరిడ్ ట్రాఫిక్స్ (అంతర్జాతీయ సగటు శుష్క ఉష్ణ మండల పంటల పరిశోధనా సంస్థ (ఇక్రీశాట్) పనిచేయాలని నిర్ణయించింది. మిల్లెట్స్ 2023 అంతర్జాతీయ సంవత్సరంగా జరుపుకునేందుకు ఐక్యరాజ్యసమితి సిద్ధమవుతుండగా, ఇందులో ఇతర జాతీయ భాగస్వామ్యులతో కలసి పనిచేయాలని నిర్ణయించింది. హైదరాబాద్‌లోని ఇక్రీశాట్ కార్యాలయంలో సోమవారం 103వ పాలకమండలి సమావేశం జరి గింది. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా పోషకాహారం నిమిత్తం చిరుధాన్యాల ప్రాముఖ్యతను ప్రపంచ దృష్టికి తీసుకెళ్ల నుంది. ఆఫ్రికా, ఆసియా లోని ఉష్ణమండల ప్రాంతాల్లో గ్రామీణ పేదల జీవి తాలను, వారి జీవనోపాధిని మెరుగుపరచే పరిశోధనల ఆవశ్యకతను గూర్చి ప్రస్తావిం చారు. ఉష్ణమండల పొడి భూము లకు అనువైన, వాతావరణ మార్పు లను తట్టుకునేలా మినుములు, జొన్న, చిక్కుళ్లు వంటి పంటలకు ప్రాధాన్యత కల్పించ నుంది. ప్రస్తుత, భవిష్యత్‌లో ఎదురైన క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తీర్మానించింది. ఈ సమావేశంలో వివిధ దేశాలకు చెందిన ఛైర్మన్ నప్రొఫెసర్ పింగళి ప్రభు, వైస్ ఛైర్మన్ డాక్టర్ హిమాన్షు పథక్, డైరక్టర్ జనరల్ డాక్టర్ జాక్వీలిన్ హగ్స్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తోపాటు, ప్రొపెసర్ యాయేకెనెగస్సామా, డాక్టర్ యిల్మాకెబెడే, ఫోలాషాడే ఒగుండే, కాధీరెడ్, డాక్టర్ లారీటో లెఫ్సన్, డాక్టర్ రెజిన్ అండర్సన్, డాక్టర్ జిమ్ గ్రాడ్‌ఫ్రే, బోర్డ్ అబ్జర్వర్ డాక్టర్ బోనీ మెక్‌క్లాఫెర్టీ పాల్గొన్నారు.



## పత్తి కొనుగోలుకు సన్నద్ధం

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి




**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి కొనుగోళ్లకు సన్నద్ధం అవుతున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పత్తి కొనుగోళ్లలో జిన్నింగ్ మిల్లులు భాగస్వాములు కావాలన్నారు. ఇప్పటికే 313 జిన్నింగ్ మిల్లులను నోటిఫై చేస్తామని, అలాగే 121 మార్కెట్ యార్డులో సిసిఐ కొనుగోలు కేంద్రాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు తదితర వాటితో పాటు, అవసరమైన సిబ్బందిని మార్కెటింగ్ శాఖ నియమించాలని తెలిపారు. కొనుగోళ్ల పరిశీలించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. పత్తి నాణ్యత పరిశీలనకు ల్యాబ్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగైందన్నారు.

## భారత్ జోడో యాత్రకు ప్రతి ఒక్కరు కలిసి రావాలి

### పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** దేశాన్ని కులం, మతం పేరుతో విడదీస్తున్నారని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి అన్నారు. సోమవారం తెలంగాణలో సాగే రాహుల్ పాదయాత్రలో అన్ని ప్రజా సంఘాలు, ఎన్‌జిఓలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో భారత్ జోడో యాత్ర సక్సెస్ చేయడానికి ప్రతి ఒక్కరు కలిసి రావాలన్నారు. రాహుల్‌తో యోగేందర్‌యాదవ్ పాల్గొంటున్నారన్నారు. సివిల్ సొసైటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారని, రాహుల్‌గాంధీ పాదయాత్రకు రాష్ట్రంలో మద్దతు ఇవ్వడానికి ముందుకొచ్చారన్నారు. దేశాన్ని ఐక్యంగా ఉండడటానికి రాహుల్‌గాంధీ యాత్ర చేస్తున్నారన్నారు. సామాజిక వేత్త యోగేందర్ యాదవ్ మాట్లాడుతూ విభజన పేరుతో కొన్ని పార్టీలు రాజకీయం చేస్తున్నాయన్నారు. రాహుల్‌గాంధీ దేశాన్ని యూనిటీగా ఉంచడానికి యాత్రచేస్తున్నారన్నారు.

# మునుగోడులో ఓటు అడిగే హక్కు బిజెపికి లేదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలో ఓటు అడిగే హక్కు బీజేపీకి లేదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర క్యాదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తెలంగాణ పట్ల కడుపునిండా ద్వేషం, హృదయం నిండా ద్రోహం ఉన్న ప్రధాని నరేంద్రమోడీకి మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీకి ఓటు వేయమని అడిగే హక్కు లేదన్నారు. తలుపులు, కిటికీలు మూసివేసి, పెప్పర్ స్ప్రేతో ఆంధ్రప్రదేశ పునర్విభజన చట్టాన్ని చేశారని.. తల్లిబిడ్డలను విడదీశారని అవహేళన చేసే పద్ధతిలో నరేంద్ర మోడీ వ్యాఖ్యలు తెలంగాణ పట్ల ఆయనకున్న ద్వేషానికి అద్ధ పడుతుందన్నారు. తెలంగాణ పట్ల ఉన్న వివక్ష వల్లనే విభజన చట్టంలోని ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. అటువంటి బీజేపీ నేడు మునుగోడులో ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతుందని కూనంనేని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పలేమని తెలంగాణ బిడ్డయిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారని.. ఖాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కాళేశ్వరం ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఎలాంటి సహాయం అందించని బీజేపీ ఏ ముఖం పెట్టుకొని మునుగోడులో ఓట్లు అడుగుతుందన్నారు. వేల కోట్ల రూపాయలకు అమ్ముడుపోయిన రాజగోపాల్‌రెడ్డి నోటిని అదుపులో పెట్టుకో వాలని కూనంనేని హెచ్చరించారు. కమ్యూనిస్టుల చరిత్ర రాజగోపాల్‌రెడ్డికి తెలియదన్నారు. రాజగోపాల్‌రెడ్డి లాంటి దొరలను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని సాంబశివరావు గుర్తు చేశారు. కమ్యూనిస్టుల ఓట్లతో గెలిచినప్పుడు కమ్యూనిస్టులు దేవుళ్లని.. ఇప్పుడు ఎలా కమ్యూ నిస్టులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. రూ. 24వేల కోట్లకు అమ్ముడుపోయిన రాజ గోపాల్‌రెడ్డి సిగ్గు లేకుండా కమ్యూనిస్టులపై తప్పుడు ప్రచారం చేస్తు న్నారని అన్నారు. డబ్బు, అధికారం కోసం రోజుకొకపార్టీ మార్చే రాజ గోపాల్‌రెడ్డి లాంటి వారు అధికారం, పదవులు ఉన్నా లేకున్నా అంకిత భావంతో పనిచేసే కమ్యూనిస్టు పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. కమ్యూనిస్టులతో పెట్టుకొన్న వారు ఎవరూ మిగలరని.. మాటలను అదుపులో పెట్టుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు.

**యుటిఎఫ్ నాయకుడు నాగటి నారాయణ మృతికి సంతాపం**

యూటీఎఫ్ నాయకులు నాగటి నారాయణ మృతిపట్ల సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన మృతి వామపక్ష పార్టీలకు తీరని లోటన్నారు. నారాయణ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## తెలంగాణకు మరో రూ.700కోట్ల పెట్టుబడి

### హైదరాబాద్‌లో జంతువుల వ్యాక్సిన్ తయారీ కేంద్రానికి ఇండియన్ ఇమ్యునోలాజిలాక్స్ లిమిటెడ్

### పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌తో సంస్థ ఎండి ఆనంద్‌కుమార్ భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మరో భారీ పెట్టుబడికి హైదరాబాద్ జినోమ్ వ్యాలీ వేదికైంది. రూ.700కోట్ల రూపాయలతో జంతు వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్(ఐఐఎల్) ప్రకటించింది. పశువులకు వచ్చే ఫుట్ అండ్ మౌత్ డిసీజ్‌తో పాటు ఇతర పశువ్యాధులకు సంబంధించిన టీకాలను ఈ కేంద్రంలో ఉత్పత్తి చేయనున్నారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే ఈ కేంద్రంలో750 మందికి ఉపాధి దొరుకుతుంది. జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు అనుబంధ సంస్థ అయిన ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్(ఐఐఎల్) ప్రపంచంలోని అతిపెద్ద ఎఫ్ఎండి వ్యాక్సిన్ తయారీదారులలో ఒకటి.అత్యాధునిక సౌకర్యాలతో బయో సెఫ్టీ లెవల్ మూడు ప్రమాణాలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది. గచ్చిబౌలిలో ప్రస్తుతం ఉన్న తయారీ కేంద్రం సంవత్సరానికి 300మిలియన్ డోస్‌ల సామర్థ్యాన్ని కలిగి ఉంది. సోమవారం ఐఐఎల్ ఎండి డా.కె. ఆనంద్‌కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ముకుల్ గౌర్, ఎన్ఎస్ఎన్ భార్గవ్లతో పాటు సంస్థకు చెందిన ఇతర అధికారులు మంత్రి కెటిఆర్‌తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సంస్థ విస్తరణ ప్రణాళికలను వివరించారు.

హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్న మూడవ టీకా తయారీ కేంద్రం వ్యాక్సిన్ ఉత్పత్తిలో భారతదేశ స్వయం సమృద్ధికి నిదర్శనం అని సంస్థ ఎండి ఆనంద్‌కుమార్ తెలిపారు. ఐఐఎల్ సంస్త జినోమ్ వ్యాలిలో మరో వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషంగా ఉందని మంత్రి కెటిఆర్ తెలిపారు.

# హెచ్‌సిఎ అధ్యక్షుడు అజారుద్దీన్‌పై చర్యలు తీసుకోండి

- సిపి మహేశ్‌భగవత్‌కు మాజీ ప్రెసిడెంట్ వినోద్ ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై పోలీసులుకు మరో ఫిర్యాదు అందింది. హెచ్‌సిఏ మాజీ అధ్యక్షుడు జి.వినోద్, హెచ్‌సిఏ మాజీ సెక్రటరీ శేషు నారాయణ, చిట్టి శ్రీధర్ కలిసి అధ్యక్షుడు అజారుద్దీన్‌పై రాచకొండ సిపికి పిర్యాదు చేశారు. సెప్టెంబర్ 26వరకు హెచ్‌ఎసిఏ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్ గడువు ముగిసిందని.. అయినప్పటికీ తప్పుడు డాక్యుమెంట్స్‌ను సృష్టించి బిసిసిఐని, ఇసి కమిటీని తప్పుదోవ పట్టించే విధంగా ఆజా రుద్దీన్ వ్యవహరించారని వారు ఆరోపించారు. పదవీకాలంపై ఎవరినీ సంప్రదిం చకుండా ఆయనకు ఆయనే గడువు పొడిగించుకుంటూ ఉత్తర్వులు జారీ చేశారని ఫిర్యాదులో పొందుపరచారు. ఈనెల 18న బిసిసిఐ జనరల్ బాడీ మీటింగ్‌కు హాజరు అయ్యేందుకు అజారుద్దీన్ తన పదవి సమయాన్ని పొడిగించుకన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై క్రిమినల్ కేసు కింద చర్యలు తీసుకోవాలని సిపిని కోరారు.



సిపి మహేష్‌భగవత్‌కు ఫిర్యాదు చేస్తున్న వినోద్, శేషునారాయణ, శ్రీధర్ తదితరులు

## ప్రైవేట్ కంపెనీల్లో స్థానికులకు 75శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం ద్వారా లబ్ది పొందుతున్న ప్రైవేట్ కంపెనీల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. దేశంలోని అనేర రాష్ట్రాల్లో స్థానికులకు ఉద్యోగ రిజర్వేషన్లు అమలవుతున్నాయని.. కానీ మనరాష్ట్రంలో ఆఊసే లేదన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టు అధ్యయన వేదిక అధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ హర గోపాల్, అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్‌రెడ్డి, ప్రైవేట్ ఉద్యోగ సంఘాల నేత నగేష్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పొన్నంప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోగా మద్యం, గంజాయికి అలవాటు పడి క్రిమినల్స్‌గా తయారయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈసమస్యపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని, లేకుంటే యువత నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే ప్రజలు బాగుపడతారని అనుకున్నాం. రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్ లేక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారు.

# జనానికి తెలిసిపోయిన బిజెపి, టిఆర్ఎస్‌ల చీకటి దోస్తీ

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** బిజెపి మంత్రాలతో చింతకాయలు రాలవు, టిఆర్ఎస్ తంత్రాలతో ప్రజల సమస్యలు తీరవని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు రెండు చీకటి దోస్తీ అని ప్రజలకు అర్థమైందన్నారు. ఈ గజకర్ణగోకర్ణ టక్కుటమార డ్రామాలు మాని పరిపాలన, ప్రజాసమస్యలపై దృష్టిసారిస్తే మంచిదన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.



**మద్యంతో ప్రలోభపెడుతున్న మంత్రి:**

**పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్**

రాష్ట్రంలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో మంత్రి మల్లారెడ్డి మద్యంతో కార్యకర్తలతను ప్రలోభ పెడుతున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆరో పించారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ మద్యంతో కార్యకర్తలను ప్రలోభ పెడుతున్నారన్నారు. మంత్రిగా కొనసాగేందుకు ఆయన అనర్హుడు అన్నారు. బిజెపి డబ్బును నమ్ముకుని ఎన్నికలకు పోతుందన్నారు. టిఆర్ఎస్ లిక్కర్‌ని నమ్ముకుని ఎన్నికలకు పోతుందన్నారు. ఓటర్లు, కార్యకర్తలను నమ్ముకుని కాంగ్రెస్ ఎన్నికలకు వెళ్తుందన్నారు. డాన్సులు, మల్లారెడ్డి మద్యం సీసాల మల్లారెడ్డిగా మారిపోయాడన్నారు. కేబినెట్ అంతా మద్యబానిసలు, పేకాట బానిసలుగా మారిపోయారన్నారు.



# సూపర్ ఫామ్‌తో చెలరేగిన శ్రేయస్ అయ్యర్

**రాంచి:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్ విజయానికి కీలకంగా మారిన శ్రేయస్ అయ్యర్ ఇటీవలి కాలంలో మంచి ఫామ్‌లోకి వచ్చాడు. ఈ మ్యాచ్‌లో ఇషాన్‌కిషన్ 93, శ్రేయస్ అయ్యర్ 113పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. వీరిద్దరే కీలకంగా మారారు. తొలివన్డేలో కూడా అయ్యర్ అర్ధసెంచరీ బాదేసాడు. అయ్యర్ స్ట్రైక్‌రేట్ పడిపోకుండా మరీ చెలరేగాడు. సెంచరీ చేయడం ద్వారా వన్డేల్లో నాలుగోస్థానంలో బ్యాటింగ్‌కు దిగి దక్షిణాఫ్రికాపై సెంచరీ బాదిన తొలి భారత బ్యాటర్‌గా శ్రేయస్ రికార్డుసాధించాడు. ఇటీవలికాలంలో అయ్యర్ అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. వన్డే ఫార్మాట్‌లో ఆరు ఇన్నింగ్స్‌లో అయ్యర్ నాలుగు అర్ధసెంచరీలు, ఓసెంచరీ బాదాడు. చివరి ఆరువన్డే ఇన్నింగ్స్‌లో అయ్యర్ స్కోర్లు పెంచి రాణించాడు. భీకరఫామ్‌లో ఉన్నాడని తెలుస్తోంది. ఈ ఏడాది వన్డేల్లో ఆతడి సగటు 57.25. ఇప్పటివరకూ 32 వన్డేలు ఆడిన శ్రేయస్ అయ్యర్‌కు ఇది రెండోసెంచరీ. తొలిశతకాన్ని ఆతడు న్యూజిలాండ్‌పై నమోదుచేసాడు. రెండో మ్యాచ్‌లో అయ్యర్ 98 పరుగులవద్ద ఉండగా బౌలింగ్‌కు దిగిన రబాడ నోబాల్‌వేయడం కలిసివచ్చింది. ఫ్రీహిట్‌గా వచ్చినమరుసటి బంతిని రబాడా షార్ట్‌బాల్ వేస్తాడని ముందే ఊహించిన అయ్యర్ ఫోర్‌కొట్టి సెంచరీ పూర్తిచేసాడు. రెండో వన్డేలో అద్భుతంగా బ్యాటింగ్‌చేసిన అయ్యర్‌పై మాజీ క్రికెటర్లు, నెటిజన్లు ప్రశంసలు గుప్పిస్తున్నారు. వన్డే వరల్డ్‌కప్‌కోసం ఎంపికచేసే జట్టులో తొలి ఆటగాడు శ్రేయస్ అంటున్నారు.

# రొనాల్డో అరుదైన రికార్డ్!

**లండన్:** పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్, ఆల్‌టైమ్‌గ్రేట్ క్రిస్టియానో రొనాల్డో చరిత్ర సృష్టించాడు. ఇంగ్లీష్ ప్రీమియర్‌లీగ్‌లోభాగంగా ఎవర్టన్‌తోజరిగిన మ్యాచ్‌లో గోల్‌చేయడంద్వారా ఫుట్‌బాల్‌చరిత్రలో 700 గోల్స్ క్లబ్‌లో చేరిన తొలి ఆటగాడిగా రికార్డుసాధించాడు. అంతర్జాతీయ స్థాయిలోను అత్యధిక గోల్స్ 117 సాధించిన ఫుట్‌బాలర్‌గా కొనసాగుతున్నరొనాల్డో ఫుట్‌బాల్‌సామ్రాజ్యాన్ని మకుటంలేని మహారాజుగా ఏలుతున్నాడు. ఇప్పటివరకూ ఓవరాల్‌గా క్లబ్‌గోల్స్, ప్లస్ అంతర్జాతీయ గోల్స్ 817 గోల్స్‌సాధించిన రొనాల్డో భవిష్యత్తు తరాల్లో ఎవరికీ అందనంత ఎత్తులోనిలిచాడు. ఓవరాల్‌గా అత్యధికగోల్స్ సాధించిన ఆటగాళ్ల జాబితాలో రొనాల్డో తర్వాత అర్జంటీనా స్టార్ ఆటగాడు లియోనల్‌మెస్సీ ఉన్నాడు. మెస్సీ ఇప్పటివరకూ క్లబ్స్ స్థాయిలో 691 గోల్స్, 90 అంతర్జాతీయ గోల్స్ కొట్టాడు. ఓవరాల్‌గా చూస్తే మెస్సీ రొనాల్డోకంటే 36 గోల్స్ వెనుకబడి ఉన్నాడు. సోషల్‌మీడియా వేదికగా క్రిస్టియానో రొనాల్డోకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. క్లబ్‌స్థాయి ఫుట్‌బాల్‌లో రొనాల్డో 700 గోల్స్‌చేసిన తొలి ఆటగాడు అయితే యువీ 700 గోల్స్ క్లబ్‌లోకి స్వాగతం అంటూ తన ట్వీట్‌లోపేర్కొన్నాడు.

# వార్మప్‌మ్యాచ్‌తో టీమిండియా టి20 బోణీ

## 13 పరుగుల తేడాతో వెస్టర్న్ ఆస్ట్రేలియాపై గెలుపు





**పెర్త్:** టి20 ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియాకు చేరిన టీమిండియా విజయంతోనే తన పర్యటన షురూచేసింది. మెగాటోర్నీకోసం పెర్త్‌వేదికగా సిద్ధం అవుతున్న రోహిత్ సేన వెస్టర్న్ ఆస్ట్రేలియాతోజరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో దుమ్మురేపింది. సమిష్టిగా రాణించి ఈ వామప్‌మ్యాచ్‌లో 13 పరుగులతో గెలిచింది. బ్యాటింగ్‌లో సూర్యకుమార్ తన జోరును కొనసాగించగా బౌలింగ్‌లో అర్ష్‌దీప్‌సింగ్, భువనేశ్వర్‌కుమార్ సత్తాచాటారు. ఈమ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లకు 158 పరుగులుచేసింది. సూర్యకుమార్‌యాదవ్ 35 బంతుల్లో 52 పరుగులుచేసి అర్ధసెంచరీచేస్తే దీపక్‌హుడా 14 బంతుల్లో 22, దినేశ్‌కార్తీక్ 19 పరుగులతో నాటౌట్‌గా నిలిచి రాణించాడు. కోహ్లీ ఈమ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. తర్వాత వెస్టర్న్ ఆస్ట్రేలియా ఎలెవన్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 145 పరుగులుమాత్రమేచేసి ఓటమి చెందింది. జట్టులో సామ్ ఫాన్నింగ్ 59 అర్ధసెంచరీతో చెలరేగాడు. ఇక భారత బౌలర్లలో అర్ష్‌దీప్‌సింగ్ 3/6తో సత్తాచాటాడు. యుజ్వేంద్రచాహల్ 15పరుగులిచ్చి రెండువికెట్లు, భువీ 26 పరుగులిచ్చి రెండు వికెట్లతో సత్తా చాటారు. ఈ మ్యాచ్‌లో టీమిండియాకు ఉన్న బౌలర్లు రాణించడం సహకరించింది. బలహీనంగా ఉన్న భారత జట్టు బౌలింగ్ విభాగానికి ఈ మ్యాచ్ ఎంతో విశ్వాసం పెంచింది.

రోహిత్‌మూడు పరుగులకే ఔట్ కాగా హార్ధిక్‌పాండ్యా 20 బంతుల్లో 27 పరుగులుచేసి పర్వాలేనిపించాడు. కోహ్లీతోపాటు రాహుల్‌కూడా ఈమ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. రిషబ్‌పంత్ తొమ్మిదిపరుగులుచేసి ఓపెనర్‌గా వచ్చాడు. వెస్టర్న్ ఆసీస్ బైలర్లలో జాసన్ బెహ్రెండార్ఫ్, మాథ్యూకెల్లీ, ఆండ్రూటై వికెట్లు తీసారు. ఇదే జట్టుతో భారత్‌మరో వామప్ మ్యాచ్ ఆడుతుంది. ఈ మ్యాచ్ అనంతరం న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ప్రధానజట్లతో భారత్ రెండు వార్మప్‌మ్యాచలు ఆడుతుంది. ఈనెల 23న పాకిస్థాన్‌తోజరిగే తొలిమ్యాచ్‌తో రోహిత్‌సేన తమ ప్రపంచకప్ యాత్రను షురూచేస్తుంది.



# థాయిలాండ్‌పై భారత్ జట్టు విజయం

## ఆసియా కప్‌లో టీమిండియా మహిళలజట్టు జైత్రయాత్ర

**సిల్‌హైటి,(బంగ్లాదేశ్):** మహిళల ఆసియాకప్‌టోర్నీలో గ్రూప్‌దశను భారత్ ఎంతోఘనంగా ముగించింది. థాయిలాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో భారత మహిళాజట్టు విజయం సాధించింది. దీనితో సెమిఫైనల్‌కు చేరింది. సోమవారం థాయిలాండ్‌తోజరిగిన చివరి లీగ్‌మ్యాచ్‌లో ఆజట్టును స్మృతిసేన 37 పరుగులకే కూల్చివేసింది. ఆ తర్వాత ఆరుఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఘనవిజయంతో గ్రూప్‌దశను ముగించింది. ప్రస్తుతం భారత్ 10 పాయింట్లతో అగ్రస్థానంలోకొనసాగుతోంది. నేటిమ్యాచ్‌లో టాస్ గెలిచిన కెప్టెన్ స్మృతి మంధాన బౌలింగ్‌ను ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన థాయిలాండ్ జట్టును భారత బౌలర్లు బెంబేలెత్తించారు. మూడో ఓవర్‌లోనే థాయ్‌ఓపెనర్ చాంథమ్‌ను దీప్తిశర్మ దెబ్బకొట్టింది. తర్వాత వికెట్ల పతనం కొనసాగింది. భారత బౌలర్లను ఎదుర్కొని థాయ్‌బ్యాటర్లు పరుగులు తీయలేకపోయారు. 16 ఓవర్లలో కేవలం 37 పరుగులుమాత్రమే చేసి ఆలౌట్ అయింది. జట్టులో నన్నపట్ కోంచారో యెంక్రై(12)దే అత్యధిక స్కోరు. మిగతా వారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. స్నేహారాణా మూడు, దీప్తిశర్మ రెండు, రాజేశ్వరి గైక్వాడ్‌రెండు, మేఘనాసింగ్ ఒక వికెట్‌తీసారు. తర్వాత ఛేదనకు దిగిన భారత జట్టు కేవలం ఆరుఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. యువ ఓపెనర్ షెఫాలీవర్మ ఎనిమిదిపరుగులకే ఔట్ అయినా సబ్బినేని మేఘన 20, పూజ12 అలవోకగా పనిపూర్తిచేసారు. తొమ్మిది వికెట్ల తేడాతో స్మృతిసేన విజయం సాధించింది. స్నేహారాణా ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచింది. గ్రూప్దశలో భారత్‌కు ఇది ఐదో విజయం. ఒక్కపాకిస్థాన్‌మినహా ఆడిన అన్ని మ్యాచ్‌ల్లో నెగ్గి పాయింట్ల పట్టికలోమొదటిస్థానంలో ఉంది.

# వాణిజ్యం

# అదానీ చేతికి జై ప్రకాష్ సిమెంట్ !





**ముంబై, అక్టోబరు 10:** బిలియనీర్, ప్రపంచ మూడో అతిపెద్ద కుబేరుడు గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ మరో సిమెంట్ కంపెనీని కొనుగోలు చేసినట్లు సమాచారం. సిమెంట్ పరిశ్రమలో తమ ఆదిపత్యాన్ని చాటుకునేలా తాజా డీల్ చేసు కున్నారని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అప్పుల భారం తో ఉన్న జైప్రకాష్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ సిమెంట్ యూనిట్‌ను కొనుగోలుకు ఎడ్వాన్స్‌డ్ చర్చలు జరుపుతోం ది. ఈ డీల్ విలువ దాదాపు రూ.5వేల కోట్లుగా పలు నివేదికల ద్వారా తెలుస్తోంది. ఈ డీల్ చర్చలు సక్సెస్ అయితే త్వరలోనే ఒక అధికారిక ప్రకటన వెలువడనుందని భావిస్తున్నారు. రుణ సంక్షోభంలో ఉన్న జైప్రకాష్ అసోసియేట్స్ అను బంధ సంస్థ జైప్రకాష్ సిమెంట్ గ్రౌండింగ్ ప్లాంట్ ఇతర ఆస్తులను కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. సోమ వారం నాటి స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో బోర్డు రుణాన్ని తగ్గిం చుకునే క్రమంలో సిమెంట్ వ్యాపారాన్ని విక్రయించాలని భావిస్తున్నట్లు జైప్రకాష్ అసోసియేట్స్ వెల్లడించిం ది. జై ప్రకాష్ పవర్ వెంచర్స్ సిమెంట్ గ్రైండింగ్ ప్లాంట్, అలాగే ఇతర నాన్-కోర్ ఆస్తులను విక్రయానికి, కొనుగోలుదారులను అన్వేషిస్తోందని ప్రకటించడం ఈ వార్తలు బలాన్నిస్తోంది. అయితే తాజా నివేదికలపై వ్యాఖ్యానించేందుకు అదానీ గ్రూప్, జైప్రకాఫ్ అసోసియేట్స్ ప్రతినిధులు అందుబాటులో లేరు. సిమెంట్ వ్యాపారంపై దృష్టిపెట్టిన అదానీ గ్రూపు మేలో స్విట్జర్లాండ్‌కు చెందిన హోల్సిమ్ లిమిటెడ్ నుంచి అంబు జా సిమెంట్స్ లిమిటెడ్, ఎసిసి లిమిటెడ్‌లను కొను గోలుచేసిన తర్వాత యేటా 67.5 మిలియన్ టన్నుల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంతో దాదా పు భారతదేశంలో రెండవ అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తిదారుగా అవతరించింది.

# ఐపిఒకు 10 కంపెనీలు రెడీ

**ముంబై, అక్టోబరు 10:** పండుగ సీజన్ లో ఐపిఒల జోరు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. దాదాపు 10 సంస్థలు పబ్లిక్ ఇష్యూకు సిద్ధంగా ఉన్నాయి. ఇవన్నీ వచ్చే 4-6 వారాల్లో తమ ఐపిఒలను ప్రారం భించే అవకాశంఉంది. ఫైవ్-స్టార్ బిజినెస్ ఫైనాన్స్, ప్రిస్టైన్ లాజిస్టిక్స్, ల్యాండ్‌మార్క్ కార్స్ సెంకో గోల్డ్, డిసిఎక్స్ సిస్టమ్స్, కేన్స్ టెక్నాలజీ, యూనీపార్ట్స్ ఇండియా త్వరలో ఐపిఒకి రానున్న కంపెనీల జాబితాలో ఉన్నాయి. అయితే కొన్ని మాత్రం మార్కెట్‌లో ప్రతికూల వాతావరణం ఏర్పడితే వెనక్కి తగ్గే అవకాశం ఉందని పలువురు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాం కర్లు తెలిపారు. 2021లో రికార్డుస్థాయిలో కంపెనీలు ఐపిఒ కి వచ్చిన విషయం విదితమే. పెద్ద ఎత్తున నిధులను సమీకరించాయి కూడా. కానీ 2022లో పరిస్థితులు మారిపోయాయి. ఈక్విటీ మార్కెట్లలోని తీవ్ర ఒడుదుడుకులు, ద్రవ్యోల్బణం, ఆర్థికమాంద్యం వంటి అంశాలు ప్రతికూలంగా మారాయి. సెప్టెంబరు త్రైమాసి కంలోనైతే ఐపిఒల ద్వారా కేవ లం రూ.2,965 కోట్ల సమీకరణ మాత్రమే జరిగింది. కరోనా ప్రభావం తీవ్రంగా ఉన్న 2020 జులై త్రైమాసికం తర్వాత ఇదే అత్యల్పం.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 219 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

Azadi Ka Amrit Mahotsav
Government of India

మన వారసత్వం, మన ఆత్మగౌరవం

ఒకనాడు భారత స్వర్ణయుగానికి నాంది పలికిన వారసత్వం మనది. ఈ సుసంపన్న వారసత్వం ప్రతి భారతీయుడికీ గర్వకారణం.

నవ భారతావని తన సంస్కృతి, సమానతలకు గర్విస్తుంది.
అలానే తన సామర్థ్యంపైనా అంతే విశ్వాసం కలిగి ఉంది.
నవభారతావనికి వారసత్వంతోపాటు అభివృద్ధికి కూడా లోటు లేదు.
- నరేంద్ర మోదీ



**పౌరుల నమ్మకం బలోపేతం**

- కేదార్‌నాథ్ ప్రాంగణంతో ముడిపడిన వివిధ ప్రదేశాల పునర్నిర్మాణం; విశ్వనాథ స్వామి ఆలయ వైభవోపేత పునరుద్ధరణ
- అయోధ్యలో శ్రీరామునికి అత్యద్భుత... ప్రతిష్టాత్మక ఆలయ నిర్మాణం
- సోమనాథ ఆలయ ప్రాంగణ సుందరీకరణ; అంబాజీ తీర్థ క్షేత్రంలో యాత్రికుల కోసం సౌకర్యాల కల్పన; పావగఢ్‌లో కాళికామాత ఆలయ నవీకరణ
- దేవగఢ్‌లో వైద్యనాథ స్వామి క్షేత్ర అభివృద్ధి; పుణెలోని దేహూలో జగద్గురు స్వామి తుకారాం మహారాజ్ శిలా మందిరం ప్రారంభం

**యోగా, ఆయుష్ రూపంలో ప్రపంచానికి భారత్ అమూల్య బహుమానం**

- యోగాను ప్రపంచ స్థాయికి చేర్చిన అంతర్జాతీయ యోగా దినోత్సవం; ఆరోగ్యకర జీవన శైలి కోసం ప్రపంచం యోగాను అనుసరిస్తోంది
- మన ఆయుష్ సంబంధిత సంప్రదాయ వైద్య విధాన పరిరక్షణకు విశేష కృషి; అంతర్జాతీయ పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రపంచ ఆయుష్ సదస్సు
- జామ్‌నగర్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి ప్రపంచ సంప్రదాయ ఔషధ కేంద్రం

**స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణ... సత్కారం**

- గిరిజన ఆత్మగౌరవ దినోత్సవంగా భగవాన్ బిర్సా ముండా జయంతి; గిరిజన స్వాతంత్ర్య వీరుల సంస్మరణార్థం పది కొత్త ప్రదర్శనశాలల ఏర్పాటు
- 'పంచతీర్థ' పేరిట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌తో ముడిపడిన ఐదు ప్రసిద్ధ ప్రదేశాల అభివృద్ధి
- 'పరాక్రమ దినోత్సవం'గా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి; కోల్‌కతాలోని విక్టోరియా స్మారక మందిరంలో 'విప్లవ భారతి' విభాగం. ఎర్రకోట వద్ద కొత్త ప్రదర్శనశాల ఏర్పాటు

మహాకాళ్ లోక్‌ను జాతికి అంకితం చేయనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో 2022 అక్టోబరు 11న ఉదయం 6:00 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం

cbc 22201/13/0129/2223

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14